9-2Pg1fBV.qxdo/p:9-2Pg1fBV.qxd 1/1/02 6:45 AM Page 1

హాబీలు
గత వారం రోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
9-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 9 పేజీలు: 12 వెల: 6.50

5 జిల్లాలకు కేన్సర్ కేర్ సెంటర్లు 4లో

నాకు స్ఫూర్తి ప్రదాత మన్మోహన్‌జీ: ప్రధాని 4లో




# సాగుకు సోలార్ విద్యుత్తు

- ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం • 10వేల మె.వా ప్లాంట్ల ఏర్పాటు
- ఉత్పత్తికి ముందుకు వస్తున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థలు



**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయరంగానికి అవసరమైన విద్యుత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏపీలో భారీ సూర్యరశ్మి ఆధారిత సోలార్ ఎనర్జీ ఉత్పాదక ప్లాంట్లును ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా 10వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేస్తుంది. అంత కాకుండా జాతీయ,అంతర్జాతీయ స్థాయి ఉత్పాదక పరిశ్రమలకు రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశం కల్పిస్తుంది. ఆ దిశలో ముందుకు వస్తున్న పలు కంపెనీలతో ఒప్పందదాలు చేసుకుంది. దీంతో పాటు గాలి ఆధారిత విద్యుత్తు ఉత్పాదక ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తుంది. ప్రభుత్వం వ్యవసాయరంగానికి తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును నిరాటంకంగా అందజేస్తోంది.ఈ క్రమంలో విద్యుత్తు ఉత్పతికి అవసరమైన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్ ప్రకటించారు.ఇదే సందర్భంలో డోమెస్టిక్ అవసరాలకు విద్యుత్తు అందించడానికి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకుంటామని తెలిపారు.రాష్ట్రంలో వ్యవసాయాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దు తామని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు.విద్యుత్తు సరఫరాతో పాటుగా వ్యవసాయరంగానికి పలు సదుపాయాలు,రైతులకు అవసరతలకు అనుగుణంగా చర్యలు తీసుకుం టున్నామన్నారు. రైతు భరోసాకేంద్రాలతో పాటుగా వారికి మార్కెటింగ్,యాంత్రీకరణ అంశాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతులం దరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.ఉచిత విద్యుత్తు,మోటార్లు బిగింపు,రైతులకు అవగాహన తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు.క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు. మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు. వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రంచేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కూడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు.దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు,.ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు.ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారంపడదన్నారు.ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు.నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు.ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ,మండల,డివిజన్.జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు >>2

## అసెంబ్లీ నిరవధిక వాయిదా 2లో



గురువారం అసెంబ్లీ ఎదుట టిడిపి సభ్యుల ఆందోళన దృశ్యం

# ఉద్యోగులు, మహిళా రక్షణ కోసం అసెంబ్లీ వద్ద టిడిపి సభ్యుల ఆందోళన

### చివరి రోజు సమావేశాలను బహిష్కరించిన టిడిపి

**విజయవాడ, ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** నిరుద్యోగ సమస్యల పరిష్కారం,మహిళలకు రక్షణ కల్పించాలంటూ గురువారం తెలుగుదేశం ఎంఎల్ఎలు, ఎంఎల్‌సీలు అసెంబ్లీ ఎదుట ఆందోళన చేసారు.సచివాలయం అగ్నిమాపక కేంద్రం వద్ద వారు ఈ ఆందోళన చేసారు.ఉపాధి లేక నిరుద్యోగులు ఆకలికేకలు, రక్షణ లేక మహిళల ఆర్తనాదాలుఅంటూ వారు ప్లకార్డులు ప్రదర్శించారు. జాబ్ క్యాలెండరు హామీ ఏమైందని ప్రశ్నిస్తూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా టిడిపి ఎపి విభాగం అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి వైకాంగ్రెస్‌పార్టీ రూపంలో పట్టిన శని నేటితో వదిలిపోతుందన్నారు. గత అయిదేళ్లుగా చేసిన ప్రతి చట్టం రాష్ట్ర వినాశనం కోసమేనన్నారు.యాత్ర-2 సినిమా కోసం అసెంబ్లీని రెండుగంటలు వాయిదా వేయడం దారుణమన్నారు.నిరుద్యోగ సమస్య ఎపి లోనేఅత్యధికంగాఉందన్నారు. రాష్ట్రంలో >>2

# పొత్తు కుదిరినట్లేనా?



### ఢిల్లీలో బిజెపి అగ్రనేతలతో చర్చలు జరిపి వచ్చిన చంద్రబాబు
### పవన్ కూడా ఢిల్లీ పయనం!
### సీట్ల పంపకంపై తేలని లెక్కలు

**విజయవాడ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజకీయ పరిణాలు వేగంగా మారుతున్నాయి. అధికార పార్టీపై జనసేన, టిడిపి కలిసి పొత్తులో వెళ్లానకుంటున్నాయి.అయితే తమతో పాటు బిజెపి కుడా కలిసి వస్తే మరింత శక్తివంతంగా వైకాంగ్రెస్ ఢీకొన కలగవనే అభిప్రాయానికి ఆ పార్టీలు వచ్చాయి.ఈ క్రమంలో చంద్రబాబు బుధవారం ఢిల్లీ వెళ్లారు అక్కడ అర్ధరాత్రి అమిత్‌షా,బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాను ఆయన అర్ధగంట పాటు కలుసుకున్నారు.

ఈ భేటీకి జనసేన నేత పవన్ మార్గం సుగమం చేసారంటున్నారు. బిజెపితో కలిసి వచ్చే ఎన్నికల్లో ముందుకు వెళ్లాలనే అభిప్రాయాన్ని నడ్డాకు వివరించారు.ఆ పార్టీ అడిగిన ఎంపి సీట్లు ఇస్తామని వారు ఆయనకు చెప్పినట్లు సామాజిక మాధ్యమాల కథనాలు తప్పించి ఏమీ జరిగిందనే వాస్తవం వెల్లడి కాలేదు.అయితే చంద్రబాబు పట్ల తీవ్ర వ్యతిరేకత్తో ఉన్న మోడీతో సంప్రదించి విషయం వెల్లడిస్తామని,త్వరలో మరో సారి భేటీ అవుదామని నడ్డా అన్నారంటున్నారు.

ఇదంతా బుధవారం జరిగిన విషయంకాగా చంద్రబాబు గురువారం సాయంత్రం వరకు టిడిపి పార్లమెంటు సభ్యులతో అంతర్గత సమావేశమయ్యారు.ఒక దశలో ఆయన మనం జనసేనతో కలిసే ముందుకు వెళ్లాల్సి వస్తుందని వ్యాఖ్యానించినట్లు సమాచారం..ఈ క్రమంలో ఈ సాయంత్రం హైదారాబాద్ వచ్చిన చంద్రబాబు పవన్ కలుస్తారంటున్నారు.ఢిల్లీ అంశాలు విన్న తరువాత పవన్ బిజెపి నేతలతో సంప్రదింపులకు ఢిల్లీ వెళ్తారనే ప్రచారం జరుగుతుంది.ఇక బిజెపితో పొత్తుల చర్చలో ఎంపీ,ఎంఎల్ఏ సీట్లు విషయంలో అమిత్‌షా,నడ్డా భేటీ కాలేదంటున్నారు.

# నేడు ప్రధాని మోడీతో సిఎం జగన్ కీలక భేటీ 2లో

# వైఎస్ షర్మిలకు భద్రత పెంపు

### భద్రతా ప్రమాణాల మేరకే పెంచాం: జిల్లా ఎస్పీ


**కడప క్రైం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల అభ్యర్థన మేరకు రాష్ట్ర డిజిపి ఉత్తర్వుల ప్రకారం ఆమెకు భద్రతను పెంచినట్లు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పేర్కొన్నారు. ప్రస్తుతం షర్మిలకు ఉన్న 1 ప్లస్ 1 సెక్యూరిటీ నుంచి 2 ప్లస్ 2గా పెంచడం జరిగిందని ఎస్పీ ఒకప్రకటనలో తెలిపారు. భద్రతా ప్రమాణాల నిబంధ >>2

# ఇచ్ఛాపురం నుంచి 'శంఖారావం'

### ప్రభుత్వం తీరుపై 11 నుంచి లోకేష్ పర్యటన
### రోజుకు 3 నియోజకవర్గాల్లో కేడర్‌తో సమావేశాలు

**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వం పాలన తీరును ఖండిస్తూ 'యువగళం' చేపట్టిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 11 నుంచి శంఖారావం పేరతోమరో యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు.. రానున్న ఎన్నికలకు పార్టీ కేడర్‌ను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో ఈసారి లోకేష్ పర్యటన సాగనుంది.. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం కానున్న శంఖారావం యాత్ర ప్రతిరోజు 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగనుందని పార్టీ అధిష్ఠానంపేర్కొంది. 11 రోజులపాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ఈయాత్ర సాగుతుందని తెలిపారు.. వార్డు స్థాయి నుంచి నియోజకవర్గస్థాయి వరకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలు, దోపిడీ విధానాలను ప్రజల్లో ఎండగడతారని తెలిపారు.. అదే సమయంలో వివిధ వర్గాలకు భరోసా కల్పిస్తూ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్య వంతం చేయటం, రానున్న ఎన్నికల్లో అధికారపార్టీ తీరుపై ఏవిధంగా ఎదుర్కోవాలనే అంశాలపై లోకేష్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు. నిర్ణీత రూట్ మ్యాప్ ప్రకారం ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం లోకేష్ ఆయా నియోజకవర్గ కేంద్రాలకువెళ్లి కేడర్‌తో సమావేశమవు >>2

# రాజ్యసభకు వైఎస్సార్సీ అభ్యర్థులు


సిఎం జగన్‌తో రాజ్యసభ అధికార పార్టీ అభ్యర్థులు

**విజయవాడ.ఫిబ్రవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి అసెంబ్లీ నుంచి పోటీ చేసే పార్టీ రాజ్యసభ అభ్యర్థులను వైకాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది.సుదీర్ఘ కసరత్తు >>2





గురువారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆచార్య ప్రభుపాదజీకి పుష్పాంజలి ఘటిస్తున్న ప్రధాని మోదీ

# సాగుకు సోలార్ విద్యుత్తు

>> ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు ముఖ్యంగా రైతులకు మెసేజ్ క్లియర్‌గా ఉండాలన్నారు. ఎక్కడా అపోహలకు అవకాశం ఇవ్వకూడదన్నారు. ట్రాన్స్ ఫార్మర్లు, మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా కెపాసిటర్లు కూడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. వ్యవసాయరంగానికి అవిరామంగా నిధులు కేటాయించే దిశలో ఏపి ప్రభుత్వం కీలక కార్యచరణ చేపట్టింది. పంటల సాగుకు పెట్టుబడిని పెట్టడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వమే గిట్టుబాటు ధరను కల్పిస్తోంది. ఆ దిశలో రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడిని మూడు విడతల అందిస్తు ప్రభుత్వం ఆర్ధికంగా పలు సదుపాయాలు అందుబాటులో కి తీసుకుని వచ్చింది. ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలక సూచనలు చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తు ఇబ్బందిలేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు, మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు. ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది. అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు. గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా ఈ విషయమై అధికారులు నిరంతరం దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో గాలి ఆధారితంగా విద్యుత్తు ఉత్పత్తి చేసే దిశలో చర్యలు ముందుకు సాగుతాయని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం జగన్ స్పష్టం చేసారు.



గురువారం పార్లమెంటు భవనంవద్ద ఎదురుపడిన రక్షణమంత్రి రాజ్‌నాథ్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# అసెంబ్లీ నిరవధిక వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. ప్రస్తుత ప్రభుత్వంలో చివరి అసెంబ్లీ సమావేశాలుగా అభిప్రాయపడుతున్న ఈ సమావేశాలు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కీలకంగా సాగాయి. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాల్లో చివరి రోజున ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో పాటు 9 ప్రాధాన్యతతో కూడిన బిల్లులను వాయిదా వేసారు. ఆఖరి రోజు సమావేశంలో తెలుగుదేశం పార్టీ నిరుద్యోగ సమస్య,మహిళలకు భద్రతపై స్పీకరు తమ్మినేని సీతారామ్‌ను వాయిదా తీర్మానాన్ని కోరారు. అందుకు స్పీకరు తమ్మినేని సీతారామ్ అంగీకరించక పోవడంతో టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి గందరగోళం చేసారు. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలను కొద్ది సేపు వాయిదా వేసారు. ఈ క్రమంలో ప్రభుత్వ విధానాలు పూర్తి ప్రజా వ్యతిరేక విధానాల నిరసనలంటూ నినాదాలు చేసారు. ఈ రోజు అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజు అని వారు వ్యాఖ్యానించారు. సభ తిరిగి ప్రారంభమైన తరువాత అసెంబ్లీలో పలు అంశాలపై చర్చ జరిగింది. ఆర్ధిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేసారన్నారు. మేం మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చామన్నారు. చంద్రబాబును వామ పక్షాలు ఎందుకు ప్రశ్నించలేదన్నారు. నిరుద్యోగభృతిపై చేతులెత్తేసిన చంద్రబాబును ఎందుకు ప్రశ్నించలేదన్నారు. మేంచేసిన అప్పులతో సంక్షేమం పథకాలు అందించామన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు ఎక్కడికి పోయాయి. గత ప్రభుత్వం చేసిన అప్పులతో ప్రజలకు ఏ మంచి పనైనా జరిగిందా? అప్పులపై టిడిపి గోబెల్స్ ప్రచారం చేస్తోందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో పోలిస్తే మేంచేసింది తక్కువేనన్నారు. సమావేశంలో ప్రైవేటు యూనివర్సిటీ సవరణ బిల్లుకి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఎన్నికల నేపథ్యంలో 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ నుంచి ఏప్రిల్- జూలై వరకు నాలుగునెలలపాటు వ్యయానికి రూ.88,215 కోట్ల పద్దును అసెంబ్లీ ఆమోదానికి ప్రతిపాదించారు. దీనికి ఆమోదం తెలుపునుంది. ఆర్జీయుకేటీ విశ్వవిద్యాలయం సవరణ బిల్లు. ఏపి అసైన్డ్ భూముల సవరణ బిల్లు, ప్రభుత్వ సేవలలో నియామకాల క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరు,వేతన వ్యవస్థ, హేతు బద్దీకరణ సవరణ బిల్లులకి సభలో ఆమోదం లభించింది. సమావేశం ప్రారంభ అధికార,విపక్షాల నాయకులు స్పీకరు తమ్మినేని సీతారామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# 'శంఖారావం'

>> తారు. 58 నెలలుగా ఉత్తరాంధ్రలో ప్రభుత్వ విధ్వంసం, ఆయా నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి అధికారంలోకి వచ్చాక చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో చర్చిస్తారని తెలిపారు. శంఖారావం యాత్ర సందర్భంగా, వైఎస్సార్సీ పాలనలో తప్పుడు కేసులు, వేధింపులకు గురైనకార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలకు లోకేష్ భరోస్తా కల్పిస్తారని తెలిపారు. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో యువగళం పాదయాత్ర కొనసాగకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు, కార్యకర్తలకు భరోసా కల్పించేందుకు శంఖారావం పేరుతో నియోజకవర్గాల వారీగా పర్యటనలుచేపట్టనున్నారని తెలిపారు.. శంఖారావం మొదటి మూడు రోజుల వివరాలు ఇలా ఉన్నాయి. 11న ఇచ్ఛాపురం, పలాస,టెకనకలి, 12న నరసన్నపేట, శ్రీకాకుళం, ఆముదాలవలస, 13న పాతపట్నం, పాలకొండ, కురుపాం నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరగనుంది.

# నేడు ప్రధాని మోడీతో సిఎం జగన్ కీలక భేటీ

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ భారత ప్రధాని నరేంద్రమోడీతో నేడు సమావేశం కానున్నారు. ఇందు కోసం సిఎం జగన్ గురువారం సాయంత్రం విజయవాడ విమానాశ్రయం నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ రాత్రికి ఢిల్లీ జనపథ్‌లోని తన నివాసగృహంలో ఆయన బసచేస్తారు. పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులతో ఆయన సమావేశమవుతారు. రేపు అంట శుక్రవారం ఉదయం 10గంటల తరువాత ఆయన ప్రధాని నరేంద్రమోడీని కలుసుకుంటారు. ఆ మేరకు ఆయనకు ప్రధాని అపాయింట్‌మెంట్ ఇచ్చినట్లు సమాచారం.

ప్రధానితో భేటీలో ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల, పోలవరం నిధులు త్వరిగతిన విడుదలకు ఆదేశాలు, పోలవరం ప్రాజెక్టు పూర్తి నిర్మాణ వ్యయంకు సంబంధించిన ఆమోదం, కేంద్ర జలశక్తి శాఖ పరిశీలనలో ఉన్న అంశాల పరిశీలన, 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు తెలంగాణా రాష్ట్రానికి సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించిన బకాయిల క్లియరెన్స్, కేంద్రవాటా నుంచి ఏపీకి రావాల్సిన చెల్లింపులు. జాతీయ ఆహార భద్రతాచట్టంకింద ఆంధ్రప్రదేశ్ ఎక్కువ కేటాయింపులు, ఏపీ కన్నా ఆర్థికంగా ముందు వరుసలో ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు సమానంగా వాటా. దీని వలన రాష్ట్రంలో 56లక్షల కుటుంబాలకు కేంద్రం రేషన్ దక్కే అవకాశం, విభజన సమయంలో ఇచ్చిన హామీలు, కొత్త జిల్లాలో ఏర్పాటవుతున్న వైద్యకళాశాలలు, ఎపీఎండీసీ కింద ఏర్పడే ఉక్కు ప్లాంట్‌కు ముడిఖనిజం ఇచ్చే విధంగా కేంద్ర గనుల శాఖకు ఆదేశాలు, ఏపీ పౌరసరఫరా శాఖ దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న రాయితీల పరిష్కారం తదితరంశాలపై సీఎం జగన్ చర్చించే అవకాశం ఉంది.

# ఓ వర్సిటీ కులపతిగా సిఎం

## చట్ట సవరణ చేసిన ప్రభుత్వం

**విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్‌లో ఓ యునివర్సిటీకి ముఖ్యమంత్రి చాన్సలర్‌గా వ్యవహారించేలా చట్టానికి సవరణలు చేశారు. రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జీయూకేటీ) ఛాన్సలర్‌గా సీఎం వ్యవహారించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లుకు బుధవారం అసెంబ్లీ ఆమోదం తెలిపింది. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. యూనివర్సిటీలకు సాధారణంగా గవర్నర్లు కులపతులుగా వ్యవహరిస్తారన్న విషయం తెలిసిందే. అయితే, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో అక్కడి గవర్నర్లు, ప్రభుత్వాలకూ మధ్య విబేధాలు తలెత్తడంతో అన్ని వర్సిటీలకు సిఎంలే ఛాన్సలర్లుగా ఉండేలా చట్టానికి సవరణలు చేశారు. ఏపీలో ట్రిపుల్ ఐటీల కోసం ఏర్పాటు చేసిన ఆర్‌జీయూకేటీకి ముఖ్యమంత్రి కులపతిగా ఉండేలా చట్టాన్ని సవరించారు.

## సిఎం పాలనలో దేవాదాయ, ధర్మాదాయ శాఖలో

# విప్లవాత్మక మార్పులు

## ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,ఫి బ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో దేవదాయ,ధర్మాదాయ శాఖలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకుని వచ్చారు.,ఇవి దేవదాయ శాఖలో ఒక సువర్ణాధ్యాయం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రికొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. వెలగపూడి సచివాలయంలో మంత్రి ఛాంబరులో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గడిచిన ఐదేళ్ళ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సమర్ధవంతంగా జరిగిందని, అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరిందని అన్నారు. ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేసిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శించడం భాదాకరమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అనేక దేవాలయాలను కూల్చేయగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వాటిన్నంటిని పునరుద్ధరించడమే కాకుండా 4500 కొత్త ఆలయాలను నిర్మించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1600కోట్ల వ్యయంతో ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. శ్రీశైలం దేవాలయంలో భక్తులకు సౌకర్యం కల్పించే దిశగా సాలమండపాలు నిర్మాణాలను త్వరలో ప్రారంభించనున్నామని తెలిపారు. విజయవాడలో ఇటీవల జరిగిన మహాలక్ష్మి యజ్ఞం ఫలితంగా కేంద్రం నుంచి నిధులు వరదల్లా పారాయన్నారు. 2018 వరుకు 1621 దేవాలయాలకు మాత్రమే ధూపదీప నైవేధ్యాల సౌకర్యం ఉందేదని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10వేల దేవాలయాల వరకు ధూపదీప నైవేధ్యాలు జరిగేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.

# భద్రత పెంపు

>> నల మేరకు భద్రత కల్పించడం జరిగిందన్నారు. ఎవరైనా వ్యక్తుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని వారికి గన్‌మెన్లను కేటాయించాలని ఇంటలిజెన్స్ విభాగం వారు ఇచ్చే నివేదిక మేరకు గన్‌మెన్లను కేటాయించడం జరుగుతుందని వివరించారు. కాగా షర్మిల రెండు రోజుల క్రితం తనకు భద్రత కల్పించాలని బహిరంగంగానే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో షర్మిల రాష్ట్ర వ్యాప్తంగా పిసిసి అధ్యక్షురాలుహోదాలో పర్యటిస్తున్నారు. దీంతో స్థానికంగా ప్రొటోకాల్ అంశాలను పరిగణలోకి తీసుకొని భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు భద్రత పెంచినట్లు ఎస్‌పి వెల్లడించారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:08/02/24

| DAY - SINGAM SERIES Dr No:225 | DAY - KUIL SERIES Dr No:225 |
|---|---|
| 1st Prize Rs.100000/- 339257 | 1st Prize Rs.100000/- 123100 |
| 2nd Prize Rs.7000/- 03094 | 2nd Prize Rs.7000/- 27180 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11402 15580 29715 30573 36710 | 10173 10481 20201 38952 39820 |
| 49058 52581 57877 74384 91005 | 48370 52430 55735 70148 83800 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0766 1431 1598 3354 4756 5263 5985 | 0538 2690 2756 2892 5099 5262 6245 |
| 6570 7099 9047 | 6960 7115 7614 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0802 1057 2559 3086 3586 3785 4994 | 0358 0385 0560 4198 5662 6904 8220 |
| 5103 5860 5886 | 8373 9717 9923 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 1302 3362 4750 6413 7549 8991 | 0021 1214 3064 4483 5594 7510 8627 |
| 0049 1324 3511 4793 6480 7724 9082 | 0066 1254 3127 4592 5834 7586 8761 |
| 0095 1476 3540 4922 6496 7905 9319 | 0265 1457 3187 4621 5845 7616 9263 |
| 0210 1736 3652 4946 6536 7946 9446 | 0409 1471 3237 4623 5939 7633 9333 |
| 0221 1789 3676 4983 6612 8007 9579 | 0425 1473 3247 4651 6125 7758 9356 |
| 0253 1844 3823 5132 6740 8062 9702 | 0430 1551 3490 4677 6338 7795 9364 |
| 0329 1865 3825 5194 6749 8075 9833 | 0441 1770 3524 4740 6427 7884 9557 |
| 0353 1994 3957 5485 6869 8102 9837 | 0485 1878 3624 4779 6484 8009 9667 |
| 0386 2451 3976 5632 6876 8216 9840 | 0791 2064 3786 4827 6515 8036 9962 |
| 0472 2480 4156 5651 6934 8334 9896 | 0839 2366 3957 4834 6523 8047 9992 |
| 0590 2773 4302 5821 6969 8594 | 0862 2433 4032 4867 6768 8066 |
| 0701 2932 4336 5848 7051 8628 | 0963 2547 4036 5085 6804 8157 |
| 0746 3053 4572 5959 7264 8641 | 0971 2623 4074 5213 6974 8232 |
| 0774 3101 4582 6105 7287 8690 | 1164 2837 4115 5446 7057 8409 |
| 1301 3159 4707 6115 7545 8841 | 1168 2890 4182 5577 7082 8467 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:08/02/24

| DAY - ROSA SERIES Dr No:225 | DAY - DEAR SERIES Dr No:225 |
|---|---|
| 1st Prize Rs.100000/- 291581 | 1st Prize Rs.100000/- 973412 |
| 2nd Prize Rs.7000/- 19553 | 2nd Prize Rs.7000/- 94052 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09018 21920 33878 43702 45229 | 10468 21241 23860 37455 37656 |
| 56668 69161 79370 85849 95169 | 44396 55140 66757 78385 88508 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0929 1154 1231 1451 2640 3028 5611 | 0971 3598 5100 5510 5744 5828 7002 |
| 7340 9132 9815 | 7273 7843 8297 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0179 0533 2052 4065 5696 6243 6409 | 0867 1173 2199 2287 3836 4047 4410 |
| 6909 7128 9981 | 4760 4952 5060 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0057 1090 2826 4606 6169 7268 8782 | 0164 1253 2516 3788 5639 7127 9066 |
| 0068 1288 2928 4785 6202 7280 8867 | 0166 1265 2575 3844 5712 7388 9129 |
| 0200 1359 3012 5025 6639 7281 9127 | 0217 1644 2667 3895 5781 7757 9181 |
| 0266 1388 3314 5135 6655 7331 9271 | 0261 1758 2690 3941 5903 7762 9203 |
| 0272 1450 3338 5159 6667 7421 9337 | 0274 1812 2865 4026 6047 7925 9238 |
| 0423 1559 3599 5241 6690 7776 9381 | 0345 1836 3089 4175 6059 7937 9372 |
| 0429 1667 3723 5489 6745 7921 9791 | 0584 1854 3176 4510 6127 7959 9392 |
| 0448 2003 3743 5655 6769 7972 9861 | 0728 1915 3239 4559 6163 8007 9588 |
| 0449 2131 3755 5656 6773 8012 9921 | 0862 1942 3271 4647 6307 8240 9818 |
| 0613 2171 3780 5661 6873 8034 9973 | 0933 1978 3328 4946 6388 8253 9835 |
| 0674 2387 3798 5684 6996 8158 | 0964 2014 3385 5099 6600 8318 |
| 0772 2545 3961 5693 7033 8292 | 1048 2049 3479 5237 6690 8320 |
| 0916 2579 4430 5848 7089 8294 | 1102 2138 3513 5379 6831 8516 |
| 1009 2695 4474 5992 7146 8655 | 1127 2171 3523 5473 6967 8589 |
| 1052 2766 4482 6033 7233 8713 | 1149 2172 3785 5477 7085 9049 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:08/02/24

| DAY - THANGAM SERIES Dr No:225 | DAY - VAIRAM SERIES Dr No:84 |
|---|---|
| 1st Prize Rs.100000/- 558776 | 1st Prize Rs.50000/- 479359 |
| 2nd Prize Rs.7000/- 35514 | 2nd Prize Rs.7000/- 32197 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05625 18635 29905 38034 44750 | 41778 42897 45481 79534 87255 |
| 71984 82866 93297 98101 98478 | 87903 89321 91206 94294 97164 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3428 4192 4283 4577 4632 5315 5546 | 1116 3196 4637 4652 5536 5757 6375 |
| 5615 6070 9723 | 6992 8339 8501 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0230 0856 1210 1843 4049 6008 8210 | 1810 2028 2247 2827 3220 3497 4738 |
| 8481 8724 9870 | 7479 7573 8696 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1900 3102 5104 6559 8116 9129 | 0019 2080 3802 5069 6100 7861 8782 |
| 0205 1930 3326 5186 6634 8125 9339 | 0045 2254 3823 5076 6246 7915 8859 |
| 0344 1958 3335 5245 6818 8183 9341 | 0068 2429 3907 5267 6248 7916 9043 |
| 0434 1976 3382 5252 6857 8271 9377 | 0144 2545 4005 5334 6345 7960 9173 |
| 0592 2376 3436 5435 6952 8387 9622 | 0761 2568 4020 5399 6490 8194 9287 |
| 0878 2394 3717 5496 7044 8438 9638 | 0779 2579 4025 5485 6677 8266 9484 |
| 0879 2419 3731 5565 7105 8466 9662 | 0794 2743 4079 5535 6791 8291 9490 |
| 0886 2428 3803 5645 7186 8626 9761 | 0838 2861 4163 5711 6906 8568 9636 |
| 0982 2615 3965 5664 7217 8642 9808 | 1109 2890 4175 5748 6961 8624 9705 |
| 0994 2658 3985 5720 7307 8647 9845 | 1120 3155 4483 5810 6981 8634 9894 |
| 1030 2675 4013 5870 7372 8735 | 1142 3193 4563 5876 7196 8641 |
| 1043 2844 4047 6073 7575 8838 | 1145 3256 4643 5963 7338 8687 |
| 1053 2856 4452 6370 7841 9019 | 1367 3560 4833 6037 7492 8735 |
| 1105 2892 4730 6407 7846 9032 | 1627 3672 4916 6051 7611 8769 |
| 1598 3061 4881 6439 8022 9070 | 1961 3792 4950 6090 7679 8778 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:08/02/24

| DAY - NALLANERAM SERIES Dr No:225 | DAY - MANI SERIES Dr No:84 |
|---|---|
| 1st Prize Rs.50000/- 617187 | 1st Prize Rs.50000/- 719133 |
| 2nd Prize Rs.7000/- 83497 | 2nd Prize Rs.7000/- 83972 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11576 16810 20415 53199 59183 | 15620 15843 31582 35888 41973 |
| 63191 65018 72284 89684 96007 | 43275 66302 66474 69142 84989 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0148 0197 0237 2208 2894 4102 4640 | 0838 0917 1001 1373 1736 2881 3785 |
| 6453 8203 9718 | 8236 9165 9958 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0088 0353 1320 2226 2584 7100 7647 | 2138 4077 5367 6180 6268 6522 6654 |
| 7937 8584 8786 | 6943 7256 9215 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0071 1916 2830 4217 5545 7056 8728 | 0053 1289 3091 5113 6605 7976 9293 |
| 0089 1966 2862 4589 5681 7139 8859 | 0226 1315 3122 5115 6652 8080 9385 |
| 0325 2080 2918 4647 5709 7314 9084 | 0248 1413 3176 5126 6697 8227 9528 |
| 0461 2161 2934 4650 5710 7398 9217 | 0438 1882 3262 5286 6837 8275 9533 |
| 0609 2239 2995 4696 5804 7534 9463 | 0564 1915 3265 5479 6838 8276 9570 |
| 0728 2531 3103 4710 5807 7603 9643 | 0605 2085 3385 5495 7217 8293 9637 |
| 0911 2544 3119 5083 6019 7623 9678 | 0614 2096 3399 5543 7224 8446 9753 |
| 0979 2572 3192 5201 6023 7670 9759 | 0794 2097 3603 5582 7345 8509 9785 |
| 1023 2618 3405 5223 6090 7893 9871 | 0814 2270 3651 5661 7410 8595 9866 |
| 1286 2681 3552 5292 6322 7928 9994 | 0852 2322 3969 5834 7443 8926 9910 |
| 1647 2686 3784 5331 6429 8338 | 1115 2359 4029 5862 7559 8939 |
| 1742 2690 4013 5377 6776 8350 | 1125 2453 4128 6080 7570 8944 |
| 1756 2716 4084 5387 6825 8560 | 1126 2526 4530 6220 7705 8958 |
| 1778 2765 4132 5471 6943 8704 | 1135 2884 4594 6350 7764 8994 |
| 1784 2780 4163 5540 7036 8725 | 1208 2943 4646 6441 7792 9282 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:08/02/24

| DAY - KUMARAN SERIES Dr No:225 | DAY - VISHNU SERIES Dr No:225 |
|---|---|
| 1st Prize Rs.50000/- 833449 | 1st Prize Rs.50000/- 145678 |
| 2nd Prize Rs.7000/- 43648 | 2nd Prize Rs.7000/- 37461 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21410 24214 27750 28672 37863 | 08979 11251 12774 15727 17412 |
| 45869 50649 58547 60560 94219 | 26226 26334 28060 65663 90635 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0303 0417 0565 2037 2824 4273 5964 | 2576 2966 3427 3768 4283 5006 5186 |
| 7210 8731 8760 | 5534 6638 6919 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0620 1997 2435 2741 3044 3230 3463 | 0426 1050 1117 2451 2503 3641 5488 |
| 4473 5131 6870 | 6800 6922 8049 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0339 2234 3402 4690 6406 8022 9448 | 0121 1593 2771 3851 5635 6749 8994 |
| 0519 2296 3417 4722 6426 8176 9636 | 0357 1621 2800 4019 5669 6759 9442 |
| 0567 2356 3471 4737 6452 8231 9790 | 0540 1622 2939 4021 5796 6860 9468 |
| 0655 2496 3750 4746 6609 8357 9823 | 0678 1894 2991 4113 5799 7000 9727 |
| 0778 2510 3819 4900 6882 8469 9884 | 0685 1925 2994 4238 5981 7032 9768 |
| 0939 2511 3855 4923 7083 8568 9922 | 0699 1974 3072 4291 6054 7322 9789 |
| 0957 2561 3880 5159 7094 8758 9926 | 0704 2291 3144 4382 6065 7347 9818 |
| 1050 2585 3907 5307 7214 8836 9946 | 0820 2429 3237 4389 6067 7592 9864 |
| 1116 2587 3999 5454 7465 8937 9985 | 0886 2504 3247 4658 6108 7896 9976 |
| 1120 3105 4010 6014 7500 9044 9997 | 0989 2561 3280 5088 6128 8217 9992 |
| 1232 3123 4181 6048 7565 9088 | 1049 2572 3316 5136 6179 8513 |
| 1444 3133 4403 6236 7593 9286 | 1062 2591 3387 5288 6243 8680 |
| 1582 3248 4515 6288 7631 9290 | 1146 2597 3409 5390 6323 8705 |
| 1967 3298 4630 6303 7794 9304 | 1389 2675 3614 5514 6389 8770 |
| 1988 3372 4663 6350 7918 9417 | 1502 2761 3804 5618 6510 8958 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:08/02/24

| SWARNALAXMI SERIES Dr No:225 | DAY - LION SERIES Dr No:84 |
|---|---|
| 1st Prize Rs.50000/- 436941 | 1st Prize Rs.50000/- 824783 |
| 2nd Prize Rs.7000/- 71312 | 2nd Prize Rs.7000/- 79975 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14461 14769 25331 25799 36364 | 13473 24388 35598 46400 46823 |
| 47663 58297 69513 82529 93287 | 57797 68885 79450 81655 92407 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0742 1120 4425 5424 5707 5896 6880 | 0256 1499 3759 3962 4945 5344 5883 |
| 7078 7429 8962 | 6431 7871 8938 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3006 3209 3426 3729 3839 6105 6106 | 0160 0408 2426 3725 5426 6135 6424 |
| 6640 6680 9252 | 8914 9036 9875 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0338 1755 3268 4893 6153 7369 8944 | 0067 1796 3593 4767 5728 7547 9190 |
| 0369 2012 3270 4918 6198 7372 9024 | 0163 1811 3686 4795 5812 7624 9208 |
| 0417 2072 3394 4925 6215 7425 9110 | 0214 1921 3755 4901 5974 7673 9209 |
| 0504 2079 3408 4981 6279 7555 9180 | 0814 1939 3848 5176 6302 7682 9376 |
| 0602 2222 3573 5101 6410 7564 9402 | 0827 2238 3959 5251 6349 8099 9414 |
| 0651 2247 3620 5334 6441 7726 9433 | 1169 2281 4179 5342 6507 8241 9546 |
| 0715 2292 3899 5363 6535 7776 9580 | 1268 2351 4192 5345 6582 8245 9647 |
| 0757 2333 4117 5402 6677 7864 9648 | 1276 2446 4235 5351 6725 8386 9707 |
| 0967 2380 4126 5446 6845 8064 9718 | 1417 2541 4344 5442 6759 8401 9740 |
| 0972 2428 4398 5632 7062 8144 9780 | 1639 2583 4449 5457 6848 8571 9764 |
| 1219 2521 4581 5674 7160 8279 | 1647 2673 4530 5565 6883 8620 |
| 1263 2866 4661 5683 7185 8392 | 1674 2724 4554 5625 6947 8671 |
| 1609 2869 4670 5774 7215 8559 | 1687 3051 4568 5641 7072 8817 |
| 1640 2878 4780 5847 7247 8878 | 1712 3285 4576 5648 7131 8940 |
| 1753 2922 4880 5900 7259 8910 | 1737 3543 4638 5710 7465 9019 |

# రాష్ట్రంలో టిడిపి- జనసేన- బిజెపి పొత్తుల పంచాయితీ

**విజయవాడ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టిడిపి -జనసేన- బిజెపి సీట్ల సర్దుబాటు అంశం కీలకదశకు చేరుకుంది. నిన్న బిజెపి పెద్దలతో చంద్రబాబు జరిపిన చర్చల ప్రతిపాదనలను ఆపార్టీ నేతలు పవన్ కల్యాణ్ ముందు ఉంచే అవకాశం ఉంది. పొత్తుల్లో భాగంగా బిజెపికి, జనసేనకు కలిపి తాను 30 అసెంబ్లీ సీట్లు, 6 పార్లమెంటు సీట్లు ఇవ్వగలనని కమలనాధులకు చంద్రబాబు చెప్పినట్లు సామాజిక మాధ్యమాల కథనం, బిజెపి రాష్ట్రచీఫ్ పురందేశ్వరి ఈ విషయం తమకు తెలియనట్లు వ్యాఖ్యానించారు. మాజీ సుజనా చౌదరి పొత్తు ఒక్క పట్టాన తెలే అంశం కాదని పరోక్షంగా స్పష్టం చేసారు. ఈ ప్రతిపాదనలపైనే పవన్ కల్యాణ్‌తో బిజెపి హైకమాండ్ చర్చించే అవకాశం ఉంది.

# సభ్యుల ఆందోళన

>> నిరుద్యోగం, మహిళల భద్రత ప్రధాన సమస్యలుగా ఉన్నాయన్నారు. 27వేల ఖాళీలతో మెగా డిఎస్సీ ఇస్తామని యువతను మోసగించారని మండిపడ్డారు. కౌరవ సభను మళ్లీ గౌరవ సభగా మారుస్తామని చెప్పారు. శాసనసభను సైతం గత అయిదేళ్లుగా వైఎస్సార్సీ కార్యాలయంగా నడిపారన్నారు. భారతీయ జనతా పార్టీ కాళ్లపై పడటం, మొక్కడం వైఎస్సార్సీ సంస్కృతి అన్నారు. తెలుగుదేశానికి ఆ అవసరం లేదని అచ్చెన్నాయుడు అన్నారు. అనేక కేసుల్లో ఏ1 ముద్దాయిగా జగనే అలా చేస్తారంటూ దుయ్యబట్టారు. వైకాంగ్రెస్ చంద్రబాబు, అమిత్‌షాలపై పెట్టిన ఫేక్‌పోస్టులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పిలుపు మేరకే తమ అధినేత చంద్రబాబు ఢిల్లీ వెళ్లారని స్పష్టం చేసారు. చంద్రబాబు దేనిపైన ఏకపక్ష నిర్ణయం తీసుకోరన్నారు. అక్కడి పరిణామాలపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటారన్నారు. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా, అది రాష్ట్ర ప్రయోజనాల కోసమేనన్నారు. నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ అసెంబ్లీ చివరిరోజు సమావేశాలను బ్లాక్‌డేగా అభివర్ణించారు. అందుకే బహిష్కరించామన్నారు.

# వైఎస్సార్సీ అభ్యర్థులు

>> అనంతరం సిఎం జగన్ వీరిని ఎంపిక చేసారు. వైవీ సుబ్బారెడ్డి, గొల్లబాబురావు, మేడా రఘునాథ్‌రెడ్డిలను రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థులుగా వైకాంగ్రెస్‌పార్టీ అధికారికంగా వెల్లడించింది. ఈ నెల 27న రాజ్యసభ ఎంపీలకు పోలింగ్ జరుగుతుంది. నేటి నుంచి రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లు స్వీకరిస్తారు. ఇక రాజ్యసభకు అభ్యర్థులుగా ఎన్నికయిన ముగ్గురు వైవీ సుబ్బారెడ్డి, గొల్లబాబురావు. మేడా రఘునాథ్ రెడ్డిలను సిఎం జగన్ అభినందించారు. వారు గురువారం మధ్యాహ్నం జగన్‌ను కలుసుకుని తమను అభ్యర్థులుగా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ముగ్గురు విజయం ఖాయమని సిఎం జగన్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభలో ప్రస్తుతంఉన్న సంఖ్యాబలంతో మూడుస్థానాలను అధికార వైఎస్సార్సీ గెలుచుకునే అవకాశం ఉంది. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా భంగపాటు తప్పదు అన్నారు. రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయింది. నేటి నుంచి నామినేషన్‌ను స్వీకరిస్తారు. వీటిని అసెంబ్లీ కార్యదర్శికి అందించాల్సి ఉంది. ప్రస్తుత అసెంబ్లీలో అధికారికంగా వైకాంగ్రెస్‌కు 151, తెలుగుదేశంకు 22, జనసేనకు1, ఖాళీగా 1 ఉన్నాయి.

# కోడి కత్తి కేసు నిందితుడు శ్రీనివాస్‌కు బెయిల్

**విజయవాడ,ఫి బ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** కోడికత్తి కేసులో నిందితుడిగా ఉన్న జనిపల్లి శ్రీనివాస్ బెయిల్ లభించింది. అతడికి హైకోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ..25వేల పూచీకత్తుతో రెండూ ష్యూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. ప్రతి ఆదివారం ముమ్మిడివరం పిఎస్‌లో హాజరు కావాలని స్పష్టంచేసింది. కేసుగురించి మీడియాతో మాట్లాడవద్దని శ్రీనివాస్‌ను హైకోర్టు ఆదేశించింది. 2018 అక్టోబర్25న విశాఖ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్షనేతగా ఉన్న నేటి సీఎం జగన్‌పై దాడికేసులో శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిందితుడు ఎన్ఐఎ కోర్టులో పిటిషన్ దాఖలు చేసాడు. న్యాయస్థానం నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించాడు, దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది. జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పకుండా విచారణ ప్రక్రియ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని, దీంతో నిందితుడు జైలులోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. హత్యాయత్నం కేసులో ఆరోపణ ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంతకాలం జైల్లో ఉంచడం సరికాదని కోర్టుకు వివరించారు. వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం ఇటీవల తీర్పును రిజర్వు చేసింది, ఇక ఇప్పుడు కోడి కత్తి శ్రీనివాస్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 09-02-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
చతుర్దశి ఉ.8.03, అమావాస్య తె.4.28
శ్రవణం రా.11.28, వ.రా.2.59- తె.4.24
దు.ఉ.9.04-9.50
2) మ.12.53-1.39, ధనిష్ట కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** విలువైన డాక్యుమెంట్స్ వస్తువులు భద్రపరిచే విషయంలో మెళకువలు అవసరం.

**వృషభం :** నూతనమైన స్థలం లేక గృహం కొనుగోలు దాదాపుగా ఖాయమవుతుంది.

**మిథునం :** వాయిదా చెల్లింపులను క్రమపద్ధతిలో సక్రమంగా చెల్లించగలుగుతారు.

**కర్కాటకం :** కుటుంబ బాధ్యతలను నిర్లక్ష్యం చేయరు. నూతన ఋణ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**సింహం :** వృత్తి ఉద్యోగాల పరంగా అనుకూల ఫలితాలను సాధించగలుగుతారు.

**కన్య :** ప్రణాళికలను అమలు చేయడంలో పూర్తి స్థాయి విజయాన్ని సాధిస్తారు.

**తుల :** విదేశాలకు వెళ్ళాలనే ఆలోచనలు బలపడతాయి. ఆదాయపరంగా లోటు ఉండదు.

**వృశ్చికం :** కుటుంబ సభ్యులు మీకు అండగా నిలుస్తారు. వృత్తి ఉద్యోగాల పరంగా మీ స్థాయి పెరుగుతుంది.

**ధనుస్సు :** ఏది ఏమైనా చెప్పుకోదగిన స్థాయిలో ఇబ్బందులు మాత్రం ఏర్పడవు.

**మకరం :** వెన్ను నొప్పి బాధించే సూచనలున్నాయి. మీ ఆలోచనలకు కార్యరూపాన్ని ఇస్తారు.

**కుంభం :** సంతాన క్షేమము మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. కొత్తకొత్త ఆలోచనలు చేస్తారు.

**మీనం :** ఆదాయానికిచ్చిన ప్రాముఖ్యత ఆరోగ్యానికి ఇవ్వరు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రజాస్వామ్య వ్యతిరేక చీకటి జిఒలు

- సినిమా కోసం సభ వాయిదా సిగ్గుచేటు
- అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ తంతు అపహాస్యం
- ప్రజాస్వామ్య విరుద్ధ ఘటనలకు వేదికగా శాసనసభ
- టిడిపి సభ్యుల ధ్వజం
- అసెంబ్లీ ఆవరణలో పలు జిఒల నకళ్లు దహనం



ఉదయం 9.10 గంటల సమయంలో కూడ అధికార పార్టీ ఎమ్మెల్యేలు సభకు రాలేదని చెబుతున్న అచ్చెన్నాయుడు



**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** కేవలం సినిమా కోసం సభను వాయిదా వేయటం సరైన పద్ధతికాదని నిరసిస్తూ టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గురువారం శాసను సభను బహిష్కరించారు.. వైకాపాప్రభుత్వం అయిదేళ్లలో తీసుకొచ్చిన జీవోలన్నీ ప్రజాస్వామ్య వ్యతిరేక జీవోలంటూ దుయ్యబట్టారు, ఈసందర్భంగా ప్రభుత్వం చేసిన పలు జీవో నకళ్లను అసెంబ్లీ ప్రాంగణంలో టిడిపి సభ్యులు దహనం చేశారు.. ఈసందర్భంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఉదయం 9 గంటలకు సభ ప్రారంభమవుతుందని చెప్పి,. చివరకు సరిపడా సభ్యుల కోరం లేక సభను వాయిదా వేశారని అన్నారు. యాత్ర 2 సినిమా కోసం శాసనసభను వాయిదా వేయించటం జగన్‌రెడ్డికే చెల్లిందన్నారు. చివరి అసెంబ్లీ సమావేశాలను, బడ్జెట్ తతంగాన్ని వైకాపా ప్రభుత్వం అపహాస్యం చేసిందన్నారు. ఉదయం టిడిపి చేసిన నిరసనలో ఈ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పు బట్టామన్నారు. శాసన సభ ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందనిచెప్పారని, కానీ 9.15 వరకు సభలో కోరం లేకపోవటంతో సభను వాయిదా వేశారన్నారు. నేడుయాత్ర2 సినిమా విడుదల అవుతోందని చెప్పి, జగన్‌రెడ్డి కోరిక మేరకు స్పీకర్ సభను వాయిదా వేశారన్నారు. తిరిగి 11 గంటల వరకు సభను సమావేశ పర్చలేదన్నారు. అందుకే టిడిపి శాసన సభాపక్షం ప్రభుత్వం తీరుపై తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేస్తూ సభ్యులందరం బయటకు రావటం జరిగిందని తెలిపారు. పేదల బతుకులు బాగు చేయటం గురించి, సామాన్య ప్రజల జీవన స్థితిగతుల గురించి, మహిళలు, యువత, రైతుల సంక్షేమం గురించి ఒక్కచట్టం కూడ ఈ ప్రభుత్వం తీసుకురాలేదన్నారు. అందుకే బడ్జెట్ సమాశాల చివరి రోజున ఈప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజావ్యతిరేక చీకటి జీవోల కాపీలను దహనం చేశామని తెలిపారు.

ప్రజాస్వామ్య విరుద్ధ ఘటనలకు వేదికగా శాసనసభ: టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు.

బూతులు తిట్టటం, దాడులు చేయటం, మహిళల గౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని కించపరచటం, ప్రతిపక్ష సభ్యుల గొంతు నొక్కటం వంటి ప్రజాస్వామ్య విరుద్ధ ఘటనలకు వేదికగా శానసభను వైకాపా ప్రభుత్వం నిలిపిందని టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచినేటి వరకు ప్రజాస్వామ్య చరిత్రలో ఉమ్మడి రాష్ట్రంలోగానీ, విభజనానంతర రాష్ట్రంలో కానీ శాసనసభ జరిగిన తీరు ఒకెత్తయితే, 4ఏళ్ల 10 నెలల జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలనలో జరిగింది ఒక ఎత్తని అన్నారు. జగన్ పాలనలో శాసనసభ నిర్వహించిన రోజులన్నీ బ్లాక్‌డేస్ అనేచెప్పాలన్నారు. నిండు సభ సాక్షిగా వైకాపా సభ్యులతో ప్రతిపక్ష సభ్యులపై దాడులుచేయించిందన్నారు. ఈసభలోనే , వైకాపా ఎమ్మెల్యేలు మంత్రులు బూతులతో ప్రతిపక్ష సభ్యులపై విరిచుకుపడ్డారన్నారు.. ఈసభలోనే ప్రజాస్వామ్యంలో అధికారపక్షానికి, ప్రతిపక్షానికి సమాన అవకాశం ఇవ్వాల్సిన తరుణంలో ప్రతిపక్ష సభ్యులు నోరెతనతకుండా వారి గొంతులు నొక్కే సింద న్నా రు.. ఈసభలోనే మహిళ ఆత్మాభిమానాన్ని, గౌరవాన్ని కించపరిచేలా జగన్‌రెడ్డి ప్రభుత్వం ఈ శాసనసభను కౌరవసభగా మార్చిందన్నారు. ఇలాంటి అనేక దుశ్చర్యలకు ప్రజాస్వామ్య హనన చర్యలకు వేదికగా నిలిచిన ఈసభలో చేసిన అనేక ప్రజావ్యతిరేక చట్టాలకు సంబంధించిన జీవోలను తగలబెట్టామన్నారు. జీఓనెంబర్లు 2430, 217, 159, 98, 99, 96, 22, 464, 90, 512కు సంబంధించి కాపీలను దహనం చేశామన్నారు. ఇలాంటి చీకటి జీవోలను ఈ ఐదేళ్లలో జగన్‌రెడ్డి ప్రభుత్వం 240కు పైగా తీసుకొచ్చిందన్నారు. రాష్ట్ర శాసనసభను జగన్‌రెడ్డి కౌరవ సభగా మార్చారని నిలదీశారు.. చంద్రబాబు -పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో గౌరవసభగా మారాకే తిరిగి టిడిపి సభ్యులందరం, సభలో అడుగుపెడతామని రామానాయుడు పేర్కొన్నారు వైకాపా సభ్యులకు సినిమాలే ముఖ్యమయ్యాయి: ఎమ్మెల్యే డోలా

**బాలవీరాంజనేయస్వామి:** తెలుగు మహిళల్ని కించపరిచి, వారి ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని రోడ్డున పడేసిన ఈ శాసనసభ కార్యకలాపాలు నేటితో ముగిశాయని ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి అన్నారు.. సభలోనిసభ్యులపై చరిత్రలో మొదటిసారి భౌతిక దాడులు జరిగాయన్నారు.. ఈసభలోనే స్పీకర్‌కు మైక్ ఇవ్వకుండా సభానిర్వహణకు స్పీకర్‌కు అధికారం లేకుండా చేసిందన్నారు.

ఈసభలోనే చివరకు కోరం లేక ఆలస్యంగా సభ ప్రారంభమైంది కూడ ఇక్కడే అన్నారు. సభకు రాకుండా వైకాపా సభ్యులు సినిమాలకు వెళ్లటాన్ని ఏమనాలి? అని నిలదీశారు.. ప్రజల బాధలు, రాష్ట్ర సమస్యల కంటే ఈసిఎంకు ,వైకాపా సభ్యులకు సినిమాలే ముఖ్యమయ్యాయని అన్నారు.

## రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు: ఎంపి సిఎం రమేష్

- టిడిపి, బిజెపి పొత్తుపై సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ ఫిబ్రవరి 08 ప్రభాతవార్త ప్రతినిధి** :కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో టీడీపీ అధినేత చంద్రబాబు భేటీ కావడంతో ఏపీ రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. పాత మిత్రులు మళ్లీ ఒకటి కాబోతున్నారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్ స్పందిస్తూ. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరని అన్నారు. త్వరలోనే ఏపీలో పొత్తులపై పూర్తి క్లారిటీ వస్తుందని చెప్పారు. అమిత్ షాను తాను కలిసినప్పుడు కూడా ఏపీ రాజకీయాలు చర్చకు వచ్చాయని సీఎం రమేశ్ తెలిపారు. ఏపీలో సీఎం జగన్ ను గద్దె దింపేందుకు ప్రజలు కంకణం కట్టుకున్నారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా ఏపీకి మేలు జరగాలంటే. బీజేపీ అధికారంలోకి రావాలని అన్నారు. ప్రజలకు మేలు చేసే చట్టాలు చేసేందుకు గతంలో కేంద్ర ప్రభుత్వానికి టీడీపీ మద్దతుగా నిలిచందని మోదీ ప్రభుత్వం మంచి పనులు చేసిందని,పార్టీ ఆదేశిస్తే లోక్ సభ కు పోటీ చేసేందుకు తాను సిద్ధమని చెప్పారు.

## సమస్యకు సమ్మె పరిష్కారం కాదు : హైకోర్టు

**విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం, అనుబంధ పిటిషన్లపై అతికించేందుకు తెచ్చిన రూ.20 వెల్ఫేర్ స్టాంప్, తదితర అంశాలపై రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు విధులను బహిష్కరించి సమ్మె చేయడంపై హైకోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. సమస్యలకు సమ్మె పరిష్కారం కాదని, న్యాయస్థానాల్లో పోరాడాలని వ్యాఖ్యానించింది. సమ్మె విరమింప జేసేందుకు ఇప్పటి వరకు ఏమి చర్యలు తీసుకున్నారని ఏపీ బార్ కౌన్సిల్ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ను ప్రశ్నించింది. చర్చలు జరిపి సమ్మె విరమింపచేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. అప్పటికి విరమించకపోతే సంబంధిత న్యాయవాదులపై ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలంది. సమ్మె పేరుతో వ్యవస్థను స్తంభింపజేయడం సరికాదంది. వ్యవస్థను నడిపించాల్సిన బాధ్యత తమపై ఉందని. వ్యాఖ్యానించింది. టైటిలింగ్ చట్టం విషయంలో న్యాయవాదుల ప్రయోజనాలను కాపాడుతూ ఇప్పటికే మధ్యంతర ఉత్తర్వులిచ్చామని గుర్తుచేసింది. వివరాలతో కౌంటర్ వేసేందుకు విచారణను ఈ నెల 14కు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. కోర్టు విధులు బహిష్కరించడానికి వీల్లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా రాష్ట్రంలోని వివిధ బార్ అసోసియేషన్లు విధులకు దూరంగా ఉండాలంటూ తీర్మానం చేయడాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది తాండవ యోగేశ్ హైకోర్టులో పిల్ వేశారు. బుధవారం జరిగిన విచారణలో వాదనలు వినిపిస్తూ నాలుగు నెలలుగా దిగువ కోర్టుల్లో న్యాయవాదులు సమ్మె చేస్తున్నారని తెలిపారు. వివిధ కోర్టుల్లో 8.64లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని. సమ్మె వల్ల కొంతమంది న్యాయవాదులు, కక్షిదారులు తీవ్ర ఇబ్బందులకు గుదవుతన్నారని తెలిపారు. ధర్మాసనం స్పందిసూనత సమ్మెను విరమింపచేసేందుకు ఏం చర్యలు తీసుకున్నారని ఏపీ బార్ కౌన్సిల్ తరవు న్యాయవాది జి వెంకటరెడ్డిని ప్రశ్నించింది. పలుమార్లు సర్క్యులర్ పంపి సమ్మెను విరమించాలని కోరినట్లు ఆయన బదులిచ్చారు. చర్చలు జరపగా ఏకాభిప్రాయం కుదరలేదన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరపున న్యాయవాది కుంచెం మహేశ్వరరావు వాదనలు వినిపిస్తూ. సమ్మె విరమించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఏపీ బార్ కౌన్సిల్‌పై ఉందని. అక్కడ చర్యలు తీసుకోకపోతే తాము తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది (జీపీ) మహేశ్వరరెడ్డి వాదనలు వినిపిసూనత రూ.20 వెల్ఫేర్ స్టాంప్ విషయంలో ప్రభుత్వం చట్ట సవరణ చేసి జీవో ఇచ్చిందని తెలిపారు. టైటిలింగ్ యాక్ట వ్యవహారం హైకోర్టులో పెండింగ్‌లో ఉందని చెప్పారు.

## జనసేనకు గాజుగ్లాసు గుర్తు కేటాయించడంపై వ్యాజ్యం

**విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి** :తమ పార్టీ దరఖాస్తును పట్టించుకోకుండా ఎన్నికల కమిషన్ (ఈసీ) గాజు గ్లాసు గుర్తును జనసేనకు కేటాయించిందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్(సెక్యూలర్) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాజమండ్రికి చెందిన ఎం శ్రీనివాస్ బుధవారం హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. ఈసీ కార్యదర్శి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులు. హైదరాబాద్‌లోని జనసేన పార్టీ అధ్యక్ష/కార్యదర్శిని వ్యాజ్యంలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. గురువారం హైకోర్టు ఈ వ్యాజ్యంపై విచారణ జరపనుంది. గాజు గ్లాసును ఫ్రీ సింబల్‌గా 2023లో ఈసీ ప్రకటించిన వెంటనే ఆ గుర్తు కోసం మొదటగా దరఖాసునత చేశానని పిటిషనర్ పేర్కొన్నారు. దానిని పట్టించుకోకుండా జనసేనకు పార్టీ గుర్తు కేటాయిస్తూ 2023 ఆగస్టు 18, ఈ ఏడాది జనవరి 24న ఈసీ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తమ పార్టీకి గాజు గ్లాసు గుర్తును కేటాయించేలా ఆదేశించాలని కోరారు.

## తమ్మినేని సీతారామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్



**విజయవాడ.ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:**స్పీకరు తమ్మినేని సీతారామ్ జన్మదిన శుభాకాంక్షలను సీఎం జగన్ స్వయంగా తెలిపారు. నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని సీఎం జగన్ స్పీకరు తమ్మినేని సీతారామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆకాంక్షించారు. శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు స్పీకరు తమ్మినేని సీతారామ్‌కు విపక్షనేత అచ్చెన్నాయుడు, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, మంత్రులు ఆర్కె రోజా,ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, ఉషాశ్రీచరణ్,జోగి రమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు

# 100 రోజుల్లో రాష్ట్రంలో రామరాజ్యం




గురువారం ప్రభుత్వం తీరుని నిరసిస్తూ ప్లకార్డులతో పాదయాత్రగా సభకు వస్తున్న అచ్చెన్నాయుడు, పార్టీ ఎమ్మెల్యేలు

## దేవాలయం లాంటి అసెంబ్లీని పార్టీ కార్యాలయంగా మార్చేశారు

## టిడిపి, జనసేన ప్రభుత్వం రాగానే వైఎస్సార్సీ సోషల్‌మీడియా ఆట కట్టిస్తాం

## అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** శాసన సభలో బడ్జెట్ సమావేశాల చివరి రోజైన గురువారం ఉభయ సభలకు వెళ్లే ముందు సచివాలయ అగ్నిమాపక కేంద్రం వద్ద తెదేపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు.. నిరసనలో భాగంగా 'పుపాధి లేక నిరుద్యోగుల ఆకలి కేకలు', 'రక్షణ లేక మహిళల ఆర్తనాదాలు', 'అసమర్ధ సిఎం : అధోగతి పాలైన రాష్ట్రం' అని పేర్కొంటూ బ్యానర్లు, ప్లకార్డులతో పాదయాత్రగా అసెంబ్లీ హాలులోకి చేరుకున్నారు. తొలుత రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, 5 ఏళ్లపాటు 5 కోట్ల ప్రజల తరపున ప్రధాన ప్రతిపక్షం విన్పించే గొంతుని జగన్‌రెడ్డి ప్రభుత్వం తొక్కేసిందన్నారు. మరో 100 రోజుల్లో రాష్ట్రంలో రామరాజ్యం తీసుకొస్తామన్నారు.. రాష్ట్ర శాసన సభ అయిదు కోట్ల ప్రజలకు దేవాలయం వంటిదన్నారు. అలాంటి సభలో పాలకులు తీసుకునే ప్రతినిర్ణయం ప్రజలకు ఉపయోగపడలా ఉండాలన్నారు. ప్రజలకు మంచి చేయటానికి శాసనసభ వేదికగా, ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కానీ పవిత్రమైన సభను జగన్‌రెడ్డి తన సొంత పార్టీ కార్యాలయంగా మార్చారన్నారు. వైకాపా ప్రభుత్వం , జగన్‌రెడ్డి తీసుకొచ్చిన ప్రతిచట్టం రాష్ట్ర వినాశనానికి పాటుపడిందన్నారు. ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడింది లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రబుత్వం ఎంత అవసరమో, ప్రజల పక్షాన మాట్లాడటానికి ప్రతిపక్షం కూడ అంతే ముఖ్యమన్నారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో శాసనసభలో ప్రతిపక్షం గొంతును దారుణంగా నొక్కేశారన్నారు.. ఇవాళ బడ్జెటన సమావేశాల్లో నాలుగో రోజు సభ నిర్వహణకు చివరి రోజని అన్నారు. ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతుంటూ, వారి తరుపున టిడిపి రోజుకో అంశంపై వాయిదా తీర్మానం ఇస్తుంటే మా గోడు అంటే ప్రజల గోడు పట్టించుకోకుండా ప్రభుత్వం దారుణాతి దారుణంగా టిడిపి సభ్యుల్ని సస్పెండన చేయటం దారుణమన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడక ముందు సిఎం యువతకు అనేక హామీలిచ్చారని, అధికారంలోకి వచ్చాక మెగా డిఎస్సీ ప్రకటిస్తామని, ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తామని చెప్పుకొచ్చారన్నారు.. చంద్రబాబు యువతకు అబద్ధాలు చెబుతున్నారన్నారు.

## న్యాయవ్యవస్థపై ప్రజలకున్న నమ్మకం మరింత పెరిగింది

-'కోడికత్తి' శ్రీనుకు బెయిల్ మంజూరుపట్ల అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** కోడికత్తి శ్రీనుకి బెయిల్ మంజూరు చేయటం నిజంగా అభినందనీయమని, చట్టాలపై ప్రజలకు ఉన్న గౌరవం మరింత పెరుగుతుందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు గురువారం వ్యాఖ్యానించారు. శ్రీనివాస్‌కు బెయిల్ రావటంతో న్యాయవ్యవస్థపై ప్రజలకున్న గౌరవం మరింత పెరిగిందన్నారు. తొలినుంచీ జగన్‌రెడ్డి తన స్వార్ధానికి దళిత యువకుడు శ్రీనివాస్‌ను, అతని కుటుంబాన్ని బలిచేశాడని మేం చెబుతూనే ఉన్నామన్నారు. మూర్ఖుడైన జగన్‌రెడ్డి అన్యాయంగా దళితబిడ్డను జైల్లో మగ్గిపోయేలా చేశారన్నారు. కోడికత్తితో చంద్రబాబే తను పొడిపించాడని ప్రతిపక్షంలో ఉన్నపుడు జగన్‌రెడ్డి దుష్ప్రచారం చేశారన్నారు.. జగన్ కోరితేనే,, ఎన్ఐఏ కోడికత్తి కేసుపై విచారణ జరిపిందన్నారు.. తర్వాత ఆ వ్యవహారంలో ఎలాంటి రాజకీయ కుట్ర లేదని తేల్చిందన్నారు. చట్టంలోని లొసుగుల్ని అడ్డుపెట్టుకుని జగన్‌రరెడ్డి కోడికత్తి శ్రీనివాస్‌ను దారుణంగా జైల్లో మగ్గిపోయేలా చేశారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

## సమాచార కమిషనర్లు, లోకాయుక్త పోస్టులపై రాని స్పష్టత

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఖాళీగా ఉన్న మూడు సమాచార కమిషనర్ల పోస్టులు,ఉపలోకాయుత పోస్టులను భర్తీ చేసేందుకు గురువారం నిర్దేశించిన సమావేశంపై ఒక స్పష్టత రాలేదు. ఈ సమావేశం ఉదయం 11గంటలకు జరుగాల్సివుండగా ఎంపిక కమిటీలో ఉన్న సీఎం జగన్‌గాని,విపక్షనేత చంద్రబాబుగాని ఈ సమావేశానికి హజరుకాలేదు. నిర్దేశిత కమిటీ సమావేశాలకు రావాలంటూ పంపిన లేఖ తనకు ఒక రోజు ముందు మాత్రము అందిందని, ముందే నిర్ణయించుకున్న కార్యక్రమాల్లో బీజీగా ఉన్నందున ఈ సమావేశాలకు రాలేనని చంద్రబాబు నిర్దేశిత ఎంపిక కమిటీకి స్పష్టం చేసారు. సాధారణ పరిపాలనశాఖకు ఆయన లేఖ పంపారు.. కనీసం రెండు వారాల ముందు సమాచారం ఇస్తేనే అర్ధవంతమైన చర్చలకు ఆస్కారం ఉంటుందని తెలిపారు.

# తిరుమల సమాచారం

## టిటిడి జెఇఒ సదాభార్గవి బదిలీ

- రాష్ట్ర గురుకులాల కార్యదర్శిగా నియామకం



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిది:** తిరుమలతిరుపతిదేవస్థానం తిరుపతి జెఇఒ (విద్య,వైద్యవిభాగాలు)సదాభార్గవి బదిలీ అనివార్యమైంది. ఆమె పదవి గత ఏడాది ఏడాదికాలం పొడిగింపు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆమెను టిటిడి నుండి బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడించింది. ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (గురుకులాల) కార్యదర్శిగా నియమించారు. 2015 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన సదాభార్గవి టిటిడి జెఇఒగా 3సంవత్సరాలు 8నెలలుపాటు సమర్ధవంతంగా విధులు నిర్వహించారు. ఆమెను టిటిడిలో విద్య,వైద్యవిభాగాల జెఇఒగా తన పాలన అందరికీ ఆమోదయోగ్యంగా పనిచేసి ఉన్నతాధికారుల నుండి మన్ననలు అందుకున్నారు. విద్యాసంస్థలకు ఏ గ్రేడ్ రావడం, మెరుగైన ఫలితాలు, విద్యార్థుల్లో మేథోశక్తి వెలికితీతకు ఎంతగానో ఆమె చేసిన కృషి అభినందనీయంగా మారింది. శుక్రవారం ఆమె టిటిడి జెఇఒ పోస్టు నుండి రిలీవ్ కానున్నారు. ఈ స్థానంలో ప్రభుత్వం ఎవరినీ నియమించలేదు.

## 11న అయోధ్యకాండ 7వ విడత అఖండపారాయణం



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం కలియుగవైకుంఠం తిరుమలక్షేత్రంలోని నాదనీరాజనం వేదికపై 11వతేదీ ఆదివారం ఉదయం 7వ విడత అయోధ్యకాండ అఖండపారాయణం జరగనుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు జరిగే ఈ కార్యక్రమం ఎస్వీబిసి ప్రత్యక్షప్రసారం చేయనుంది. అయోధ్యకాండలోని 22నుండి 25వ సర్గవరకు నాలుగు సర్గాల్లో 155 శ్లోకాలు, యోగవాశిష్టం.ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 180 శ్లోకాలను పారాయణం చేస్తారు. ఎస్వీ వేదవిజ్ఞానపీఠం,ఎస్‌వి వేదవిశ్వవిద్యాలయం, టిటిడి వేదపండితులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

## నామసంకీర్తన భగవంతునికి ప్రీతికరం

-విద్యాప్రసన్నతీర్థస్వామి




**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** మానవ జీవితం సమస్యల వలయమని, వీటి నుండి బయటపడాలంటే నవవిధ భక్తిమార్గాల్లో నామసంకీర్తనకు విశేష ప్రాధాన్యం ఉందని బెంగుళూరు కుక్కేసుబ్రమణ్య మఠాధిపతి విద్యాప్రసన్నతీర్థస్వామి ఉద్ఘాటించారు. శ్రీవారి పరమభక్తుడు, కర్నాటక సంగీత పితామహుడు పురందరదాసు ఆరాధన మహోత్సవాలులో భాగంగా గురువారం తిరుమల ఆస్థానమండపంలో కార్యక్రమం జరిగింది. విద్యాప్రసన్నతీర్థస్వామి మంగళశాసనాలు అందిస్తూ భగవంతుని చేరాలంటే ముందు ఆయన పరమభక్తుల అనుగ్రహం అవసరమని పురాణాలు పేర్కొంటున్నాయని, ఈ కోవకు చెందిన పరమభక్తుడు పురందరదాసు అన్నారు. నేడు వేలాదిమందిభక్తులు పురందరదాసు రచించిన లక్షలాది కీర్తనలు ఆలపిస్తూ స్వామివారి కృపకు పాత్రులవుతున్నారన్నారు. కలియుగంలో నామసంకీర్తనకున్న వైశిష్ట్యం గొప్పదన్నారు. టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు మాట్లాడుతూ 4.75లక్షల సంకీర్తనలు రచించడం దైవాంశ సంభూతుడు ,సాక్షాత్తు నారదస్వరూపులైన పురందరదాసుకే సాధ్యమైందన్నారు. మానవాళికి పురందరదాసు జీవితసారమే ఆదర్శప్రాయమన్నారు. అనంతరం విద్యాప్రసన్నతీర్థస్వామిని దుశ్శాలువ, శ్రీవారి ప్రసాదంతో సన్మానించారు. అంతకుముందు ఉదయం సుప్రభాతం, ధ్యానం, సామూహిక భజన, నగరసంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. దాస సంకీర్తనలను భజనమండళ్ళ దాససాహిత్యకళాకారులు ఆలపించారు.

## తిరుచానూరు పద్మావతిఅమ్మవారికి మంత్రి చెల్లుబోయిన తులాభారం మొక్కు



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సమాచార,బిసి సంక్షేమశాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ గురువారం సాయంత్రం తిరుచానూరు పద్మావతిఅమ్మవారికి తులాభారం మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం తిరుచానూరు అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రమంత్రి వేణుగోపాలకృష్ణకు తిరుపతి జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయ సూపరింటెండెంట్ వాణి, శేషగిరి అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న మంత్రి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆలయంలోపల తులాభారం మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి తిరుమలకు చేరుకున్నారు. నేటి తెల్లవారుజామున శ్రీవారిని దర్శించుకోనున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.59-65/2023-24, తేది: 02.02.2024
కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్, పాలకొండ పరిధిలో 7 పనుల నిమిత్తం రూ.50.16 లక్షల అంచనా వ్యయంతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు తేది: 12.02.2024. తదుపరి ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.apeprocurement.gov.in నందు లభ్యమగును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్, పాలకొండ.
DIPR.No. 12889/CL/Advt/1/1/2022-23 తేదీ: 08.02.2024

# అంతరిక్షంలో సరికొత్త విప్లవం

## మరో శక్తిమంతమైన ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిఎస్ కమ్యూనికేషన్ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం 17న శ్రీహరికోటనుంచి ప్రయోగం



శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ అనుసంధానం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రతిష్టాత్మక మైన ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 17న కమ్యూనికేషన్ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిఎస్‌ను శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు. ఇండియన్ నేషనల్ శాటిలైట్ సిస్టం (ఇన్‌శాట్) సిరీస్‌లో ఇది ఎంతో శక్తివంతమైనదిగా భావిస్తున్నారు. ఇన్‌శాట్ సిరీస్‌లో భారత్ ఇప్పటిదాకా 23 ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టి ఉంది. అందులో కొన్ని కాలంతీరాయి. మరికొన్ని పనిచేస్తున్నాయి.

ప్రస్తుతం ఇన్‌శాట్ 3డి, ఇన్ శాట్ 3డిఆర్ ఉపగ్రహాలకు కొనసాగింపుగా ఇస్రో శాస్త్రవేత్తలు ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహాన్ని రూపొందించారు. 2275 కిలోల బరువు ఉన్న ఈ ఒక్క ఉపగ్రహాన్ని మాత్రమే జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా ఈ నెల 17న శ్రీహరికోట లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి సాయంత్రం 5.30 గంటలకు ప్రయోగిస్తున్నారు. ఈ మేరకు గురువారం అధికారికంగా ప్రయోగ సమయాన్ని నిర్ధారించింది. 6 ఛానల్ ఇమేజర్, 19 ఛానల్ సౌండర్స్‌తో పాటు మెట్రోలాజికల్ పేలోడ్లు, కమ్యూనికేషన్ పేలోడ్లను ఈఉపగ్రహంలో పొందుపరిచారు.

వాతావరణ అంచనా, విపత్తుల హెచ్చరికల కోసం మాత్రమేకాకుండా భూమి మరియు సముద్ర ఉపరితల పర్యవేక్షణ కోసం ఈ ఉపగ్రహం పనిచేస్తుంది. ప్రకృతి వైపరీత్యా లను పసిగట్టగల దిట్టగా ఇన్‌శాట్ 3డిఎస్‌ను పేర్కొం టున్నారు. ఎన్నో ఆధునిక శక్తివంతమైన పేలోడ్లను ఈ శాటిలైట్‌లో అమర్చారు. ఇప్పటికే ఉపగ్రహం బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో రూపొందించబడి షార్‌ను చేరుకొని ఇక్కడ కొన్ని పరీక్షలు పూర్తయిన తర్వాత రాకెట్‌లోని ఉష్ణకవచం మధ్య చేరిపోయింది. జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ నిర్మాణ పనులు కూడా పూర్తి చేయబడి ప్రస్తుతం అనుసంధానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికవద్ద ఈ 16వ జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ ప్రయోగాన్ని విజయవంతంగా జరిపి మరోసారి అంతరిక్ష ప్రయోగాలలో తమ సత్తా చాటాలని భారత శాస్త్రవేత్తలు ఎదురుచూస్తున్నారు. ఇదిలా వుంటే ఈ రాకెట్ నిర్మాణంలో దేశంలోని పలు ప్రైవేటు కంపెనీలు కూడా భాగం పంచుకున్నట్లు తెలుస్తోంది. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ (ఎంఒఇఎస్) ఈ మిషన్‌కు సహకారం అందిస్తోంది.



గురువారం న్యూఢిల్లీలో బిజెపి అగ్రనేత అద్వానీని పరామర్శించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్

# శరద్ పవార్ వర్గానికి కొత్త పేరు

## మూడు ఛాయిస్‌లలో ఒకటి ఎంపిక



**ముంబయి, ఫిబ్రవరి 8:** అజిత్ పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపిగా కేంద్ర ఎన్నికల కమిషన్ గుర్తించడంతో శరద్‌పవార్ పార్టీ పేరు, గుర్తును కోల్పోయారు. దీంతో శరద్ పవార్ వర్గానికి ఇసి కొత్త పేరును ఖరారు చేసింది. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శరదచంద్రపవార్ అనే పేరుకు ఇసి ఆమోదం తెలిపింది. ఇకపై ఎన్నికల్లో ఎన్సీపి, శరద్ చంద్ర పవార్ పేరుతో పోటీ చేయనుంది. ఈ పేరుతోనే శరద్ పవార్ వర్గం మహారాష్ట్రలో ఫిబ్రవరి 27న జరిగే 6 రాజ్యసభ స్థానాల్లో పోటీ చేయనుంది. ఇసి సూచనల మేరకు మూడు పేర్లను శరద్‌పవార్ వర్గం అందచేసింది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, శరద్ చంద్రపవార్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్‌రావ్ పవార్, ఎన్‌సిపి , శరద్ పవార్ పేర్లను ప్రతిపాదించింది. వీటిలో మొదటి దానికే కేంద్ర ఎన్నికల కమిషన్ ఆమోదం తెలిపింది. ఇసి నిర్ణయంతో ఎన్నికల గుర్తు గడియారం కోల్పోయిన శరద్ పవార్ తమ వర్గానికి వెదురు చెట్టు కేటాయించాలని కోరారు. మరోవైపు, ఇసి నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని శరద్ పవార్ వర్గం భావిస్తోంది. గతేడాది జులైలో ఎన్సీపిలో చీలిక తీసుకొచ్చిన అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేలతో ఎన్డీఎలో చేరి బాబాయి శరద్ పవార్‌కు షాకిచ్చిన విషయం తెలిసిందే. దీంతో పార్టీపై పట్టుకోసం బాబాయి, అబ్బాయిలు ఇసిని ఆశ్రయించారు. దీంతో అజిత్ పవార్ వర్గానికి ఎన్సీపి పేరు, గుర్తు కేటాయిస్తూ ఇసి సంచలన నిర్ణయం వెలువరించింది. మెజార్టీ ఎమ్మెల్యేలు ఆయన వెంట ఉన్నారనే వారిదే అసలైన ఎన్సీపి అని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర నుంచి రాజ్యసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శరద్ పవార్ వర్గాన్ని మూడు పేర్లు సూచించాల్సిందిగా ఇసి కోరింది.



# ప్రధాని మోడీ ఒబిసి కులంలో పుట్టలేదు




## రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు

**భువనేశ్వర్, ఫిబ్రవరి 8:** ప్రధాని మోడీ లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ తాను ఒక ఒబిసిని అని చెప్పుకుంటారని పేర్కొన్న రాహుల్ గాంధీ అసలు ఆయన ఒబిసి కులంలోనే పుట్టలేదని పేర్కొనడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కులంవిషయంలో ప్రధాని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండి పడ్డారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఒడిశాలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ జనరల్ కేటగిరీ వర్గానికి చెందినవారని, ఒబిసి కాదని పేర్కొన్నారు. తాను ఒబిసి కులంలో పుట్టానని ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఒడిశాలోని ఝూర్సుగూడలో సాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రలో ప్రసంగించిన రాహుల్ గాంధీ ప్రధాని మోడీ ఒబిసి కేటగిరిలో పుట్టలేదని, గుజరాత్‌లోని తెలీ అనే కులంలో జన్మించారని తెలిపారు. అయితే తెలీ అనే కులం ఒబిసి కేటగిరిలో లేదని ఒసి కేటగిరీలో ఉందని రాహుల్ ఆరోపించారు. అయితే తెలీ కులాన్ని 2000 సంవత్సరంలో ఒసి నుంచి ఒబిసిలోకి మార్చుతూ అప్పటి బిజెపి ప్రభుత్వం మార్పులు చేసిందని ఆరోపణలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఒబిసిలో పుట్టలేదు కాబట్టే కులగణన చేయటంలేదని, కులగణనకు ప్రధాని మోడీ వ్యతిరేకం అని రాహుల్ గాంధీ తెలిపారు. నరేంద్ర మోడీ తన కులం గురించి ఎప్పుడూ అబద్ధాలే చెబుతారని ఆయన పుట్టింది తెలీ కులంలోఅని రాహుల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారానికి కారణం అయ్యాయి. ఇక మణిపూర్ నుంచి ముంబై వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్‌యాత్ర ప్రస్తుతం ఒడిశా నుంచి గురువారం చత్తీస్‌గఢ్ లోకి ప్రవేశించనుంది. ఇటీవల అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత ఆ రాష్ట్రంలో రాహుల్‌గాంధీ తొలిసారి పర్యటిస్తున్నారు. జనవరి 14వ తేదీన మణిపూర్ నుంచి ప్రారంభమైన ఈ భారత్ జోడో న్యాయ్ యాత్ర ఫిబ్రవరి 11వ తేదీన రాయ్‌గఢ్, శక్తి, కోర్బా జిల్లాల మీదుగా సాగనుంది. ఈ నెల 14న బలరాంపూర్‌లో యాత్ర కొనసాగనుంది.



## లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాట ఇండియా కూటమి క్లీన్‌స్వీప్! -ఇండియాటుడే సర్వే

**చెన్నై, ఫిబ్రవరి 8:** సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ నెల చివర్లో లేదా మార్చి మొదటి వారంలో లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. దీంతో ఆయా సర్వే సంస్థలు ఏ రాష్ట్రంలో ఏ పార్టీ ఎన్ని సీట్లు గెలుస్తుందనే అంశాలపై దృష్టి సారించాయి. అయితే ఇండియా టుడే నిర్వహించిన సర్వే వివరాలు బయటకు వచ్చాయి. ఈ సర్వే ప్రకారం తమిళనాడులో ఇండియా కూటమి క్లీన్ స్వీప్ చేస్తున్నట్లు వెల్లడయింది. 39 లోక్‌సభ స్థానాలకుగాను అన్నింటా ఇండియా కూటమి అభ్యర్థులే గెలవబోతున్నట్లు తెలిపింది. తమిళనాడులో ఎన్డీఎతో పాటు ఇతర పార్టీలు గెలిచే పరిస్థితి లేదని పేర్కొంది. ఇండియా కూటమికి 47 శాతం ఓట్లు వస్తాయని, ఎన్డీయె కూటమికి 15శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపింది. ఈ సర్వేను 2023, డిసెంబర్ 15 నుంచి 2024, జనవరి 28వ తేదీ వరకు నిర్వహించినట్లు ఇండియా టుడే పేర్కొంది. అయితే ఎన్నికల సమయం వచ్చేనాటికి ఓటింగ్ శాతం, అభ్యర్థుల గెలుపు విషయంలో కొంత తేడా రావచ్చని తెలిపింది.

## 5 జిల్లాలకు కేన్సర్ కేర్ సెంటర్‌లు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** వెనుకబడిన ఉత్తరాంధ్ర మన్యం జిల్లా పార్వతీపురంలో మెడికల్ కాలేజి ఏర్పాటుకు ముందడుగు పడింది. 419.47 కోట్లు నిధుల కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యసేవలు, మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ గురువారం పార్వతీపురంలో మెడికల్ కాలేజి ఏర్పాటుకు టెండర్లను ఆహ్వానించింది. అలాగే ఏలూరు జిల్లాలో న్యూజివీడు ఏరియా ఆసుపత్రి స్థాయి పెంపుతో పాటు అభివృద్ధి పనులు చేపట్టేందుకు 3.09 కోట్లు నిధులు కేటాయించింది. ఈ పనులకు కూడా టెండర్లు పిలిచింది. ఇదిలా ఉండగా నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో ముఖ్యమైన జిల్లా కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో క్యాన్సర్‌కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. యూనిట్ల ఏర్పాట్లలో భాగంగా వైద్య పరికరాలు అనుమతులు మంజూరు చేసింది.

# పాక్ ఎన్నికల్లో చెలరేగిన హింస



## బాంబు పేలుళ్లు, కాల్పుల్లో ఐదుగురు పోలీసులు మృతి, పలువురికి తీవ్రగాయాలు

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 8:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున పాకిస్థాన్ మరోసారి బాంబు పేలుళ్లు, కాల్పులతో వణికిపోయింది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు దాడి చేశారు. బాంబులు విసిరి, కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఐదుగురు పోలీసులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. మరో ఆరుగురు గాయపడ్డారు. భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరపగా.. ముష్కరులు అక్కడి నుంచి పరారయ్యారు. వారి కోసం పోలీసులు ఆ ప్రాంతంలో కార్డన్ సెర్చ్ చేపట్టారు. అటు బలూచిస్థాన్ లోనూ నేడు మరోసారి బాంబుపేలుళ్లు జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రాణనష్టంపై ఇంకా ఎలాంటి సమాచారం లేదు.

పాక్‌లో గురువారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల దృష్ట్యా.. నేటి ఎన్నికలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇంటర్నెంట్ సేవలను కూడా నిలిపివేశారు. అయినప్పటికీ తాజా పేలుళ్లు తీవ్ర కలకలం సృష్టించాయి. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. దేశవ్యాప్తంగా 90 వేల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 12.85 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఓటింగ్ పూర్తవగానే లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.

**మొబైల్ ఇంటర్నెట్ బంద్!**

ఉగ్రదాడుల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా మొబైల్ ఇంటర్నెట్ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు హోంశాఖ ప్రతినిధి ఓ ప్రకటనలో వెల్లడించారు. అయితే, పాకిస్థాన్ టెలికమ్యూనికేషన్ అథారిటీ మాత్రం దీన్ని తోసిపుచ్చింది. ఆంక్షలు విధించాలని ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని పేర్కొంది. ఈ సేవలు యథాతథంగా కొనసాగుతున్నాయని తెలిపింది. కానీ, కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఇంటర్నెట్ సర్వీసుల్లో అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది.

**పోస్టల్ బ్యాలెట్‌తో ఓటేసిన ఇమ్రాన్..**

ఈ ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుతం జైలులో ఉన్న ఆయన పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓటు వేసినట్లు పాక్ మీడియి కథనాలు వెల్లడించాయి. కాగ.. ఆయన సతీమణి బుష్రా బీబీ మాత్రం ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు.

# 56 రాజ్యసభ ఎంపిస్థానాలకు నోటిఫికేషన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** రాజ్యసభలో ఖాళీ అయిన 58 స్థానాలకు నోటిఫికేషన్ విడుదలఅయింది. 15 రాష్ట్రాలపరిధిలో మొత్తం 56 మంది రాజ్యసభ సభ్యులుపదవీకాలం పూర్తికావడంతో బాటిని భర్తీచేసేందుకు నిర్ణయించింది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఈనెల 15వ తేదీ వరకూ దాఖలుచేసుకోవచ్చు. ఎన్నికల పోలింగ్ మాత్రం ఈనెల 27వ తేదీ జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. పదిస్థానాలు ఉత్తరప్రదేశ్; మహారాష్ట్రలో ఆరు, బీహార్‌లో ఆరు, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్‌లలో ఐదేసి స్థానాలు, గుజరాత్; కర్ణాటకల్లో నాలుగేసి స్థానాలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, ఒడిశాల్లో మూడేసిస్థానాలు ఖాళీ అయ్యాయి. ఇక ఉత్తరాఖండ్, ఛత్తీస్‌ఘర్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఒక్కొక్క స్థానం కూడా ఈసారి ఎన్నికలకు వెళుతోంది. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్; బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా, కేంద్ర మంత్రులు ధర్మేంద్రప్రధాన్, అశ్విని వైష్ణవ్, భూపేందర్‌యాదవ్, పురుషోత్తం రూపాలా, మన్సుక్ మాండవీయ, డా.ఎల్ మురుగన్, రాజీవ్‌చంద్రశేఖర్ వంటిప్రముఖుల పదవీకాలం ఏప్రిల్‌నెలతో పూర్తవుతోంది. ఈస్థానాలన్నింటికీ కూడా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయింది. రాజ్యసభ సభ్యులకు ఆరేళ్ల పదవీకాలం ఉంటుంది. వీరుకాకుండా ప్రతి రెండేళ్లకు ఒకసారి మరికొందరు రిటైర్ అవుతుంటారు. రాష్ట్ర శాసనసభలనుంచి నేరుగా ఈ ఎన్నికలు జరుగుతాయి. ఎమ్మెల్యేల ఓట్లు ఆధారంగా లెక్కిస్తారు. మొదటి రెండుప్రాధాన్యతల ఆధారంగా లెక్కింపు జరుగుతుంది. ఒక అభ్యర్థికి తక్కువ ఓట్లు వేస్తే వాటిని తొలగిస్తారు. వాటి ఓట్లను ఆ ఎమ్మెల్యేలు సూచించిన ప్రాధాన్యతలకు అనుగుణంగా బదలీచేస్తారు.

## గోవా స్పీకర్ మంచి మనసు ఇద్దరు పిల్లలకు ఇల్లు!

**పనాజీ, ఫిబ్రవరి 8:** గోవా అసెంబ్లీ స్పీకర్ రమేశ్ తవాడ్కర్ మంచి మనసును చాటుకున్నారు. ఇద్దరు అనాథ పిల్లల కోసం ఇంటి నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, మహారాష్ట్రలోని మిరాజ్ తాలుకా అరాగ్ గ్రామానికి చెందిన ఇద్దరు పిల్లలు 2018లో తండ్రిని కోల్పోయారు. ఆ తర్వాత కొంతకాలానికే తల్లి కూడా మరణించింది. దీంతో వారి జీవనం దుర్భరంగా మారింది. ప్రస్తుతం వారు తలదాచుకుంటున్న ఇల్లు శిథిలావస్థకు చేరింది. తమకు కొత్త ఇంటిని నిర్మించి ఇవ్వాలని స్థానిక పంచాయతీలో అర్జీ పెట్టుకున్నారు. ఇది గోవా స్పీకర్ రమేశ్ దృష్టికి వచ్చింది. దీంతో ఆ చిన్నారుల కోసం తన నియోజకవర్గంలో ఓ ఇంటిని సిద్ధం చేస్తున్నారు.

'శ్రమ్ ధామ్' పేరిట రమేశ్ గతంలోనే ఓ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న దక్షిణ గోవాలోని కెనకోనా నియోజకవర్గంలో నిరుపేదల కోసం ఈ కార్యక్రమంల కింద 20 ఇళ్లు నిర్మిస్తున్నారు. ఆ చిన్నారుల సమస్యను అరాగ్ పంచాయతీ ఆయన దృష్టికి తీసుకురావడంతో సానుకూలంగా స్పందించారు. 'పేదలకు ఇళ్లు నిర్మించే ఈ కార్యక్రమాన్ని విస్తరించాలనుకున్నా. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల సమస్య నా దృష్టికి వచ్చింది. వారికి సాయం చేయడం నా కర్తవ్యం' అని రమేశ్ అన్నారు.

# లండన్ అంటే భయపడుతున్న భారత్ సిఇఒలు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** బ్రిటన్ రాజధాని లండన్‌లో పెరుగుతున్న నేరాలపై వ్యాపారలవేత్తలు హడలెత్తిపోతున్నారు. తమ విలువైన వస్తువులుచోరీకి గురవుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. భారత్, బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందాలపై చర్చల వేళ పలువురు భారతీయ సిఇవోలు అక్కడ పరిస్థితులపై యుకె విదేశాంగ మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బ్రిటన్ షాడో విదేశాంగ మంత్రి డేవిడ్ లామీతో సమావేశమైనట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ఒక కథనంలో పేర్కొంది. ఈ భేటీలోలండన్‌లో జరుగుతున్న రోలెక్స్ వాచ్‌ల దొంగతనాలపై ఫిర్యాదుచేసినట్లు వెల్లడయింది. సమావేశాలు, వ్యాపారపనులకోసం లండన్‌కు వచ్చినప్పుడు తమవద్ద ఉండే ఖరీదైన వస్తువులు చోరీకి గురవుతున్నట్లు భారతీయ సిఇఒలు ఆరోపించారు. దీనిపై ఢిల్లీకి చెందిన సన్‌దేవ్ రీన్యూబుల్స్ కంపెనీ సిఇఒ దేవిన్ నారంగ్ మాట్లాడుతూ ఇటీవల లండన్ పర్యటకువెళ్లిన భారతీయ సిఇఒలలో చాలా మంది దోపిడీకి గురయ్యారు. వారి వద్ద ఉండే ఖరీదైన వాచ్‌లు, మొబైల్‌ఫోన్లు, ఇతర వస్తువులే లక్ష్యంగా దొంగతనాలు జరుగుతున్నాయి. దీనిపై లండన్ పోలీసులు చర్యలు తీసుకోవాలి. ఇది చాలా ఆందోళనకలిగించే విషయం. మాకు సౌకర్యంగా లేని ప్రాంతానికి ఎందుకు వెళ్లాలి? అని బ్రిటన్ ప్రభుత్వానికి మా ఆందోళన తెలియజేశామన్నారు. వీధుల్లో దోపిడీకి గురయ్యే అవకాశం ఉన్న నగరానికి వెళ్లాలని మనం కోరుకోం. ఇది మీకు సుఖంగా ఉండదు. మీరు ఢిల్లీలో ఎక్కడికైనా నడిచి వెళ్లవచ్చు. ఎటువంటి చోరీలు జరగవు అని దేవిన్ వ్యాఖ్యానించారు.

# నాకు స్ఫూర్తిప్రదాత మన్మోహన్‌జీ!

## పార్లమెంటులో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** యుపిఎ ప్రభుత్వంపై శ్వేతపత్రం విడుదలచేసిన కేంద్రం ఆనాటి పాలకుల పదేళ్ల కాలంపై విమర్శలు గుప్పిస్తే ప్రధానిమోడీ మాత్రం నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ప్రశంసలు కురిపించారు. ఆయన తనకు స్ఫూరి ప్రధాత అని మనకు మార్గదర్శకులుగా ఆయన చిరకాలం జీవించి ఉండాలని ఆకాంక్షను వ్యక్తంచేసారు. యుపిఎ ప్రభుత్వంపై శ్వేతపత్రం విడుదలచేసిన కొన్ని గంటలకే ప్రధానిమోడీ మన్మోహన్‌ను ప్రశంసించడం ఆయన్ను ఆకాశాని కెత్తేసినఅంశాలు ఇపుడు మోడీ వ్యూహం అంతు బట్టకుండా ఉంది. ఎన్డీయే,యుపీఎ ప్రభుత్వ దశాబ్దపాలనలను బేరీజువేస్తూ కాంగ్రెస్ వైఫల్యాలంటూ ఎండగట్టిన ఎన్డీయే కూటమి ప్రధాని మోడీ ఆనాటి యుపిఎ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ప్రశంసించారు. ఆర్థికమంత్రిగాను, ప్రధానిగాను విశేషసేవలందించిన మన్మోహన్‌ను మెచ్చుకుం టూనే అమలులో లోపాలంటూ ఎన్డీయే ప్రభుత్వం ఎండగట్టింది.

అయితే గత హయాంలో నాయకత్వలోపమే ఎక్కువ ఉందని, ఒక ఆర్డినెన్స్ ప్రతులను చట్టసభలో చించి వేస్తే పట్టించుకున్నవారులేరని ఆరోపించారు.

2013లో కాంగ్రెస్ ఎంపిగా ఉన్న రాహుల్‌గాంధీ పార్లమెంటులో ఆర్డినెన్స్ ప్రతు లను చించివేసి నిరసన ప్రకటించారు. శిక్షపడిన ఎంపిలు, ఎమ్మెల్యేలపై అనర్హతవేటు వేసేందుకే ఈ ఆర్డినెన్స్‌ను తెచ్చారు.

# భారత్-మయన్మార్ మధ్య ఇక యథేచ్ఛగా రాకపోకలు కుదరవు: అమిత్‌షా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** పొరుగుదేశం మయన్మార్‌లో కల్లోల పరిస్థితులు నెలకొనడంతో అక్కడి నుంచి కొందరు సైనికులు సరిహద్దులను దాటి భారత్‌లోకి ప్రవేశించడం ఇటీవల కలకలం సృష్టించింది. దీంతో అప్రమత్తమైన కేంద్రం సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం చేపట్టింది. ఈ క్రమంలోనే తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇరు దేశాల మధ్య యథేచ్ఛగా జరుగుతున్న రాకపోకలను నిలిపివేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. 'సరిహద్దులను మరింత బలోపేతం చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశ భద్రత, ఈశాన్య రాష్ట్రాల్లో జనాభా సమతుల్యత తదితర కారణాల దృష్ట్యా భారత్, మయన్మార్ మధ్య 'స్వేచ్ఛాయుత రాకపోకల విధానాన్ని' రద్దు చేయాలని హోంశాఖ నిర్ణయించింది. ఈ దిశగా చర్యలు మొదలు పెట్టాం. అందువల్ల తక్షణమే ఈ ఎఫ్ఎంఆర్‌ను నిలిపివేస్తున్నాం'అని అమిత్ షా స్పష్టం చేశారు. ఈశాన్య రాష్ట్రాలైన మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్‌ల మయన్మార్‌తో సరిహద్దును పంచుకుంటున్నాయి.



ఇప్పటివరకు సరిహద్దు నుంచి ఇరువైపులా 16 కిలోమీటర్ల వరకు ఎలాంటివీసాలేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగే వెసులుబాటు ఉంది. అయితే ఇటీవల ఆ దేశం నుంచి భారత్‌లోకి అక్రమ చొరబాట్లు పెరిగాయి. దీంతో వీటిని అరికట్టేందుకు సరిహద్దులో 1,643 కిలో మీటర్ల పొడవునా కంచను నిర్మించనున్నట్లు అమిత్ షా ఇటీవల వెల్లడించారు. ఇప్పటికే మణిపూర్‌లోని మోరేలో 10 కిలోమీటర్ల మేర పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. హైబ్రిడ్ నిఘా వ్యవస్థ ద్వారా మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో కిలోమీటరు చొప్పున ఫెన్సింగ్ ఏర్పాటుకు పైలట్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి.

# ఆర్థికవ్యవస్థను నిర్వీర్యంచేసిన యుపిఎ

## పార్లమెంటులో శ్వేతపత్రం విడుదలచేసిన ఎన్డీయే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశాన్ని యుపిఎ పాలించిన పదేళ్లకాలంలో ఆర్థికవ్యవస్థను నిరర్ధకంగా మార్చివేసిందని ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదలచేసింది. ప్రభుత్వం అనుసరించిన విధి విధానాలకారణంగా ద్రవ్యోల్బణాన్ని విపరీతంగా పెంచిందని కేంద్రం 50 పేజీల శ్వేతపత్రంలో వివరించింది. సరళీకృత ఆర్థిక విధానాల ప్రాథమిక సూత్రాలను అమలుపరచలేకపోయిందని విమర్శించింది. యుపిఎ పదేళ్లపాలన తీరుతెన్నులను ఎన్డీయే పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని బేరీజువేస్తూ శ్వేతపత్రంలో గణాంకాలను పొందుపరిచింది. ప్రభుత్వ ఆర్థిక పరిపుష్టిని నిర్వీర్యంచేసిందని, లోపభూయిష్ట విధానాలవల్లనే 2014లో అధికారంపోగొట్టుకున్నదని ఎన్డీయే తన శ్వేతపత్రంలో వెల్లడించింది.

సరళీకృత ఆర్థికవిధానాల మౌలికసూత్రాలను పూర్తిగా విస్మరించిందని, దీనివల్లఅంతేలేని అవినీతిపెరిగిందని కేంద్రం ధనుమాడింది. యుపిఎ హయాంలో రెండుసార్లు ప్రధానిగాపనిచేసిన మన్మోహన్‌సింగ్ రాజ్యసభ పదవీకాలం పూర్తి అయిన రోజుననే ఎన్డీయే ఈ శ్వేతపత్రం విడుదలచేయడం రాజకీయ కోణం నుంచే ఈ వ్యూహం అమలుచేసిందని కాంగ్రెస్ వర్గీయులు ఆరోపిస్తున్నారు. ప్రపంచస్థాయిలో ఆర్థిక వాతావరణం మెరుగు పడుతున్న తరుణంలో ఆర్థికవేత్తలు, ఆర్థికనిపుణులు ఎందరో ఉన్న తరుణంలో కూడా ఆర్థికవ్య వస్థను అస్తవ్యస్తం చేసారని శ్వేతపత్రంలో పొందుపరి చింది. శ్వేతపత్రం వివరాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. సంస్కరణలను ముందుకు తీసుకుపోవాల్సిందిపోయి యుపిఎ కేవలం ఆర్థిక వృద్ధి గణాంకాలతోనే సరిపెట్టిందన్నారు. యుపిఎ ప్రభుత్వంలో ఆర్థికలోటు పెరిగిందని, బయటి నుంచి ఎక్కువ రుణాలను సమీక రించిందని, పునరుత్పాదకతలేని రంగాలపై ఎక్కువ నిధులను వెచ్చించిందని, మౌలిక వనరులను నిర్లక్ష్యంచేసిందని అందువల్లనే అభివృద్ధి కుంటుపడిందని ఎన్డీయే ప్రభుత్వం ఆరోపించింది.

## విద్యార్థులకు పలకల పంపిణీ



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మండల పరిధిలోగల సంత వీధి పూల బంధ మద్దుల బంధ పాఠశాలల్లో 150 మంది విద్యార్థిని విద్యార్థులకు భాగ్యవతి సేవా సంఘం అధ్యక్షురాలు జర్రెల పంచాయతీ సర్పంచ్ బోర్జం భాగ్యవతి తన మేనల్లుడు పుట్టినరోజు సందర్భంగా ఆయా పాఠశాలలు 150 మంది విద్యార్థిని విద్యార్థులకు పలకలు గణిత పుస్తకాలు రిబ్బన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాగ్యవతి మాట్లాడుతూ తన మేనల్లుడు పుట్టినరోజు సందర్భంగా భాగ్యవతి సేవా సంఘం తరఫున మూడు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు తన సొంత నిధులు వెచ్చించి పలకలు గణిత పుస్తకాలు రిబ్బన్లు పంపిణీ చేశామన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చి మంచి విద్యాబుద్ధులు నేర్చుకోవాలని గతంలో కన్నా ఇప్పుడు పాఠశాలలు అభివృద్ధి జరుగుతుందని ఉపాధ్యాయులు బోధించే ప్రతి బోధ శ్రద్ధగా విని బాగా చదువుకొని ఉన్నతమైన స్థానంలో చేరాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం మద్దుల బంధ పాఠశాలలు భాగ్యవతి విద్యార్థులకు వేసిన ప్రశ్నలకు చక్కటి సమాధానం ఇవ్వడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ప్రశాంతి కృషి వలన మా విద్యార్థులకు చక్కటి విద్య అందుతుందని గ్రామస్తులు తెలిపారు. విద్యార్థులకు చక్కటి విద్య నేర్పిస్తున్న ప్రధానోపాధ్యాయులు ప్రశాంతికి సర్పంచ్ భాగ్యవతి అభినందించారు. చిన్నారులైనప్పటికీ భారతదేశంలో ఎన్ని రాష్ట్రాలు ఉన్నాయో ఎన్ని రాజధాని ఉన్నాయో చెప్పటంలో కాకుండాఅన్ని రకాల పద్యాలు చెప్పి దానికి భావాలు సైతం చెప్పటంతో ఆచార్యానికి గురయ్యారు. దీంతో సర్పంచ్ భాగ్యవతి విద్యార్థులకు ఇలాగే చక్కటి విద్య నేర్చుకోవాలని విద్యాబుద్ధులు చక్కగా నేర్పిస్తున్న ఉపాధ్యాయులను గౌరవించి ఇంకా బాగా నేర్చుకోవాలని పలు సూచనలు సలహాలు అందించారు. విద్యార్థులు చూడ కుండా పద్యాలు రాష్ట్రాల పేర్లు రాజధానులు పేర్లు చెప్పటంతో విద్యార్థులను అభినందించారు. గిరిజన పేద విద్యార్థులకు తన వంతు ఏదో చిన్న సహాయం చేయాలని ఆలోచనతో తన కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో ఇలా నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పలకలు రిబ్బన్లు అట్టలు స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిల్లో జలంధర్ ఉపాధ్యాయురాలు స్వప్న ఎంపీటీవీ విద్యా వాలంటరీ కే.బాలకృష్ణ భాషా విద్యా వాలంటరీ చిన్ని బాబు, భాగ్యవతి సేవా సంఘం సభ్యులు బోర్జం పూర్ణమ్మ, నాయకం సురేష్ బి పూర్ణరావు కాంతరు మోహన్ పాంగి అనందరావుతో పాటు రసూనాధ్ ఈశ్వర్ రావు విద్యా కమిటీ చైర్మన్ పాంగివెంకటరావు పండు వి రాజన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు అల్లూరి జిల్లా క్రీడాకారులు పయనం

పాడేరు, ఫిబ్రవరి8, ప్రభాతవార్త



సీతారామరాజు జిల్లా క్రీడాకారులు క్రీడాకారులు విశాఖపట్నంలో నిర్వహించ నున్న రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు గురువారం బయలుదేరి వెళ్లారు. ఇందులో భాగంగా క్రికెట్ పురుషులు, కబడ్డీ పురుషులు, మహిళలు, ఖోఖో, పురుషులు, మహిళలు, వాలీబాల్ పురుషులు, మహిళలు, బ్యాడ్మింటన్, పురుషులు, మహిళలు జిల్లా నుండి ఈ జట్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనదానికి వెళ్లారు. ఈ పోటీలు ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు విశాఖలో జరగ నున్నాయని అల్లూరి సీతారామరాజు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎ.జగన్మోహన రావు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడానికి వెళుతున్న క్రీడాకారులను జిల్లాకలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టరు, డివెల్‌డిఓ అధికారి, ఎస్‌జిఎఫ్‌ఐ సెక్రెటరీ తదితరులు అభినందనలు తెలిపారు.

## బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీ నే..!

### బుగ్గన బడ్జెట్ అంచనాలు కొండంత ఖర్చులు పిసరంత, బడ్జెట్ వల్ల రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదు : మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి8,ప్రభాతవార్త



ఆర్థిక మంత్రి బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీగా ఉందని, బడ్జెట్ అంచనాలు కొండంత ఖర్చులు పిసరంత, బడ్జెట్ వల్ల రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదనీమాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీనే..! బుగ్గన బడ్జెట్ అంచనాలు కొండంత ఖర్చులు పిసరంత, బడ్జెట్ వల్ల రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదు అని రూ.13వేల కోట్ల రెవెన్యూ లోటును రూ.44వేల కోట్లకు, రూ.35వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదే.. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్‌లో కొత్త అంశాలు ఏమీ లేవు ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58 లక్షల కోట్లు మద్యం బాండ్లు - రూ. 16,000 కోట్లు. కార్పొరేషన్ హామీలు రూ. 1,10,603 కోట్లు కార్పొరేషన్ తనఖాలు రూ. 94,928 కోట్లు డిస్కమ్ బకాయిలు - రూ.27,284 కోట్లు కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు -95,400 కోట్లు వైఎస్సార్‌సిపి హయాంలో రెట్టింపు అయిన ఏపీ అప్పులు 2019లో టీడీపీ తీసుకున్న దానికంటే 4 రెట్ల అప్పు అప్పుల ఆంధ్రప్రదేశ్ గా ఏపీని మార్చిన జగన్ అండ్ కో వైసీపీ హయాంలో తీసుకొచ్చిన ప్రతీ స్కీము ఓ స్కామ్‌గా మారింది వైసీపీ హయాంలో ధరల పెంపు పన్నుల భారం రిజిస్ట్రేషన్ ఛార్జీలు భారీగా పెంచిన జగన్ సర్కార్ విద్యుత్ ఛార్జీల వడ్డనలో ఎక్కడా రాజీపడని వైసీపీ సర్కార్ వైసీపీ ఇప్పటి వరకు 7 సార్లు పెంచింది. సర్ చార్జీల పేరుతో మరింతగా వడ్డింపు విద్యార్థులకు ఇచ్చే ట్యాబుల్లో రూ.వెయ్యి కోట్ల అవినీతి నాడు నేడు పేరుతో స్కూల్స్‌కు రంగులు వేసి రూ.3 వేల కోట్ల అవినీతి జగన్ అన్న విద్యా దీవెనలో 7 లక్షల మంది విద్యార్థులకు కోత విధింపు మద్యం మీద వచ్చే డబ్బుతో జగన్ ప్రభుత్వం నడుస్తోంది నాసిరకం మద్యంతో 30 వేల మందిని పొట్టన పెట్టుకున్న జగన్ సర్కార్ ఆరోగ్య శ్రీ కి బడ్జెట్‌లో నిధులు అంతంత మాత్రమే తల్లి బిడ్డా ఎక్స్‌ప్రెస్ రద్దు చేసిన సైకో సర్కార్ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దు 35 లక్షల పొదుపు గ్రూపులకు బడ్జెట్ లో మొండిచేయి రైతు భరోసా ద్వారా లబ్ధిదారుల సంఖ్య తగ్గింపు సున్నా వడ్డీ పంట రుణాలను 5 లక్షల నుంచి 3 లక్షలకు కుదింపు ఆక్వా రంగాన్ని అథోపాతాళానికి తొక్కిన బుగ్గన, యూనిట్ విద్యుత్‌పై రూ.2 వడ్డన ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం పేరుతో బడా కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన జగన్ జీఓ నెం. 217 ద్వారా మత్స్యకారుల కడుపు కొట్టిన జగన్ నేతన్ననేస్తం పేరుతో నేతన్నల బతుకుల్లో నిప్పులు నూలు, రంగులు, సబ్సిడీలు రద్దు పేరుకే బీసీ సంక్షేమం, సబ్ ప్లాన్ నిధులు రూ.75 వేల కోట్ల దారి మళ్లింపు, 30 పథకాలు రద్దు అని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్‌తో పాటు స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు వెంకట రమణ రాజు దారెల సర్పంచ్ పాండు రంగ స్వామి అంటిజా సర్పంచ్ సత్యనారాయణ క్లస్టర్ ఇంచార్జీలు త్రినాథ్ మురళి యూనిట్ ఇంచార్జీలు మహేశ్వరి ఐటీడీపీ కన్వీనర్ సాగర్ తదితరులు ఉన్నారు.

## 9న ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

పాడేరు,ఫిబ్రవరి8,ప్రభాతవార్త

ఈ నెల తొమ్మిదవ తేదీన పాడేరు సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నట్లు పాడేరు డివిజన్ సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి తెలిపారు. జాతీయ రహదారి 516-ఈ నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి కోసం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. తొమ్మిదవ తేదీ శుక్రవారం పాడేరు మండలం తుంపాడ గ్రామంలో ఉదయం 11గం.కు జరిగే ఈ సదస్సుకు ఆర్థిక అక్షరాస్యత గూర్చి తెలుసుకోవాలన్న ఆసక్తి ఉన్న వారందరూ హాజరు కావాలని ధాత్రిరెడ్డి కోరారు.

## ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం 8న


పీఎం పాలెం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



అల్యూమిని ఆఫ్ సేఫ్టీ అసోసియేషన్ విశాఖపట్నంలోని ప్రభుత్వ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్‌లోని ఓల్డ్ స్టూడెంట్స్ ఆఫ్ సేఫ్టీ కోర్సులచే ఏర్పాటు చేయబడింది. ఈ మొదటి ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం 8న జిఐసిఈ విశాఖపట్నంలో జరుగుతుంది. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ప్రొఫెసర్ పి.జె.రావు మాట్లాడుతూ అసోసియేషన్ ఆవశ్యకతను వివరిస్తూ, పరిశ్రమల విద్యార్థులు, ఉద్యోగుల్లో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు సభ్యులందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ, చెమ్డోసా అధ్యక్షుడు ఎ.వరహాలు, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా.బి.వి.లక్ష్మణరావు, ఇతర విభాగాధిపతి, కమిటీ సభ్యులు కె.శ్రీను, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఇప్పుడు సెంట్రల్ బోర్డ్ కమిటీ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ బోర్డ్, ఢిల్లీ సభ్యునిగా ఉన్న ప్రొ.పి.జె.రావు, అతని విలువైన సేవకు సభ్యులచే సన్మానించబడ్డారు.

## సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ యంగ్ సిటిజన్స్ అనే అంశంపై రెండు రోజుల పాటు వర్క్ షాప్

మాధవధార, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో 8న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్ వారి అధ్వర్యంలో ఆదిత్య బిర్లా వారి సౌజన్యంతో ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ యంగ్ సిటిజన్స్ అనే అంశంపై డిగ్రీ విద్యార్థులకు రెండు రోజులు అనగా 2024 ఫిబ్రవరి 7, 8వ తారీఖులలో వర్క్ షాప్‌ను నిర్వహించటం జరిగింది. ఈ వర్క్ షాప్‌కు రిసోర్స్ పర్సన్‌గా శ్రీను మాడెం విచ్చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఎలా మన దగ్గర వున్న డబ్బును పెట్టుబడి పెడితే ప్రయోజనం వుంటుందో వివరించారు. మన డబ్బుకు సెక్యూరిటీ వుంటు తక్కువ టైమ్‌లో కూడా లాభం ఎలా పొందాలి, దీర్ఘ కాలం అయితే ఎటువంటి ప్రయోజనం కలుగుతుంది. పెట్టుబడులు స్టాక్స్‌లో గానీ మ్యూట్యువల్ ఫండ్స్‌లో గాని ఎలా పెట్టుబడి పెట్టాలి అన్నిటికన్నా ఎందులో ఎక్కువ లాభం పొందవచ్చు, స్టాక్ మార్కెట్స్ గురించిన విషయాలను చాలా వివరంగా చెప్పారు. తరువాత విద్యార్థులకు ఎగ్జామ్ పెట్టి సర్టిఫికేట్స్‌ను కూడా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయిదేవమణి, కామర్స్ విభాగం అధ్యాపకులు కెప్టెన్ ఎం.సత్య వేణి, ఆర్.శ్రీనివాస రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతపల్లి మండలంలో బాబుకి ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

### తెలుగుదేశం పార్టీ అధినేత బాబుతో మాత్రమే ఏజెన్సీ ప్రాంతా అభివృద్ధి సాధ్యం : విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు, తెదేపా మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి



చింతపల్లి/గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తోనే గిరిజన ప్రాంత అభివృద్ధి సాధ్యమని విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు అన్నారు. గురువారం చింతపల్లి మండలంలో కొమ్మంగి, ఎర్ర బొమ్మలు, లంబసింగి, తాజంగి పంచాయితీలో బాబుకు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి మత్స్యరాస మణి కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని వైసిపి 5సం.ల పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదని గిరిజన సబ్ ప్లాన్ నిధులు ఖర్చు పెట్టకుండా ఐటీడీఏ పాలకవర్గం సమావేశం జరపకుండా గిరిజనులకు అణగదొక్కుతున్నారని అన్నారు. తాను మంత్రిగా పనిచేసినప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి అహర్నిశలు గిరిజనుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తామన్నారు. మారుమూల ప్రాంతాలలో గిరిజన విద్యార్థుల చదువులకు తీవ్ర ఆటంకం ఎదురవుతుందని గతంలో ప్రతి గ్రామంలో ఉపాధ్యాయులను నియమించామని ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో అది కనిపించడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో కోటి దీపాల సంక్షేమంలో భాగంగా 2800 గ్రామాలకు సింగిల్ విద్యుత్ ఇవ్వడమైందన్నారు. గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో 9 ఐటిడీఏలు ఏర్పాటు చేసిన ఘనత తెదేపా ప్రభుత్వానిదన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత యువతకు భవిష్యత్తు లేకుండా పోయిందని ఆంధ్ర రాష్ట్రంలో ఎవరిని అడిగిన రాజధాని ఏదో చెప్పలేని పరిస్థితిలో రాష్ట్ర పరిస్థితి దిగజార్చిన ఏకైక ముఖ్యమంత్రిగా చరిత్రలో జగన్మోహన్ రెడ్డి నిలిచిపోతారని ఎద్దేవా చేశారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధినేత ప్రజల సంక్షేమం కోరే మహానేత నారా చంద్రబాబు నాయుడుని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా మూకుమ్మడిగా కృషి చేయాలని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో తెదేవ పార్టీ సీనియర్ నాయకులు ఎంపిటిసి బేరా సత్యనారాయణ, చల్లంగి సురేష్, ముర్ల రాంబాబు, శ్యాంసుందర్, మూర్తి, లక్ష్మణ్, పడాల్, పార్వతమ్మ జనసేన నాయకులు బేరా ఈశ్వరమ్మ, పరంజ్యోతి, పాడేరు మాజీ సర్పంచ్ వినోద్, నాలుగు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున యువతీ యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన



పీఎం పాలెం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

విశాఖపట్నం రూరల్, పి.ఎం.పాలెంలోని లిటిల్ స్టెప్స్ స్కూల్ నందు నేడు విజ్ఞాన శాస్త్రప్రదర్శన అత్యంత నూతనంగా ఆసక్తికరంగా నిర్వహించబడింది. వివిధ రకాల ప్రాజక్టులను తయారీతో వివరించిన తీరు చిన్నారుల ప్రతిభా పాఠవాలు, వారి తల్లిదండ్రులను, సందర్శకులను ఆచ్చర్య చకితులను చేశాయి. పిల్లలకు తర్ఫీదు నిచ్చిన పాఠశాల కరెస్పాండంట్ జగదీష్ వర్మ, ప్రిన్సిపాల్ శైలజ, వీణా, ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు.

## రంపచోడవరం ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




రంపచోడవరం, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త

ఆసుపత్రికి వచ్చిన రోగులందర్నీ వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధిత వ్యాధులకు మందులు అందజేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం రంప చోడవరం ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వారితోపాటు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ముందుగా ఈ ఆస్పత్రికి వచ్చిన రోగులకు ఏ వైద్య సేవలు అందించుచున్నది, ప్రతిరోజు సుమారు ఎంతమంది రోగులు వచ్చుచున్నది అదేవిధంగా ప్రస్తుతం ఈ ఆసుపత్రిలో ఎంత మంది రోగులో ఉన్నది తదితర వివరాలు జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఈ ఆసుపత్రికి కావలసిన మందులు ఎప్పటికప్పుడు రిక్వైర్మెంట్ సమర్పించి మందులు అందుబాటులో పెట్టాలని ఆయన అన్నారు, ఎవరికైనా జ్వరాలు ఉన్న యెడల వెంటనే రక్త పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ ఆస్పత్రికి సంబంధించిన రికార్డులు పరిశీలించి ఈ ఆస్పత్రిలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది ఆయన ఆరా తీశారు. ఈ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనముగా నిర్మించిన తల్లి బిడ్డ ఆస్పత్రికి ఆసుపత్రిలో అన్ని రూములు ఏ విధంగా ఉన్నవి ఆయన పరిశీలించడం జరిగింది. ఈ ఆస్పత్రిలో ఏఏ పరికరాలు ఉన్నవి ఆయన ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వారి వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.లక్ష్మి, ఏడిఎం అండ్‌హెచ్‌ఓ జి.ప్రకాశం, ఎంపీడీవో హరికృష్ణ, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్య సమస్యలపై అవగహన కలిగి ఉండాలి..

మాధవధార, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



మహిళలు ఆరోగ్య సమస్యలపై పూర్తి స్థాయిలో అవగహన కలిగి ఉండాలని కుశల్ మిత్రా ప్రాజెక్ట్ కమ్యూనిటీ కో-ఆర్డినేట్ ఎం.వరలక్ష్మీ అన్నారు. ఈమేరకు వసవ్య మహిలా మండల్ ఆధ్వర్యంలో విప్రో కేర్ సహకారంతో కుశల్ మిత్రా కార్యక్రమంలో బాగంగా గురువారం జీవీఎంసీ 51వ వార్డు పరిధి గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణి, బాలింత మహిళలకు ఆరోగ్య సమస్యలపై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగహన కల్పించారు. గర్భిణీలు నిత్యం వైద్య పరీక్షలు చేయించుకోవాలని బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవడంతో పాటుగా తమ చిన్నారులకు ఆరు నెలల వరకు తప్పకుండ తల్లి పాలు అందించాలన్నారు. అలాగే కౌమర దశ నుండి మోనోపాజ్ వరకు మహిళలు వ్యక్తిగత శుభ్రత పాటించడంతోపాటుగా పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మౌలా బీబీ తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక కన్యా శ్రీ కన్య థియేటర్ వద్ద వైసీపీ నాయకుల సందడి

గాజువాక, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త




యాత్ర-2 చలన చిత్రం గురువారం విడుదల కావడంతో గాజువాక కన్యా శ్రీ కన్య థియేటర్ వద్ద వైసీపీ నాయకుల సందడి నెలకొంది. ఈ చలనచిత్రాన్ని తిలకించేందుకు వచ్చిన మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్యతో పాటు నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జీవిత చరిత్ర ఈ చిత్రంలో ఎంతో చక్కగా తీర్చిదిద్ది నిర్మించిన ఈ చిత్రం ప్రజల ఆదరాభిమానాలు పొందుతుందని ఎన్నో దుష్ట శక్తులను ఎదుర్కొని పాదయాత్ర చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆధ అభిమానాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పొందుతున్నారని ఈ సినిమా విడుదలైన మొదటి రోజే సూపర్‌హిట్ అయిందని ఆయన పేర్కొంటూ పలువురు వైకాపా నాయకులు కలిసి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా శ్రేణులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.


## సాఫ్ట్ వేర్ ఉద్యోగి హత్య కేసులో నిందితుడు అరెస్టు

నర్సీపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



సాఫ్ట్ వేర్ ఉద్యోగిపై విష ప్రయోగం చేసి చావుకు కారణమైన ప్రియుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సిఐ కాంతికుమార్ తెలిపారు. ఆరేళ్లుగా ప్రేమిస్తున్న రుత్తల రత్నమాధురిని నాతవరం మండలం వెన్నలపాలెంకు చెందిన వాసురెడ్డి శేఖర్ బయటకు తీసుకువెళ్లి విషం ఇవ్వడంతో వారం రోజులు మృత్యువుతో పోరాడి బాధితురాలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మృతురాలు తల్లి అమ్మాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శేఖర్ పోలీసులు కేసు చేశారు. బుధవారం శేఖర్ పెద్దలను తీసుకొచ్చి లొంగిపోవడంతో అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు.

## నిర్వాశితులకు ప్యాకేజీ, పరిహారం చెల్లించే వరకు పనులు ప్రారంభించవద్దు



నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ నిర్వాసితులకు పూర్తి స్థాయిలో ప్యాకేజీ, పరిహారం చెల్లించే వరకు ఎటువంటి శంకుస్థాపనలు, నిర్మాణం పనులు చేపట్టవద్దని కోరుతూ ఈ రోజు నక్కపల్లి మండలం బుచ్చి రాజు పేట గ్రామంలో నిర్వాశిత గ్రామాలు నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ గ్రామంలోని భూములు కోల్పోయిన నిర్వాశితులైన రైతులకు, కూలీలకు, దళితులకు, చేతి వృత్తిదారులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ ఇవ్వాలని, సాగు భూములకు, చెట్లుకు, నివాసాలకు పూర్తి పరిహారం, పునరావాసం కల్పించే వరకు ఏ విధమైన శంఖుస్థాపనలు, నిర్మాణాలు చేపట్టవద్దని కోరారు. ఏపిఐఐసి అధికారులు సమస్యలు పరిష్కారం చూపకుండా గ్రామాల్లో విభజించి పాలించు పద్ధతులలో గొడవలు సృష్టిస్తున్నారని దీనిపై ఏపిఐఐసి రాష్ట్ర కమీషనర్‌కి అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదులు చేస్తామని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి గ్రామాలు వారీగా గ్రామ సభలు నిర్వహించి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు కె.వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, బుచ్చిరాజుపేట సర్పంచ్ కాళ్ళ శ్రీను, అమలాపురం గ్రామ సర్పంచ్ పెదపూడి శంకర్రావు, ఉపసర్పంచ్‌లు జీ.తిరుపతిరావు, కొండలరావు, నాయకులు ఆర్.గోవిందరావు, బాబ్జీ, ఎస్.అప్పలరాజు, వి.శివ, పి.సత్తిబాబు, చంద్రరావు, ఎస్.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే సార్వత్రిక ఎన్నికలకు అధికారులకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్



రంపచోడవరం, ఫిబ్రవరి 8, ప్రభతావార్త

త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలు, వివి పేడ్లపై అవగాహన శిక్షణ పూర్తిస్థాయిలో నేర్చుకుని పోలింగ్ బూత్ లకు సంబంధించిన, పిఓలకు, ఎపీఓలకు అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లను శిక్షణ ఇవ్వాలని జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లలను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించడం జరిగింది. గురువారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్ల నుండి అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్ల ఈవీఎంలు, వివి ప్యాడ్ అవగాహన శిక్షణ కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో పాటు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్, చింతూరు ఐటీడిఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య హాజరైనారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లు, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల సరళి పై 66 పేజీలతో ఒక హ్యాండ్ బుక్ రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికలు జరుగు రోజున ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గంలో 399 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎక్కడికక్కడ అబ్జర్వర్లను నియమించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సెక్టర్ల అధికారులకు ఎన్నికలకు సంబంధించిన సరళిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. మాక్ పోల్ గురించి కలెక్టర్ వివరించడం జరిగింది. ఎన్నికల నిబంధన ప్రకారం హ్యాండ్ బుక్‌లో అన్ని వివరాలు పొందుపరచడం జరిగిందని ఆయన తెలిపారు. ఫారం 17లో ఏ విధంగా ఎన్నికల నిర్వహించాలో వివరముగా అన్ని హ్యాండ్ బుక్కులో తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికలకు ముందు రోజు ఎన్నికలకు సంబంధించిన మెటీరియల్ సంబంధిత ప్రొసీడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులకు ఎన్నికలకు సంబంధించిన సిబ్బందికి అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అన్ని పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన అధికారులు ఎన్నికలకు సంబంధించిన మెటీరియల్‌లను క్షుణ్ణంగా పరిశీలించి ఎన్నికల నిర్వహించాలని ఆయన అన్నారు. 6 లేక 7 పోలింగ్ స్టేషన్లకు ఒక సెక్టార్ అధికారిని నిర్మించడం జరిగిందని ఆయన తెలిపారు. పార్లమెంటుకు, అసెంబ్లీకి వేరువేరుగా ఈవీఎంలు వివి ప్యాడ్‌లు ఉంటాయని ఆయన తెలిపారు. ఓటు హక్కు కలిగిన వికలాంగులకు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా కొంతమేర వెసులుబాటు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా జెడ్ ప్లస్ కేటగిరి అభ్యర్థులకు ఒకరికి మాత్రమే పోలింగ్ బూత్‌లోకి అనుమతించవచ్చని ఆయన తెలిపారు. ఎన్నికల్లో నియమించిన మైక్రో అబ్జర్వర్లను కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఒక్కొక్క అభ్యర్థికి సంబంధించిన ఒక పార్టీ ఏజెంట్‌కు మాత్రమే పోలింగ్ బూత్లలో అనుమతి ఉంటుందని ఆయన తెలిపారు, పోలింగ్ బూతులలోనికి ఎవరికి ఫోన్లు అనుమతి ఉండదని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్‌కు 200 మీటర్ల దూరంలోపు ఎవరు ఉండరాదని ఆయన తెలిపారు. ఎన్నికలు జరిగే రోజున ఎప్పటికప్పుడు పోలింగ్ ఏ విధంగా జరుగుచున్నది ఎంత శాతం జరిగినది సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఆయన అన్నారు. ఎన్నికల పోలింగ్‌కు ముందు అన్ని పూర్తిస్థాయిలో పరిశీలించుకోవాలని అదేవిధంగా ఈవీఎంలు పనిచేయని ఎడల వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఆయన అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ప్రతిరోజు ఎంత ఖర్చు పెట్టు చున్నది ప్రతిరోజు ఖర్చుకు సంబంధించిన వివరాలు తెలియజేసే విధంగా ఎక్కడికక్కడ అధికారులను నియమించడం జరుగుతుందని ఆయన తెలిపారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లు వివి రమణ, చెల్లయ్య, సువర్ణ, ఫణి, పి.ఎస్.కుమార్, డిప్యూటీ తహశీల్దారులు ఎన్.వివి సత్యనారాయణ, సుబ్బారావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం.విగ్నేష్, సీనియర్ అసిస్టెంట్లు డి.ఇందిరా బాయ్, టీ. లక్ష్మణ్ అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలగా నాతవరం హైస్కూల్ అప్ గ్రేడ్



నర్సీపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

నర్సీపట్నం నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌ను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈ ఉత్తర్వుల కాపీని విడుదల చేశారు. ఈ పాఠశాలను కళాశాలగా అప్ గ్రేడ్ చేయడంపై ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు.

## పది విద్యార్థులకు రాత్రి వేళ అదనపు తరగతులు నిర్వహణ

నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



రానున్న పదవతరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధన కోసం స్థానిక మండలంలోని పెదబోదుగల్లం హైస్కూలులో ఉపాధ్యాయులు రాత్రివేళలో కూడా అదనపు తరగతును నిర్వహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్.సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అం దరూ స్వచ్ఛందంగా తరగతులను నిర్వహిస్తున్నారు. రాత్రి ఎనిమిది గంటలవరకూ నిర్వహించే ఈ కార్యక్రమంలో మధ్యలో దాతలందరిచేతా, ఉపాధ్యాయులు ఆర్థిక సహకారంతో అల్పాహారం కూడా అందిస్తున్నారు. విద్యార్థులను స్థాయికి అనుగుణంగా గుర్తించి వ్యక్తిగత శ్రద్ధ చూపిస్తున్నారు. ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేస్తున్నారు. పరీక్షలలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకు సాత్విక ఆహారం తీసుకోవాలని అన్నారు ఈ తరగతులను పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, ఫల్గుణరావు, రమేష్‌బాబు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, చిన్నారావు, శ్రీదేవి నిర్వహిస్తున్నారు.


## పెద్దల సభకు ఎమ్మెల్యే గొల్ల బాబురావు...

### జగనన్న అభినందనలు... జీవితంలో మర్చిపోలేను : ఎమ్మెల్యే గొల్ల బాబురావు

నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

ఒక గ్రామీణ ప్రాంతంలో పేద కుటుంబంలో పుట్టిన ఆయన భారత దేశంలో అత్యంత పెద్దల సభగా కొలవబడుతున్న రాజ్యసభకు నామినేటెడ్ కావడం పాయకరావుపేట నియోజకవర్గంలో వైకాపా కార్యకర్తలు, అభిమానులు సంతోషంలో మునిగిపోయారు. పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావును పెద్దల సభకు పంపుతున్నట్లు నేరుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గురువారం అసెంబ్లీ ప్రాంగణంలో ప్రకటించడంతో బాబురావు ఆనందానికి హద్దులు లేవు..! ఈరోజు నా జీవితంలో మరిచిపోలేని జీవితం అని బాబురావు సంతోషం వ్యక్తం చేస్తూ ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా సీటు అసెంబ్లీకి పంపితే ఈనాడు నమ్ముకున్న జగనన్న నేరుగా పెద్దల సభకే పంపడం ఊహించలేనిదని సంతోషం మిత్రులతో పంచుకున్నారు. 1954లో పశ్చిమగోదావరి జిల్లా కొప్పలీలో పుట్టిన ఆయన ఎంఏ, ఎల్.ఎల్.బి చదివి పంచాయితీరాజ్ శాఖలో వివిధ వాదాల్లో పనిచేయడమే కాకుండా విశాఖ జిల్లాలో 11సం.లు పాటు జిల్లా అధికారిగా పనిచేశారు. క్రమేపి గ్రూపు వన్ ఆఫీసర్ స్థాయికి ఎదిగిన రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్‌గా ఉంటున్న సమయంలో బాబురావు లను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తించి అసెంబ్లీకి పంపారు. 2009, 2012, 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పాయకరావుపేట నియోజకవర్గం నుంచి ఎన్నికవ్వడం రాజశేఖర్ రెడ్డి మరణం అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెట్టిన పార్టీలో ఎమ్మెల్యే పదవి రాజీనామా చేసి వెళ్లడం ఇటువంటి త్యాగాలని ఈనాటి పెద్దల సభకు బాబురావు నడిపించే జగనన్న ప్రభుత్వంలో సీనియర్‌గా ఉన్న ఆయనకు మంత్రిపదవి వస్తాదని ఆశతో ఎదురు చూసిన విషయాలు తెలిసినవే..! కొన్ని పరిస్థితులు రీత్యా అవకాశం రాకపో యినా ఈనాడు శభాష్ బాబురావు అన్న అంటూ నమ్ముకున్నందుకు తనకు తాను తగ్గించుకున్నందుకు పెద్దల సభకు నేరుగా వెళ్లడం ఆయనకు కలిసి వచ్చిందే కాదు పాయకరావుపేట నియోజకవర్గానికి ఊహించిని పరిణామని పలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే గొల్ల బాబురావు కృతజ్ఞతలు తెలిపారు. బాబురావుని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బాబురావు అన్న ఎప్పటికీ నీకు అండగా ఉంటానని చెప్పి అభినందించారు. బాబురావు రాజ్యసభ పంపిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడంతో పాయకరావుపేట నియోజకవర్గంలో అభిమానులు, పార్టీ నాయకులు ఆనందంలో మునిగిపోయారు.

## మా గంగమ్మ తల్లిని కలుషితం చేయవద్దు



### కాలుష్య కంపెనీలకు మేము వ్యతిరేకం : సొసైటి అధ్యక్షులు కోదండరావు

నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మా గంగమ్మ తల్లి నమ్ముకుని మా కడుపులు పోషించుకుంటున్న పోషించుకుంటున్న సముద్రాన్ని కలుషితం చేయవద్దని కాలుష్య కంపెనీలకు మేము వ్యతిరేకమని రాజయ్యపేట మత్స్యకార సొసైటి అధ్యక్షులు పిక్కి కోదండరావు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. సముద్రాన్ని నమ్ముకున్న మాకు ప్రభుత్వాలే మేము బ్రతకటానికి వేట చేసుకోవడానికి లైసెన్సు ఇచ్చియాని, ఇప్పుడు ఈ ప్రభుత్వాలు మత్స్యకారుల కడుపు కాలుష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు భూ పట్టాలుఇచ్చిన ప్రభుత్వాలు వారి భూములకు పరిహారం చెల్లించి వారికి న్యాయం చేస్తున్న, ఈ ప్రభుత్వాలు మా మత్స్యకారులకు లైసెన్సులు ఇచ్చిన మాకు అన్యాయం చేస్తు న్నాయని అన్నారు. సముద్రం కాలుష్యంతో మా జీవన వృత్తి దెబ్బ తింటుందని, మా మత్స్యకారులకు న్యాయం చేసే విధంగా పరిహారం చెల్లించాలని అన్నారు. కాలుష్య పరిశ్రమలు బల్క్ డ్రగ్స్‌వంటి కంపెనీలు రావటం చేత తీవ్రనష్టం కలుగుతుందన్నారు. ఇప్పటికే ఉన్న కంపెనీల వల్ల మత్స్య కారులకు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కాలుష్య పరిశ్రమలకు మేము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. బల్క్ డ్రగ్‌సెంటర్ శంకుస్థాపనను మా ప్రాణాలుపణంగా పెట్టైనా అడ్డుకుంటామని హెచ్చరించారు.

## బల్క్ డ్రగ్స్ సెంటర్ శంకుస్థాపన అడ్డుకుందాం...

నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

బల్క్ డ్రగ్ సెంటర్ విషయమై ప్రభుత్వం ఏపీఐఐసీ అధికారులు చేస్తున్న ప్రయత్నాలను త్రిప్పి కొట్టాలని మత్స్యకార నాయకులు నాయకులు కొట్టాలని ఓసిపిల్లి శివ తెలిపారు. శుక్రవారం ఏపీఐఐసీ అధికారులు చందనాడ పంచాయితీ పరిధిలో శంకుస్థాపన చేస్తారని తెలిసింది దాన్ని దృష్టిలో ఉంచుకొని బుచ్చురాజు పేట, డిఎల్‌పురం బోయపాడు, రాజయ్యపేట, అమలాపురం, చందనాడ పాటిమీద మూలపార్ర గ్రామాల ప్రజలు అడ్డుకునేందుకు సిద్ధం కావాలని కోరారు. రైతుల భూములకు సక్రమైన పరిహారం నేటికీ మంజూరు చేయలేదని సాగు భూములకు పరిహారం అందలేదని ఇటువంటి పరిస్థితులు ఉంటుండగా ఏ విధంగా శంకుస్థాపన చేస్తారని దాన్ని మనందరం కలిసి నిలదీయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం 9గం.కు బోయపాడు రోడ్‌కి అందరూ చేరుకోవాలని పిలుపునిచ్చారు.

# కైనెటిక్ గ్రీన్ నుంచి ఇ-లూనా ఆవిష్కరణ

అల్లిపురం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో అగ్రగామిగా ఉన్న కైనెటిక్ గ్రీన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎదురుచూస్తున్న ఈ-లూనా ఆధునాతన సాంకేతికత ఫీచర్లతో కూడిన స్టైలిస్ మల్టీ యుటిలిటీ ఎలక్ట్రిక్ టూ వీలర్‌ను ఈరోజు ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో ప్రవేశపెట్టింది న్యూఢిల్లీ ఐకానిక్ లూనా యొక్క ఈ సరికొత్త ఎలక్ట్రిక్ వెర్షన్ ను కే ంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి డాక్టర హనీఫ్ ఖురేషీతో కలిసి ఆవిష్కరించారు. కైనెటిక్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ అరుణ్ ఫిరోడియో కైనెటిక్ గ్రీన్ వ్యవస్థాపకులు సులజ్జా ఫిరోడియా మోత్వాని పాల్గొన్నారు. ఇ-లూనా ఎలక్ట్రిక్ వెహికల మార్కెట్‌లో అసమానమైన బహుముఖ ప్రజుతో ప్రత్యేకమైన ఆఫర్ గా నిలుస్తుంది ఇది వ్యక్తిగత రాకపోకలు, చిన్న వ్యాపారాల కోసం వివిధ అప్లికేషన్‌లను అందించడానికి రూపొందించబడినందున ఇది ఆవిష్కరణను సూచిస్తుంది. దాని ఆధునతాన ఎలక్ట్రిక్ టెక్నాలజీ వినూత్న ఫీచర్లు పర్యావరణ అనుకూలమైన అత్యంత సమకాలీన రైడింగ్ అనుభవానికి దోహదం చేస్తాయి.

# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఏపీలో సమగ్ర సైబర్ ఫ్రాడ్ అవేర్‌నెస్ వర్క్‌షాప్‌లను నిర్వహణ



విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర సైబర్ ఫ్రాడ్ అవేర్‌నెస్ వర్క్‌షాప్‌లను నిర్వహిస్తోంది. డిజిటల్ బ్యాకింగ్ భద్రతకు సంబంధించిన కీలకమైన అంశాలపై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ సెషన్‌లు ఉద్దేశించబడ్డాయి. ఏపీ ఫిభ్రవరి 8, 2024 డిజిటల్ బ్యాంకింగ్ అవగాహన డ్రైవ్‌లో భాగంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, సురక్షితమైన డిజిటల్ బ్యాకింగ్ పద్ధతులపై అవసరమైన నైపుణ్యాలు,పరిజ్ఞానం తో సన్నద్ధం చేయడానికి వర్క్‌షాప్ నిర్వహించింది. విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, రాజమండ్రి, గుంటూరులోని పాఠశాలలు మరియు కళాశాలలో మోసాలపై అవగాహన నిర్వహించింది. వర్క్‌షాప్ సంబంధిత అంశాల శ్రేణిని కవర్ చేసింది డిజిటల్ భద్రతపై అవగాహనను నిర్ధారిస్తుంది. సైబర్ ఫ్రాడ్ అవేర్‌నెస్ విషింగ్ ఫిషింగ్ స్మిషింగ్, రిమోట్ డివైజ్ యాక్సెస్, సిమ్ స్వాప్ యుపిఐ మోసాలు వంటి సాధారణ సైబర్ బెదిరింపులను వివరిస్తూ విరణాత్మక చర్చలు జరిగాయి. దీని గురించి హచ్‌డిఫ్‌సి బ్యాంక్ క్రెడిట్ ఇంటెలిజెన్స్ అండ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట యనీష్ అగర్వాల్ మాట్లాడుతూ రోజు యువ తరం డిజిటల్ ఫ్లాట్‌పారహాలపై ఎక్కువ లావాదేవీలు జరుపుతోందన్నారు. వారి ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ఉండేందుకు వారు అనుసరించాల్సిన సురక్షిత బ్యాంకింగ పద్ధతలు పౌరులు గోప్యమైన డేటాను ఎవరితోనూ షేర్ చేయకూడదు లేదా ధృవీకరించని లింక్‌లపై క్లిక్ చేయకూడదు ఈ సెషన్ యొక్క లక్ష్యం చాలా చిన్న వయస్సులోనే పాల్గొనే వారిలో సురక్షితమైన బ్యాంకింగ్ పద్ధతులను పెంపొందించడం జరిగాలి అని, డిజిటల్‌గా లావాదేవీలు జరగుతున్నప్పుడు చాలా జాగ్రత్త గా వుండాలని అన్నారు. కస్టమర్‌లు జాగ్రత్తగా సురక్షితమైన బ్యాంకింగ్ అలవాట్లను అలవర్చుకోవాలని, వారి రహస్య బ్యాంకింగ్ సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోకుండా ఉండాని బ్యాంక్ ప్రోత్సహిస్తుంది. ఒకవేళ కస్టమర్ మోసాలకు గురైతే వారు వెంటనే సంబంధిత శాఖను సంప్రదించి 1930కి కాల్ చేయాలని పోర్టల్ ద్వారా హెల్ప్‌లైన్ నంబర్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ గురించి దయచేసి ఇక్కడ క్లిక్ చేయాలని డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.హెచ్‌డిఎఫ్‌సి.బ్యాంక్.కమ్ సంప్రదించాలని కోరారు.

# వెంకటాచలం హెచ్‌ని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించిన టాటా ఏఐఏ

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

భారదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న జీవిత భీమా కంపెనీలలో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఐఆర్‌డిఏఐ నుంచి రెగ్యులేటరీ ఆమోదానికి లోబడి కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వెంటాచలం హెచ్‌ని నియమించినట్లు వెల్లడించింది. ప్రస్తుత చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ తహిల్యాని నుంచి వెంకటాచలం హెచ్ ఈ బాధ్యతలు స్వీకరించారు. టాటా గ్రూప్‌లో మరొక పాత్రకు నవీన్ మారటం తోపాటు టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నాన్ ఎగ్జిక్యూటివ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. అందరూ అభిమానంగా వెంకీ అని పిలిచే వెంకటాచలం కి లైఫ్ ఇన్సూరెన్స్ అసెట్ మేనేజ్‌మెంట్ ,కస్టోడియల్ సర్వీసెస్‌లో 27సంవత్సరాల అనుభవం ఉంది. సేల్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్ స్ట్రాటజీ, బిజినెస్ అండ్ ప్రాసెస్ డెవలప్‌మెంట్ ,కీ అకౌంట్ మేనేజ్‌మెంట్ లో నైపుణ్యం కలిగి ఉన్నారు. ఆయన ఈ బాధ్యతలు చేపట్టక మునుపు ప్రెసిడెంట్ ,చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్‌గా ఉన్నారు. మార్కెటింగ్ స్ట్రాటజీ, అనలిటిక్స్ డైరెక్ట డిజిటల్ బిజినెస్ వంటి రంగాలలో వెంకీ అనేక కార్యక్రమాలకు నాయకత్వం వహించారు.

# జియో - బీపీ నుంచి ప్రయాణాలకు సొల్యూషన్

ఆరిలోవ ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

జియో బీపీ ప్రయాణాలకు ఒక ప్రముఖ సొల్యూషన్ ప్రొవైడర్, భారతదేశపు ప్యూయలింగ్ అనుభవాన్ని పెంచే తమ విలక్షణమైన కస్టమర్ ప్రతిపాదనలను చూపించే తమ యు-డిజర్వ్-మోర్ కాంపైన్‌ను నేడు విడుదల చేస్తారు. వందోవ స్వాతంత్ర్య దినోత్సవం దిశగా పరుగులు తీస్తున్న అమృత్ కాల్ ద్వారా, అంతర్జాతీయ శక్తి కోసం భారతదేశం ఉజ్జ్వలమైన కేంద్రంగా నిలుస్తుంది. భారతదేశానికి మరింత ఎక్కువ ఇవ్వడానికి యు-డిజర్వ్-మోర్ (వైడీఎం) కాంపైన్ జియో బీపీ నుండి విలక్షణమైన స్థంబాలు పై దృష్టి కేంద్రీకరిస్తుంది. వైడిఎం కాంపైన్ 4.3 శాతం వరకు అత్యధిక మైలేజీని అందజేసే డీజిల్ పెట్రోల్‌ను అంతర్జాతీయంగా అభివృద్ధి చేసిన ఉన్నతమైన యాక్టివ్ టెక్నాలజీ ద్వారా ఇంజన్స్‌ను ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా 10 క్రాస్ శుభ్రంగా ఉంచడమే కాకుండా వేగంగా అభివృద్ధి చెందుతున్న జియో బీపీ పల్స్ ఈవీ ఛార్జింగ్ పాయింట్ నెట్ వర్క్‌తో పాటు ఉంటుందని తెలియచేస్తోంది. జియో-బీపీ మొబిలిటీ స్టేషన్స్‌లో దేశవ్యాప్త-నెట్ వర్క్‌లో ఇతర ప్రతిపాదనలలో స్నాక్స్, కన్ఫెక్షనరి ప్రయాణానికి అవసరమైన వస్తువులు ప్రధానాంశంగా ఉంటాయని తెలియచేసింది.

# అపోలోలో 'కార్ టిసెల్ థెరపీ' ప్రారంభం

ఆరిలోవ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త




క్యాన్సర్ వ్యాధి నివారించడానికి ఇంత వరకు శస్త్ర చికిత్స, కీమోథెరపీ, రేడియేషన్ వంటి సాధారణ విధానాల అవలంబిస్తున్న వైద్య రంగంలో 'కార్-టీసెల్ థెరపీ' వైద్య విధానం అంద బాటులోకి రావడం క్యాన్సర్ రోగులకు వరమని అపోలో క్యాన్సర్ వైద్యులు బోయ రాకేశ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం అపోలో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ముందుగా డాక్టర్ బోయ రాకేష్‌రెడ్డి, సిఒఒ రామచంద్ర, డా॥ అరుణకుమార్ జ్యోతి ప్రజ్వలించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మన రాష్ట్రంలో ఈ వైద్యం మొదటిసారిగా ఆరిలోవ అపోలోలో లుకేమియా రోగికి ఈ వైద్యం ప్రారంభించామన్నారు. బ్లడ్ క్యాన్సర్ కు సంబంధించిన లుకేమియా, లింఫోమాస్ వంటి క్యాన్సర్ల పార్శ్వరోగాలకు ఈ థెరపీ అధిక శాతం దోహదపడుతుందన్నారు. మానవ శరీరంలో ఉన్న టీసెల్స్ ను సేకరించి ప్రయోగశాలలో మెడికల్ ఇంజనీరింగ్ నైపుణ్యంతో క్యాన్సర్ ను పారద్రోలే విధంగా ఈ కణాలలో కొత్త మార్పులను తెచ్చి శరీరంలో ఈ కణాల మరల ప్రవేశ పెడ్తామన్నారు. ఈ నూతన టీ సెల్స్ ఉపరితలంపై ప్రోటీన్ అనగా కార్ (చిమెరిక్ యాంటిజెన్ రిసెప్టర్) జత చేయడం జరుగుతుందన్నారు. ఈ మార్పు చెందిన కార్ -టీ సెల్స్ శరీరంలో ఉన్న క్యాన్సర్ కణాలను కనిపెట్టి నాశనం చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయన్నారు.

# 19న విశ్వనాథం శిల్పకళతో స్వరాభిషేకం

## -కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించిన కె.వి.రమణాచారి

జగదాంబ, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త



ఈనెల 19వ తేదీన కళాతపస్వి డాక్టర్ కె.విశ్వనాథ్ 94వ జయంతి సందర్భంగా నాయక్స్ నృత్యంద సాంస్కృతిక సంస్థ, ఎంవిఆర్ ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వనాథం శిల్పకళతో స్వరాభిషేకం పేరిట సినీ సంగీత విభావరి ని ఈనెల 19వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఎంవిఆర్ నాగేశ్వరరావు, యాక్స్మి ప్రతాప్‌కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా కార్యక్రమం పోస్టర్‌ను కె.వి.రమణాచారి, విశ్రాంత ఐఎఎస్ అధికారి హైదరాబాద్ తమ నివాసంలో గురువారం ఉదయం ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం రమణాచారి మాట్లాడుతూ ముందుగా, యాక్స్మి వారి స్వ కె.విశ్వనాథ్ సంగీత పురస్కారం అవార్డు అందజేయనున్నట్టు ప్రముఖ ప్లేబాక్ సింగర్, సంగీత దర్శకులు నేమాని పార్థసారధిని అభినందించారు. ఈ బృహత్తర కార్యక్రమం చేపడుతున్న యాక్స్మి సంస్థను ప్రత్యేకంగా అభినందిస్తూ కార్యక్రమం దిగ్విజయం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో థియేటర్ అధినేత లక్ష్మణం, ప్రముఖ ప్లేబాక్ సింగర్, సంగీత దర్శకులు నేమాని పార్థసారధి, యాక్స్మి సంస్థ అధినేత ప్రతాప్‌కుమార్ పాల్గొన్నారు.

# యు-డిజర్వ్-మోర్ క్యాంపెయిన్ విడుదల చేసిన జియో-బిపి

జగదాంబ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

జియో-బిపి (రిలయన్స్) బిపి మొబిలిటీ లిమిటెడ్ యొక్క ఆపరేటింగ్ బ్రాండ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, బిపి యొక్క ఫ్యూయల్ రిటైలింగ్ ఆపరేటింగ్‌బ్రాండ్ యొక్క ఉమ్మడి వాణిజ్యం, ప్రయాణాలకు ఒక ప్రముఖ సొల్యూషన్ ప్రొవైడర్, భారతదేశపు ఫ్యూయలింగ్ అనుభవాన్ని పెంచే తమ విలక్షణమైన కస్టమర్ ప్రతిపాదనలను చూపించే తమ యు-డిజర్వ్-మోర్ కాంపెయిన్‌ను నేడు విడుదల చేసింది.100వ స్వాతంత్ర్య దినోత్సవం దిశగా పరుగులు తీస్తున్న అమృత్ కాల్ ద్వారా, అంతర్జాతీయ శక్తికోసం భారతదేశం ఉజ్వలమైన కేంద్రంగా నిలుస్తుంది. భారతదేశానికి మరింత 'ఎక్కువ' ఇవ్వడానికి, ఉ-డిజర్వ్-మోర్ (వైడిఎం) కాంపెయిన్ జియో-బిపి నుండి విలక్షణమైన కస్టమర్ ప్రతిపాదనలను చూపించే కాంపెయిన్, పనితీరు, విలువ, ఆధునిక సాంకేతికత యొక్క మూడు స్తంభాలపైదృష్టికేంద్రీకరిస్తుంది. ఇతర ప్రతిపాదనలలో స్నాక్స్, స్నేక్షరి ప్రయాణానికి వసరమైన వస్తువులు ప్రధానాంశంగా ఉంటాయని తెలియచేసింది.

# 11న శృతిలయ ఆధ్వర్యంలో శ్రీశ్రీనివాస కళ్యాణోత్సవం



జగదాంబ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

11న శ్రీనివాస కళ్యాణోత్సవం శృతిలయ సాంస్కృతిక భక్తిసేవా సంస్థ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా సంస్థ వ్యస్థాపకులు వి.ప్రభాకేర్ ఆధ్వర్యంలో కళ్యాణోత్సవ కమిటీ సహకారంతో తమ్మధార టిపిటి కాలనీ ద్రావిడ సంక్షేమ సంఘం శ్రీలలితా నూకల కామేశ్వరి కళ్యాణమండపంలో రెండురోజులపాటు శ్రీనివాసకళ్యాణోత్సవం అత్యంత వైబవంగా నిర్వహిస్తున్నట్టు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో గల సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కళ్యాణోత్సవ వివరాలను వెల్లడించారు. ఈనెల 10వ తేదీ రెండోశనివారం ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు కళ్యాణ వేదిక ప్రాంగణంలో అన్నమయ్య సంకీర్తన అన్నమయ్య సంకీర్తన రవళిపేరున ద్వారం త్యాగరాజు వారి శిష్యబృందంచే సంగీత కచేరి, కోలాటం, కూచిపూడి నృత్య, వేణుగానం, వీణవాదనం, శృతిలయసభ్యులచే అన్నమాచార్య సంకీర్తనలు గానం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 11వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు సీతమ ్మధార త్రిమూర్తిక వెంకటేశ్వరస్వామివారి దేవాలయం నుండి కళ్యాణవేదిక వరకు శ్రీభూనిలా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఉత్సవ మూర్తులతో బ్రహ్మాండమైనతిరువీధి మహోత్సవం వేళ తాళాలు, మంగళధ్వని, వేదమంత్రాలతో, భక్తుల భగవన్నామ స్మరణతో, కోలాటాలతో, నృత్యములతో వతామూర్తుల ఏషధారణ లతోకడురమ్యంగాజరుగుతుందని అదేరోజు సాయంత్రం5 గంటల 25నిమిషాలకు కళ్యాణవేదికలో శ్రీవైఖానస ఆగమ సాంప్రదాయంలో పి.రంగనాధాచార్యులు వారి బృందంశ్రీశ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తారని ఆధ్యాత్మకవేత్త ఎంవిరాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తారని తెలిపారు. శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని సద్గురు సేవాశ్రమం వ్యవస్థాపకులు కెఎరాజు జ్యోతి వెలిగించి ప్రారంబి .స్తారని,ము ఖ్యఅతిధిగా సెంచూరియన్ యూనివర్శిటీ చాన్సలర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు హాజరవుతున్నారని తెలిపారు. విశాఖవాసులు శ్రీనివాస కళ్యాణం ఆధ్యాత్మిక ఉత్సవంలో పాల్గొని దివ్యమూర్తులను దర్శించుకునితీర్థప్రసాదాలు స్వీకరించి జయప్రదం చేయాలని వి.ప్రభాకర్ కోరారు. ఈ విలేకరుల సమావేశంలోశృతిలయ వ్యవస్థాపకులు ప్రభాకర్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్తఎంవిరాజశేఖర్, సిహెచ్‌విసత్యానారాయణ, కొణతాలరాజు, ఎమ్మెస్‌వ ాధవ్, ఫణిస్వామి, మసా ్తన్‌రెడ్డి, ప్రసాద్, పిఆర్‌ఒ జెఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

# డ్రైవర్లు నిదానమే ప్రధానం అనేది పాటించాలి.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా శ్రీ ప్రకాష్ లో అవగాహన సదుస్సులో ముఖ్య అతిధి సీఐ అప్పలరాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త




జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా జాతీయ రహదార్ల సిబ్బంది ఆధ్వర్యంలో జనవరి 15 నుంచి ఫిబ్రవరి 14వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భగంగా శ్రీప్రకాష్ విద్యాసంస్థల నందు డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాయకరావుపేట సీఐ అప్పలరాజు హాజరై డ్రైవర్లకు వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ ట్రాఫిక్ రూల్స్ ట్రాఫిక్ రూల్స్ పాటించవలసిన ఆవశ్యకతను వివరించారు. అతివేగంఅనర్థాలకు దారి తీస్తుందని సేఫ్టీ పద్ధతులు పాటించాలని సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని పార్కింగ్ చేసేటప్పుడు మలుపుల నందు పాటించవలసిన నియమాలు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈకార్య క్రమంలో ఎస్ఐ రమేష్ తో పాటుగా ఐఎంటి మేనేజర్ కె సత్యనారాయణ, టోల్ మేనేజర్ డిఏ కృష్ణ, స్టేఫ్టీ మేనేజర్ అశోక్‌కుమార్, శ్రీప్రకాష్ విద్యాసంస్థల హెచ్ఆర్ డైరెక్టర్ డా బంగార్రాజు తదితరులు పాల్గొని డ్రైవర్లతో భద్రతా ప్రమాణాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానంతరం భద్రతా ప్రమాణాలపై చర్చలో ఉత్సాహంగా పాల్గొన్న డ్రైవర్లకు బహుమతి ప్రధానం చేశారు.

# అహ్మదియ ముస్లిం కమ్యూనిటీ శాంతి సదస్సును అడ్డుకోవడం తగద-కె.తారిఖ్‌అహ్మద్



జగదాంబ, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త

అహ్మదియ ముస్లిం కమ్యూనిటీని ముస్లిమేతరులుగా ప్రకటించేందుకు ప్రయత్నించడం భారత రాజ్యాంగానికి విరుద్ధమని సంస్థ జాతీయప్రతినిధి కె.తారీఖ్ అహ్మద్ పేర్కొన్నారు. విశాఖ నగరంలో అహ్మదియ ముసి ం కమ్యూనిటీ ప్రపంచ శాంతిపై ఫిబ్రవరి28న గ్రీన్‌పార్క్‌హోటల్లో నిర్వహించాల్సి ఉందని, నీ కొన్ని ముస్లిం సంస్థల ఈ సదస్సును అడ్డుకోవాలని పిలుపునివ్వడం దారుణమన్నారు. ఈ అన్యాయపు ప్రయత్నాఇ్న అహ్మదియ్య ముస్లిం సంఘం తీవ్రంగా ఖండిస్తూ, తమక్యుయంజ రిగేలా చూడాలని రాజుష్ట ప్రబ:స్త్వాన్ని కోరినట్టు విశాఖలో మీడియాకి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రవక్ఫ్‌బోర్డు విశాఖపట్నం శఖ అహ్మదియ్య ముస్లింకమ్యూనిటీని ముస్లిమేతరులుగా ప్రకటించే ప్రయత్నాఇ్న బలపర్చడం రాజ్యాంగ ఉల్లంఘన చర్యగా అభివర్ణించారు. అహ్మదీయయ ముస్లింలు ఇస్లాం యొక్క మూల సూత్రాలు, శ్వాసాలపై మనస్పూర్తిగా నడుచుకుంఆరని తెలిపారు. శాంతిస్థాపన కోసం జరిగే ప్రయత్నాలను అడ్డుకోవాలని కొన్ని ముస్లిం సంస్థలు చూడడం దురదృష్టకరమని జాతీయ ప్రతి నిధి తారీఖ్ అహ్మద్ పేర్కొన్నారు.

# వైజాగ్ భవిష్యత్తుకు సాధికారత నేటి యువతే రేపటి భవిత

## విశాఖతోనే ఆంధ్రప్రదేశ్ ప్రగతికి దిక్సూచి విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు వేదిక పల్సస్ సీఈవో డాక్టర్ గేదెల శ్రీనిబాబు





విశాఖసిటీ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

యువశక్తి సదస్సును నగరంలో గురుజాడ కళాక్షేత్రంలో శుక్రవారం నిర్వహిస్తూన్నాట్లు పల్సస్ సీఈవో డాక్టర్ గేదెల శ్రీనిబాబు తెలిపారు. గురువారం నగరంలో ఓ హోటల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ ఇప్పటి వరకూ ఉత్తరంధ్రలో ఇప్పటివరకు 5 యువశక్తి సదస్సులు, రైతు సదస్సులు 5, సామాజిక సదస్సుల ద్వారా 25 లక్షలమంది పాల్గొన్నారని తెలిపారు. రానున్న 45 నుండి 50 రోజుల్లో 10 యువశక్తి ,10 రైతు సదస్సులు నిర్వహించి తద్వారా రెండు కోట్లు మందికి చేరువౌతుందని ఆయన తెలిపారు. ఈ సదస్సు ముఖ్య ఉద్ధేశ్యం మన ఉపాధి మనమే నేర వేర్చుకోవాలని రేపటి వ్యాపారవేతలుగా తయారు చేసే విధంగా తయారు చేసి మన విశాఖపట్నం ఆర్థిక వ్యవస్థ 48 బిలియన్ డాలర్లు ఉందని దానిని 100 బిలియన్‌డాలర్లు ఏవిధంగా చేరువు చేయ్యాలో ఆలోచనలు చేస్తామని తెలిపారు. విశాఖపట్నంకు 2.25 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారని ఇన్ డైరెక్టర్‌గా ఉపాధి పొందుతున్నారని చెప్పారు. దాదాపు 40 లక్షల మంది ఉత్తరాంధ్ర విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు వలస వెళ్ళిపోతున్నారని తెలిపారు. విశాఖపట ్నం 7500 స్వేర్ కిలోమీటర్లు ఉందని హైదరాబాద్ 7200 స్వేర్ కిలోమీటర్లు ఉందని తెలిపారు. వీటిపై కూడా చర్చలు జరుపుతామని విద్యార్థులు అభివృద్ధికోసం మాట్లాడతామని విద్యార్థులు తమ ఆలోచనలు కూడా తెలియపరచవచ్చని తెలియజేశారు.


# ద్వారకా క్రైమ్ సీఐ శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపిన తిలక్

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



ద్వారకా క్రైమ్ సీఐ గా చీపురుపల్లి శ్రీనివాసరావు ఇటీవల బాధ్యతలు స్వీకరించారు ఆయన గతంలో న్యూ పోర్ట్ ఎస్సైగా అనంతరం సీఐ గా సిఐడిలో ను రెండో పట్టణ శాంతి భద్రతల విభాగం, విజయనగరం జిల్లా సీసీఎస్ విభాగం లో సాలూరు టౌన్ సీఐ పని చేసారు అనంతరం ద్వారకా క్రైమ్ సిఐగా బాధ్యతలు చేపట్టారు. గతంలో విశాకలో ని టూ టౌన్ శాంతి భద్రతల విభాగంలో డెల్టా ఒన్స్‌ట్రాఫిక్ సీఐ గాను విధులు నిర్వహించి అనేక కీలకమైన కేసులను ఛేదించి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల సహకారంతో దొంగతనాల్ని ఆరికట్టడానికి కృషి చేస్తానని అన్నారు. నేరాల నివారణకు నిర్ధిష్టమైన ప్రణాళిలతో ముందుకు వెళ్ళ ్తామని అన్నారు. ఈసందర్భంగా ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ దక్షిణ భారత విభాగం కోఆర్డినేటర్ సీనియర్ జర్నలిస్ట్ ఎం వి ఎస్ జి తిలక్ సీఐ శ్రీనివాసరావు ను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా తిలక్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావం నిబద్ధతతో అనేక కీలకమైన కేసులను చేదించి ఉన్నతాధికారులు ప్రశంసలు పొందారని కొనియాడారు.

# షుగర్ పేషెంట్లకు ఉచిత వైద్యపరీక్షలు



జగదాంబ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

స్నేహసంధ్య ఏజ్‌కేర్ ఫౌండేషన్ శ్రీస్వామివివేకానంద స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను గురువారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాలను డాక్టర్ సూర్యతేజ ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాలు డాక్టర్ సూర్య తేజ ఉచిత మందులు అందచేసారు. ఈ సందరళీంగా ఆమె మాట్లాడుతూ షుగర్ బిపి ఉండేవారు తప్పనిసరిగా ముందులతోపాటు రోజుప్పక వాకింగ్ చేయాలని, రాత్రిపూట పులాక తినాలని తెలియచ ేసారుప్రతినెల రెండో గురువారం ఉదయం ఎనిమిది గంటల నుండి వన్‌టౌన వివేకానంద సంస్థలో ఈ వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. బిపి షుగర్ ఉన్నవారు ఈ వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలనికోరారు. ఈ శబరిమల కొంత మందికి పేషెంట్లకు వాకింగ్‌స్టిక్‌స డాక్టర్ సూర్యతేజ ఉచితంగా అందచేసారు. వైద్య శిబిరంలో సేవీహా సంధ్య నిర్వాహకులు వివేకానంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# అప్పన్న ఉత్సవాల నిర్వహణ ప్రశంసనీయం

## భక్తులకు పూర్తిస్థాయి సదుపాయాలు కల్పించండి : విశాఖ శారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



శ్రీ వరహా లక్ష్మీ నృషింహా స్వామి ఆలయంలో ఇటీవల కాలంలో నిర్వహిస్తున్న పలు ఉత్సవాల నిర్వహణ ప్రశంసనీయమని విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర ,స్వాత్మానందేంద్ర సరస్వతీ మహా స్వాములు కొనియాడారు. ఈమేరకు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయ సలహా మండలి సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార ్యదర్శి గంట్ల శ్రీనుబాబు గురువారం శారదాపీఠాధిపతులను కలుసుకొని సింహాద్రినాధుడు జ్ఞాపికను అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సింహాచలం దేవస్థానంలో తాజాగా నిర్వహిస్తున్న పలు ఆర్జిత సేవలు, అభివృద్ధి పనులు వివరాలను స్వామీజీలకు శ్రీనుబాబు విపులముగా తెలియజేశారు. వైకుంఠ ఏకాదశి పుణ్యనదీ హారితి, గజేంద్ర మోక్షంతో పాటు అనేక ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించారని స్వరూపానందేంద్ర స్వామి కొనియాడారు. ఉత్సవాలను నిర్వహణలో ఈవోఎస్ శ్రీనివాసమూర్తి అందించిన సేవలు కూడా అభినందనీయమని స్వామీజీ ప్రశంసించారు. ఈవో ఉత్సవాలు చక్కగా నిర్వహించారన్నారు ఉత్తరాంధ్ర ప్రజలు ఇలవెల్పుగా విరాజిల్లుతున్న సింహాద్రినాధుడిని దర్శించేందుకు ఇటీవల కాలంలో భారీ సంఖ ్యలో భక్తులు తాకిడి పెరిగిందని వారికి పూర్తిస్థాయి సదుపాయాలు కల్పించే దిశగా అధికారులు ధర్మకర్తల మండలి సభ్యులు కృషి చేయాలని స్వామి సూచించారు. ఈసందర్భంగా పీఠం ప్రాంగణంలో గల శారదా స్వరూపరాజ్యశ్యామలతో పాటు పలు దేవతామూర్తులను శ్రీనుబాబు దర్శించుకున్నారు.

# బుగ్గన బడ్జెట్ అంతా అంచనాల బడ్జెట్



అనకాపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

బుగ్గన బడ్జెట్ అంతా అంచనాల కొండంత ఖర్చులు పిసరంత మాదిరిగా ఉందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు ఘాటుగా విమర్శలు చేసారు. 13వేల కోట్లరెవెన్యూ లోటును 44 వేల కోట్లకు, 35 వేల కోట్ల ద్రవ్య లోటు 60వేల కోట్లకుపెంచిన ఘనత పిట్టకథల బుగ్గనదేనని, పన్నుల బాదుడు తప్ప బడె ్జట్లో కొత్త అంశాలు ఏమి లేవని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అప్పులు 11.58 లక్షల కోట్లకు చేరుకుందని, వైసిపి ప్రభుత్వం హయాంలో అప్పులు రెట్టింపుఅయ్యాయన్నారు. ఎపి అప్పులు 2019లో టిడిపిప్రభుత్వం తీసుకున్న అప్పులకంటే నాలుగురెట్ల అప్పులుపెరిగాయన్నరు. ప్రజల నుండి పన్నుల రూపంలో బాదుడే బాదుడు జరగబోతుందని స్పష్టంగా కనపడుతుందని నాగజగదీష్ అన్నారు. వైసిపి యహాయంలో తీసుకొచ్చిన ప్రతిస్కీము ఓ స్కామ్‌గా మారిందని, ధరల పెంపు పన్నుల భారం, రిజిస్ట్రేషన్ చార్జీలు భారీగా పెంచారని, విద్యుత్ చార్జీలు వడ్డనలో ఎక్కడా రాజీపడనీ వైసిపి సర్కార్, నాడు నేడుపేఉతో స్కూల్‌కి రంగులు వేసి మూడు వేలకోట్లకు అవినీతికిపాల్పడ్డారని విమర్శించారు. మద్యం మీద వచ్చిన ఆదాయంతో ప్రభుత్వం నడుస్తుందని, ఆరోగ్యశ్రీ బడ్జెట్లో నిధులు అరకొరగా కేటాయించారని, నాసిరకం మద్యంతో 30 వేల మందిని పొట్టనపెట్టుకున్నారని వారి ఉసురు జగన్‌రెడ్డికి తగలకమానదని, 35 లక్షల పొదుపుసంఘాలకుబడ్జెట్లో మొండిచేయిచూపారన్నారు. నేతన్నల నేస్తం పేరుతో నేతన్నల బ్రతుకులో నిప్పులు,లు,రంగులు, ముడిసరుకులపై సబ్సిడీలు రద్దుచేసి వారికి తీరని అన్యాయంచేసారని, పేరుకే బిసి సంక్షేమం, సబ్‌ప్లాన్ నిధులు 75 వేల కోట్లు దారి మళ్ళించి30 పథకాలను రద్దుచేసిన ఘనత జగన్‌రెడ్డిసర్కార్‌దేనని నాగజగదీష్ మండిపడ్డారు. పార్లమెంట్ ప్రధానకార్యదర్శి లాలం కాశీనాయుడు మాట్లాడుతూ 11వ పిఆర్సీ అన్ని అభూత కల్పనలే తప్ప ఏ ఒక్క ఉద్యోగి పిఆర్సీఏరియర్‌సగాని డిఎ బకాయిలుగాని ఇవ్వకుండా వారిని నట్టేట ముంచారని కాశీనాయుడు మండిపడ్డారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గం అభివృద్దే నా ధ్యేయం

## 55వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు



విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వ వార్డులో కార్పొరేటర్ కె వి యన్ శశికళ ఆధ్వర్యంలో 55లోల 75వేలు రూపాయలు వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అశోక్ నగర్లో 16లక్షల 50వేలు రూపాయల వ్యయంతో డ్రైనేజీ గెడ్డ నిర్మాణం కు జాషువానగరల్లో 19లక్షల 60వేలు రూపయాలు వ్యయంతో బిటి రోడ్లు నిర్మాణంకు శంకుస్థాపన చేశారు అనంతరం వార్డులో పర్యటించి స్థానికంగా ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకొని వాటిని కూడా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్, డిఈ భరణీ, ఏఈ చాణుక్య వార్డు అధ్యక్షులు కె పి రత్నాకర్ దుప్పలపూడి శ్రీనివాసరావు, 55వ వార్డు నాయకులు గంగా మహేస్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరా లో అంతరాయాలు తగ్గించే నిమిత్తం శు క్రవారం నాడు తేదీ 9/2/24 ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవీ వుడా చిల్డ్రన్ పార్క్ ఫీడర్ మరియు 11కేవీ ఏ ఎస్ ఆర్ నగర్ ఫీడర్లు విద్యుత్ మరమ్మత్తులు చేయు నిమిత్తం ఈక్రింద పేర్కొన్న ప్రాంతాలలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నాం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం వుంటుదన్నారు. ఏ ఎస్ ఆర్ నగర్ ఏరియా వొల్వో ఆఫీస్ ఏరియా, మైత్రి ఇన్ఫ్రా ఏరియా వుడా చిల్డ్రన పార్క్ ఏరియా విద్యుత్ ఈఈ/జోన్ 1 విశాఖపట్నం, ఈఈ బి సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

# పాడేరు నియోజకవర్గం వైసిపిలో ముసలం:

## ట్రైకార్ చైర్మన్ సతకబుల్లిబాబు పార్టీకి రాజీనామా: బుల్లిబాబు రాజీనామాతో వైసిపికి భారీషాక్: ఎన్నికలు సమీపిస్తున్న వేళ బుల్లిబాబు రాజీనామాతో మారనున్న రాజకీయ సమీకరణలు

పాడేరు, ఫిబ్రవరి8, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు గుర్తింపు లేనికారణంగా అలాగే తాను బాధపడుతూ పార్టీలో కొనసాగటంకన్నా పార్టీని వీవడమే మంచి నిర్ణయంగా భావించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియరన్ నాయకులు, ట్రైకార్ చైర్మన్ సతకబుల్లిబాబు వెల్లడించారు. గురువారం స్థానిక విలేకరులతో బుల్లిబాబు మాట్లాడుతూ 2011 సంవత్సరం నుంచి వైసిపి బలోపేతానికి పటిష్టతకు ఎంతో శ్రమించానని అయినా పార్టీ అధిష్టానం గుర్తించలేదని ఎంతో బాధతో వైసిపిని వీడుతున్నట్టు ఆయన అన్నారు. 2011 నుంచి 2014 వరకూ వైసిపి పాడేరు మండల కమిటీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వభిస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. పార్టీలో సామన్య కార్యక్తగా చేరి పార్టీ కోసం అహర్నిశలూ శ్రమించానన్నారు. 2014 ఎన్నికల్లో పాడేరు, అరకు పార్లమెంట్ వైసిపి అభ్యర్థుల విజయానికి తాను ఎంతో శ్రమించానన్నారు. పార్టీ అభ్యర్థుల విజయానికి కష్టపడినా అప్పట్లో వైసిపి అధికారంలోకి రాకపోయినా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పార్టీ పటిష్టతకు కృషిచేసానని బుల్లిబాబు అన్నారు. అయితే అప్పట్లో పాడేరు వైసిపి ఎమ్మెల్యే టిడిపిలోకి వెళ్లిపోతే పార్టీని మళ్లీ పాడేరులో గెలిపించుకోవాలని ధీక్ష భూని వైసిపి పటిష్టతకు కృషి చేసానని ఆయన తెలిపారు. అంతేకాకుండా 2019 ఎన్నికల్లో పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల విజయానికి తన కేడర్, తాను ఎంతో శ్రమించామని దీంతో పాడేరు ఎమ్మెల్యేభఅ్యర్ధి, అరకు ఎంపి అభ్యర్థి రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు గెలుపు కంటే రికార్డు స్థాయి మెజార్టీతో గెలుపొందేలా కృషి చేసానని సతక బుల్లిబాబు తెలిపారు. అయితే పార్టీ అధిష్టానం 2011లో తనకు ట్రైకార్ చైర్మన్ పదవి ఇచ్చిందని దానికి ఎప్పటికీ పార్టీకి రుణపడి ఉంటానన్నారు. అయితే చైర్మన్ పదవి ఉన్నా ఎటువంటి పనులు చేయించుకోలేకపోయానని ఆయన ఆవేధన వ్యక్తం చేసారు. క్రింది స్థాయి పనులు కూడా చేయించుకోలేని స్థితిలో ఉన్నానన్నారు. అంతేకాకుండా గ్రామ వాలంటీర్ పోస్టును కూడా వేయించుకోలేకపోయానని దానికి తాను సిగ్గుపడు తున్నానని పార్టీ వీడటానికి ఇదోక కారణంగా సతకబుల్లిబాబు స్పష్టం చేసారు. చైర్మన్ హోదాలో ఉన్న తాను ఏపని సిఫార్సు చేసినా తన వెంట ఎంపి, ఎమ్మెల్యేలు ఉన్నారని అనుకుంటారని తనకు ఎవరి మద్దతు ఉండేది కాదన్నారు. తాను పార్టీ వదుతున్నందుకు ఎంతో బాధగా ఉందన్నారు. స్థానికంగా ఉండే వాతావరణం వేరేగాఉండేదన్నారు. నాపై సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఫిర్యాదు వస్తే సిఎం జగన్ ఒఎస్‌డి ద్వారా తనకు కబురు పంపితే వెళ్లానని సిఎం వైఎస్ జగన్ చైర్మన్‌గారు మీరు పార్టీ కార్యకర్తగా వచ్చిన వ్యక్తి ఖచ్చితంగా పార్టీకి పనిచేయండి మీ రిపోర్టు బాగుంటే మీకు టిక్కెట్‌వస్తుందని సాక్షాత్తు ?ఎం జగన్ తనకు చెప్పారని అయితే తన రిపోర్టు ఏవిధంగా వెళ్లిందో తెలియదు గానీ పాడేరు టిక్కెట్ తనకు ఇవ్వలేదని దీనికి తాను తన కేడర్ ఎంతో రణం ఇదొక్కటని బుల్లిబాబు స్పష్టం చేసారు కాకుండా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో వైసిపిలో లోలోపల అంతర్మధనంలో ఉన్న సమయంలో వైసిపి సీనియర్ నాయకులు, ట్రైకార్ చైర్మన్ నియోజకవర్గంలో బలమైన కొండదొర సామాజిక కావడంతో పాడేరు నియోజకవర్గంలో భవిష్యత్‌లో రాజకీయపరిణామాలు సమీకరణల్లో పెద్ద ఎత్తున మార్పులు ఉండబోతున్నట్టు తెలుస్తోంది. వైసిపికి సతక బుల్లిబాబు రాజీనామాతో తన అనుచర తెలుసో ్ంది. అయితే బుల్లిబాబు భవిష్యత్ ప్రణాళికపై నియోజకవర్గంలో ఉన్న వైసిపి శ్రేణులు ఎదురు చూస్తున్నారు. ఏదిఏమైనా బుల్లిబాబు వైసిపికి రాజీనామాతో పాడేరు వైసిపిలో ముసలం మొదలయిందనే చెప్పాలి.. అలాగే నియోజకవర్గంలో వైసిపికి పెద్ద షాక్ తగిలినట్టే చెప్పాలి. బుల్లిబాబు రాజీనామాతో వైసిపి అధిష్టానం ఏవిధంగా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది.


రాజ్యసభ సభ్యులుగా నియమితులైన వై.వి.సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ఇతరులు తెలిపారు. -విశాఖపట్నం ప్రభాతవార్త

## పెద్దల సభకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు... జగనన్న అభినందనలు...

### జీవితంలో ఈ రోజు మర్చిపోలేదు : ఎమ్మెల్యే గొల్లబాబూరావు


5లో



ఈ-శ్రమ్ పోర్టల్‌లో ఏపీ నుంచి

# 80లక్షల మంది కార్మికుల నమోదు

## రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

దేశవ్యాప ంగా అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమగ్ర జాతీమ డేటా బేస్ తయారు చేసే లక్ష్యంతో రూపొందించిన ఈ-శ్రమ్ పోర్టల్‌లో 2024 జనవరి 31నాటికి ఆంధ్రప్రదేశ్ నుంచి 80లక్షల మంది కార్మికులు రిజిస్టర్ చేసుకున్నట్లు కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తెలీ వెల్లడించారు. రాజ్యసభలో గురువారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఆంధ్రప్రదేశ్ నుంచి 1.5కోట్ల మంది అసంఘటిత కార్మికులను నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. 2021 ఆగస్టు 26న ప్రారంభించిన ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా కార్మికుల ఆధార్ వివరాలను సీడింగ్ మిగతా 8లో



జగన్ సర్కారు అరాచకంపై

# లోకేష్ శంఖారావం

విశాఖసిటీ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

జగన్‌మోహన్‌రెడ్డి ఆరాచకపాలనపై ప్రజాచైతన్యమే లక్ష్యంగా సాగిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర స్ఫూర్తితో యువనేత లోకేష్ ఈ నెల 11వ తేదీ నుంచి శంఖారావం పేరుతో మరో యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. రానున్న ఎన్నికలకు పార్టీ కేడర్‌ను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో ఈ సారి యువనేత పర్యటన సాగనుంది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం కానున్న శంఖారావం యాత్ర ప్రతిరోజు 3 అసెంబ్లీ నియోజవర్గాల్లో సాగనుంది. 11 రోజుల పాటు 31 అసెంబ్లీ నియోజవర్గాలను కవర్‌చేస్తూ ఈ యాత్ర సాగనుంది. వార్డు స్థాయి నియోజకవర్గస్థాయి వరకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో రాను ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలు, దోపిడి విధానాలను ప్రజల్లో ఎండగట్టడం అదే మిగతా 8లో

11 నుంచి ఉత్తరాంధ్రలో యువనేత పర్యటన -రోజుకు 3 నియోజక వర్గాల్లో కేడర్‌తో సమావేశాలు



నిర్లక్ష్యం నీడన

# విశాఖ రైల్వేస్టేషన్ ఎస్కలేటర్లు..

## కాంట్రాక్టర్‌కు రైల్వే అధికారులు వత్తాసు -మోయలేని భారంతో గగ్గోలు పెడుతున్న ప్రయాణీకులు

జ్ఞానాపురం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

విశాఖ రైల్వేస్టేషన్ నిర్వహాణ లోపభూయిష్టంగా మారింది. ప్రయాణికుల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన ఎస్కలేటర్లు అందుబాటులో లేక లగేజి మోసుకుంటూ ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వేలో విశాఖపట్టణము రైల్వే స్టేషన్ అతి పెద్దది. నిత్యం సుమారు 18వేల మంది విశాఖ స్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. ఇంత బారీగా ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన ఎస్కలేటర్లు ఎందుకు ప్రయాణికులకు అందుబాటులో ఉంచలేకపోతున్నారు. ఎస్కలేటర్‌లతో పాటు స్టేషన్ మిగతా 8లో

రాష్ట్ర బడ్జెట్‌లో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు

# మొండి చేయి ఇవ్వడం దారుణం

## మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ


8లో

# యాత్ర-2 సినిమాను తిలకించిన యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు



ఏపీ రాష్ట్ర వైసీపీ ప్రజాప్రతినిధులు -యాత్ర-2 సినిమా బ్లాక్ బస్టర్..

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవి అధిరోహించడానికి ఎంత పట్టుదలతో పనిచేశారో ఎన్ని కష్టాలు పడ్డారో కళ్లకు కట్టినట్లు చూపించిన యాత్ర-2 సినిమాను చూస్తూ థియేటర్‌లో ప్రజాప్రతినిధులందరూ మిగతా 8లో

నేడు గురజాడలో లక్షల మందికి

# ఉపాధి కల్గించే 'యువశక్తి సదస్సు'

## పల్సస్ సిఇఒ గేదెల శ్రీనివాస్



జగదాంబ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త

విశాఖపట్నంలో పరిశ్రమలు, స్థంస్థల స్థాపనకు ఉన్న అద్భుత అవకాశాలు, లక్షలాది మందికి ఉద్యోగ-ఉపాధి అవకాశాలు చూపించే విజన్ డాక్యుమెంట్‌నిపల్సస్ సిఇఒ డాక్టర్ గేదెల శ్రీనుబాబు గురువారం హోటల్ మేఘాలయలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆవిషరించారు. ఈ విజన్‌ని నిజం చేయాల్సిన యువతలో స్ఫూర్తి కలిగించేందుకు 'యువశక్తి సదస్సు' సన్నాహక సమావేశం మిగతా 8లో

# అభివృద్ధి నా ఎజెండా-ప్రజా శ్రేయస్సు నా ఆకాంక్ష

## భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్


8లో

ప్రజలతో మమేకమవుతూ...పలకరిస్తూ...

# వారి కష్టాలను తెలుసుకుంటూ....

## వారితో భోజనం చేస్తూ కొనసాగిన ఎంపీ ఎంవివి పాదయాత్ర -34వ రోజు 9కిలోమీటర్లు కొనసాగిన పాదయాత్ర


8లో

# గుడ్ మార్నింగ్ నార్త్ కార్యక్రమంలో 48, 49వ వార్డులలో కెకె రాజు పర్యటన




8లో

## విశాఖ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా తలారి సురేష్ నియామకం!

ఏపీసీసీ ఆదేశాలతో ఉత్తర్వులిచ్చిన జిల్లా అధిష్టానం

8లో

## ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఉక్కు పోరాటం

## పాడేరు నియోజకవర్గం వైసిపిలో ముసలం


6లో

ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు పార్టీకి రాజీనామా -బుల్లిబాబు రాజీనామాతో వైసిపికి భారీషాక్ -ఎన్నికలు సమీపిస్తున్న వేళ బుల్లిబాబు రాజీనామాతో మారనున్న రాజకీయ సమీకరణలు

## అప్పుల ఊబిలో ఏపీ

టీడీపీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి


8లో

కోడికత్తి షరతులతో కూడిన

# బెయిల్ మంజూరు


8లో

## ఈ-శ్రమ్ పోర్టల్‌లో ఏపీ నుంచి ...

7వ పేజీ తరువాయి..

చేసి వారికి యూనివర్సల్ అకౌంట్ నంబర్ ను జారీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ-శ్రమ్ పోర్టల్ ను నేషనల్ సర్వీస్ పోర్టల్ (ఎన్ఎస్పీ) తో జోడించి తద్వారా కార్మికులు తమ యూనివర్శల్ అకౌంట్ నంబర్‌తో ఎన్ఎస్‌పిలో రిజిస్టర్ చేసుకొని దేశవ్యాప్తంగా తమకు అనువైన ఉపాధి అవకాశాలను వెతుక్కోవచ్చని మంత్రి తెలిపారు. ఈ-శ్రమ్ పోర్టల్ లో రిజిస్టర్ అయిన కార్మికులు అందులోని లింక్/ ఆప్షన్ ద్వారా ఎన ఎస్‌పి లో సులువుగా రిజిస్టర్ చేసుకోవచ్చు అలాగే ఈ-శ్రమ్ పోర్టల్ ను ప్రధానమంత్రి శ్రమ్ యోగి మాన్ ధన్ ఫెన్షన్ స్కీంతో అనుసంధానం చేసినట్లు తెలీ పేర్కొన్నారు. తద్వారా 18నుంచి 40ఏళ్ల వయసుగల అసంఘిటిత కార్మికులు పెన్షన్‌కు అర్హత పొందుతారని ఆయన తెలిపారు. అసంఘటిత కార్మికులు తమ యూనివర్సల్ అకౌంట్ నంబర్‌తో మాన్ ధన్ పోర్టల్ రిజిస్టర్ చేసుకోవచ్చని తెలిపారు. వృత్తి నైపుణ్యం మెరుగుపరుచుకునేందుకు అప్రెంటీస్ పొందేందుకు స్కిల్ ఇండియా డిజిటల్ పోర్టల్‌తో కూడా అనుసంథానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అన్ని రకాల ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఒకేచోట అభ్యమయ్యేలా ఈ-శ్రమ పోర్టల్ ను మై-స్కీం పోర్టల్ తో జోడిచండం జరిగింది. అర్హత నమెదు చేసుకునే విధానం పోర్టల్ లో సవిరంగా పొందుపరిచినట్లు మంత్రి తెలిపారు. ఈ-శ్రమ్ పోర్టల్‌పై అవగాహన పెంచేందుకు రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు నిధులు కూడా ఇస్తున్నట్ల మంత్రి తెలిపారు.

## జగన్ సర్కారు అరాచకంపై ...

7వ పేజీ తరువాయి..

సమయంలో వివిధవర్గాలకు భరోసా కల్పిస్తూ అధినేత ప్రకటించిన సూరర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతం చేయడం రానున్న ఎన్నికల్లో అధికార పార్టీ అకాచకాలను ఏవిధంగా ఎదుర్కోవాలనే అంశాలపై లోకేష్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారు. నిర్ణీత రూట్ మ్యాప్ ప్రకారం ఉదయం ,మధ్యాహ్నం , సాయంత్రం యువనేత లోకేష్ ఆయా నియోజకవర్గకేంద్రాలకు వెళ్లికేడర్ తో సమావేశమవుతారు. 58 నెలలుగా ఉత్తరంధ్ర లో జగన్‌అండ్ కో చేసిన విధ్వసం, ఆయా నియోజవర్గాల్లో నెలకొన్న సమస్యలు, వాటిపరిష్కరానికి అధికారంలోకి వచ్చాక చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో చర్చిస్తారు. శంఖారావం యాత్ర సందర్భంగా వైసీపీ పాలనలో తప్పుడు కేసులు, వేధింపులకు గురైన కార్యకర్తలు, వివిధవర్గాల ప్రజలకు యువనేత లోకేష్ భరోసా కల్పిస్తారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పాటు ఎస్సీ, ఎస్టీ ,బిసి, మైనారిటీలు, మహిళలపై మరణహోమం సృష్టించారు. వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా 80 మంది టీడీపీ కార్యకర్తలకు హత్యలకు గురయ్యారు. వీరితోపాటు 188 మందిదళితులు, 63 మంది ఎస్టీలు , 40 మంది బీసీలు , 23 మంది మైనారిటీలను, జగన్‌ప్రభుత్వం పోట్టనబెట్టుకుంది. తెలుగుదేశం పార్టీ కేడర్‌పై 2 లక్షలు, బీసీలపై 26 వేలు, బీసీ లపై 11 వేల భౌతిక దాడులు జరిగాయి. జగన్ అరాచకపాలనలో రాష్ట్రంలో మహిళలపై 52,587 నేరాలు జరిగాయి. అంటే రోజుకు సగటున 50,గంటకు రెండు నేరాలు నమోదైనట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) గణాంకాలు బెబుతున్నాయి. మహిళ ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో దేశంలో ఏపీ నెంబర్ 1గా నిలిచింది. ఇక జగన్ అసమర్థ పాలన కారణంగా 4 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కరోనా సమయంలో వైద్యసదుపాయాలు అందుబాటులో లేనికారణంగా 50వేల మంది అమాయకుల ప్రాణాలు గాల్లో కలిశాయి. ధనదాహంతో జగన్ ప్రవేశపెట్టిన జె-బ్రాండ్ల మద్యం తాగి 30వేల మంది మృత్యువాతపడ్డారు. ఇవన్నీ జగన్‌మోహన్‌రెడ్డి అరాచక ప్రభుత్వ హత్యలే. మద్యం తాగి 30వేల మంది మృత్యువాతపడ్గారు. గత ఏడాది జనవరి 27వ తేదీన కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాలచెంత యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్ర వ్యాప్తంగా పల్లెలు, పట్టణాలను ఏకం చేస్తు ప్రజల్లో చైతన్యాన్ని రగిల్చింది. అధికారపార్టీ పెద్దల అవినీతి దైర్జనాలను ఎండగడుతూ 226 రోజులపాటు 3132కి.మీ కొనసాగిన యువగళం అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. శంఖారావం మొదటి మూడు రోజుల షెడ్యూల్ ఈనెల 11 ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి ఈ నెల 12న నరసన్నపేట, శ్రీకాకుళం ,ఆముదాలవలస పర్యటనలు చేపడుతున్నారు.

## నిర్లక్ష్యం నీడన....

7వ పేజీ తరువాయి..

నిర్వహణ కూడా లోపభూయిష్టంగా మారిందని ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. ప్రయాణికుల సౌఖర్యార్థం ఏర్పాటు చేసిన ఎస్కలేటర్లు ఎప్పుడు పని చేస్తాయో, ఎప్పుడు పని చేయవో అర్థంకాని పరిస్థితి. రైళ్ళు వచ్చినప్పుడు సరిగ్గా పావుగంటపాటు స్విచ్ ఆన్ చేస్తున్నారు. ప్రయాణికులు పూర్తిస్థాయిలో గమ్యస్థానాలకు చేరకుండానే ఎస్కలేటర్లు నిలిపేస్తున్నారు. రాత్రి 9 గంటలు దాటిన తర్వాత ఎస్కలేటర్లు అందుబాటులో ఉండటం లేదు. వీటి నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు కాంట్రాక్టర్‌కు అప్పగించినట్టు తెలుస్తుంది. ప్రైవేటు నిర్వహణ చాలా అద్వానంగా మారింది. స్టేషన్‌కు రైలు వచ్చిన వెంటనే ఆ ఫ్లాట్‌ఫాంకు అనుసందానంగా ఉన్న ఎస్కలేటర్ స్విచ్ ఆన్ చేయాల్సిన బాధ్యత ప్రైవేటు కాంట్రాక్టర్‌దే. అయితే ఇది సాదారణంగా జరగడం లేదు. అలాగని ఎస్కలేటర్లు దానింతట అదే పనిచేసేలా రిమోట్ సిస్టమ్స్ పనిచేయకుండా నిలిపేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా టెక్నీషియన్‌లు తరచు ఎస్కలేటర్‌లు రిపేర్ల పేరుతో నిలిపేస్తున్నారు. ఎస్కటేర్ కాంట్రాక్టర్ వారి సిబ్బందికి వేతనాలు సరిగా ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని, వర్కర్లకు చాలీచాలని వేతనాలు ఇవ్వడంతో వారు కూడా భాధ్యతగా విధులు నిర్వహించడం లేదని తెలుస్తుంది. కాంట్రాక్టర్‌కు రైల్వే అదికారులు పూర్తి సహకారం అందిస్తున్నట్టు తెలుస్తుంది. దీంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహారం నడుపుతున్నట్టు తెలుస్తుంది. ఎస్కలేటర్లు సరిగా పనిచేయడం లేదని ప్రయాణికులు అనేక పిర్యాదులు చేస్తున్న ఎలాంటి అదికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తుంది. దీంతో కాంట్రాక్టర్‌కు అదికారులు వత్తాసు పలుకుతున్నట్టు బావిచే పరిస్తితి నెలకొంది. రైల్వే స్టేషన్ విస్తరణ చేపడుతున్న నేపద్యంలో ప్రయాణికులు ఎక్కువ దూరం లగేజీలతో మోసుకుంటూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులు మోయలేని భారంతో ఎస్కలేటర్ల మెట్లు దిగి,ఎక్కడం శ్రమతో పాటు ఆయాసాలకు లోనవుతున్నట్లు చెబుతున్నారు. ఫ్లాట్‌ఫాం నెం.1, గేట్ నెంబర్ 2లతో పాటు ఫ్లాట్‌ఫాం నెంబర్ 4, 5ల్లో ఉన్న ఎస్కలేటర్లు ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## కోడికత్తి షరతులతో కూడిన ...

విశాఖసిటీ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై కోడికత్తితో దాడి చేసిన కేసులో నిందితుడిగా ఉన్న జనపల్లి శ్రీనివాస్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఏపీ హైకోర్టు అతనికి షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ 25వేల పూచీకత్తుతో రెండు ష్యూరిటీలు సమర్పించాలని ప్రతి ఆదివారం ముమ్మిడి వరం పీఎస్‌లో హాజరుకావాలని స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించిన విషయాలను బహిరంగంగా మీడియాతో మాట్లాడవద్దని కోర్టు ఆదేశించింది ర్యాలీలు, సభల్లో పాల్గొనవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై దళిత,పౌర సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. తన కుమారుడికి బెయిల్ రావడం సంతోషంగా ఉందన్నారు శ్రీనివాసరావు తల్లి సావిత్రి ఐదేళ్లుగా తన కుమారుడి పరిస్థితి చూసి భాదపడ్డామని తన కుమారుడికి ఏ తప్పు చేయలేదన్నారు. చేయని తప్పుకు తన కుమారుడు శిక్ష అనుభవించాడని . జైలులో తన కుమారుడి ఆరోగ్యం పాడైపోయిందన్నారు. ఏపీ హైకోర్టు లో కోడికత్తి శ్రీను బెయిల్ మంజూరు చేయాలంటూ సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు , హైకోర్టు ప్రముఖ న్యాయవాదిపాలేటి మహేష్ పిటీషన దాఖలు చేసిన సంగతి తెలిసిందే. శ్రీనివాస్ కోడికత్తి కేసులో ఐదేళ్ల నుంచి బెయిల్ రాలేదని అప్పటి నుంచి జైలులో ఉన్నారని కోర్టుకు వివరించారు. సీఎం జగన్ వచ్చి కోర్టులో సాక్ష్యం చెప్పాలని శ్రీనివాస్ తల్లి, సోదరుడు నిరహరదీక్ష కూడా చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. అత్యవసరంగా విచారణ చేయాలని కోర్టును అభ్యర్థించారు. విచారణ జరిపి కోర్టు బెయిల్ మంజూర్ చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉండగా 2018 అక్టోబర్ 25న ఆయన కోడికత్తితో దాడి జరిగింది. విశాఖ విమానాశ్రయంలో జరిగిన ఈ ఘటనలో కేసులోశ్రీనివాస్ ను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే . ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిందుతుడు ఎన్ఐఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఆయన ఊరట లభించలేదు, చివరికి హైకోర్టులో బెయిల్ మంజురైంది.

## యాత్ర-2 సినిమాను తిలకించిన యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు

7వ పేజీ తరువాయి..

భృవోద్వేగానికి గురయ్యారు. ఆంధ్రరాష్ట్ర వైసీపీ ప్రజాప్రతినిధులతో కలసి యాత్ర-2 సినిమాను ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యు.వి.రమణమూర్తిరాజు తిలకించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం మర్చిపోయిన ఎన్నో జ్ఞాపకాలను ఈ యాత్ర-2 సినిమా కళ్ళకట్టినట్టు గుర్తు చేసు_ందన్నారు. ఈసినిమా బ్లాక్ బాస్టర్ అయ్యిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## విశాఖ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా తలారి సురేష్ నియామకం!

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

ఏపీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల నియమితులైన తర్వాత ఆ పార్టీకి జవసత్వాలు చేకూరుతున్నాయి. పార్టీ బలోపేతానికి పలువురిని బాధ్యులుగా చేస్తున్నారు. ఇటీవలే వార్ రూం చైర్మన్ గా విశాఖ కు చెందిన వ్యక్తికి ఏపీసీసీ పదవులిచ్చిన తాజాగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిని నియమించారు. విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా తలారి సూర్యనారాయణ నియమితులయ్యారు. ఈమేరకు నగరంలోని ఓ హోటల్ లో గురువారం జరిగిన కార్య క్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గొంప గోవింద పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేగి వెంకటేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్జపర్తి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకినాడ చిన్నబాబు తదితరులు తలారి సురేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో పాటు మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ ఇన్‌చార్జి రాకేష్‌రెడ్డి, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి గుత్తుల శ్రీరామ్మూర్తికి సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని నేతలందర్నీ కలుపుకొనిపోయి వైసీపీ తీరును ఎండగడుతూ నిరసన కార్యక్రమాల్ని ఉధృతం చేయాలని రానున్న ఎన్నికల్లో విశాఖ జిల్లాలో 7స్థానాల్లో కాంగ్రెస పార్టీ కైవసం చేసుకుంటుందని సురేష్ ధీమా వ్యక్తం చేశారు.తలారి సురేష్ 2009లో రాజకీయ అరంగ్రేటం చేశారు. హీరో చిరంజీవికి ఉన్న అభిమానంతో ప్రజారాజ్యం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. 2012-14లో ఆ పార్టీ కాంగ్రెస్ లో విలీనం అయి పోవడంతో సురేష్ మళ్లీ టీడీపీ లో చేరారు. ఆపార్టీ తరఫున విశాఖ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పని చేశారు. ఏపీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల నియామకం తర్వాత ఆయన తాజాగా కాంగ్రెస్ లోకి వచ్చారు.వివిధ కార్మిక సంఘాలు ప్రతినిధిగా వ్యవహరించారు. కాపునాడు రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అఖిల భారత కాపు సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా పని చేశారు. కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడిగా తలారి సురేష్ నియామకంపై పలువురు నేతలతో పాటు ఆయన స్నేహితులు అభినందనలు తెలియజేశారు.

## ప్రజలతో మమేకమవుతూ...పలకరిస్తూ...

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాదయాత్రకు ప్రజలు నిరాజనాలు పలుకుతునానరు. 34వ రోడు గురువారం విశాఖ 19, వ వార్డులో జనంలో జనం కోసం 34వ రోజుకు చేరింది. స్థానిక జీవీఎంసీ 19వ వార్డు జాలరిపేట, ప్రాంతాలలో వార్డు వైసీపీ ఇంచారి సూరాడ వెంకటలక్ష్మి దాస్‌తో కలిసి పాదయాత్రగా ప్రతిగడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంవివి సత్యనారాయణ ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఈసందర భంగా స్థానిక జీవీఎంసీ జాలరీపేట లో వాడమోదుల పోలయ్య, భారతి ఇంట్లో మధ్యాహ్నం భోజనం చేసి పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అర్హులైన ప్రనతి ఒక్కరికి కూదడా సంక్షేమ ఫధకాలు అందించారని కుల మత విజక్షణ లేకుండా కూడా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు 100శాతం అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో మరల ఏపీ ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ని ఆశీర్వదించాలన్నారు. ఎంపీ ఎంవివి కి స్థానికులు ప్రజలు అడుగడుగునా పూలమాలలు వేస్తూ హారతులు పట్టారు. అదేవిధంగా వాడ వాడలా గడపగడపకు వెళ్లి స్థానిక మౌలిక వసతులు సమస్యలను ఎంవివి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఉదయం 7గంటలకు మొదలుకొని సాయంత్రవరకు నిర్వహించిన 34వ రోజు పాదయాత్రలో ప్రతి వీధి వీధికి పాదయాత్రగా వెళ్లి వారి సమస్యలను వెంటనే సత్వర పరిరక్షణ కోసం ఎల్లవేళాలా ప్రజలకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తమ సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజల సౌకర్యార్థం నియోజకవర్గం పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఇప్పటికి పెండింగ్ లో ఉన్నఅనేక సమస్యలకు పరష్కారం చూపించామని వివరించారు. 34 రోజుల నుంచి తూర్పు నియోజకవర్గం లో పాదయాత్ర చేస్తున్నామని అదేవిధంగా గడపగడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోని సత్వర పరిష్కరం వెనువెంటనే చేస్తున్నామని ఈసందర్భంగా ఎంవివి తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు వైసీపీ ఇంచార్జి సూరాడ దాస్, వాడామోదుల గణేష్ 19వ వార్డు గ్రామ పెద్దలు తెడ్డు పరసన్న పూజారి సత్తయ్య , గ్రామ పెద్దలు కన్వీనర్లు, అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు సంఘాలు నాయకులు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గురజాడలో లక్షల మందికి ...

7వ పేజీ తరువాయి..

సందర్భంగా మాట్లాడుతూ ఎరిశ్రమల స్థాపన, నూతన ఆవిష్కరణలు, వేలాది ఉద్యోగాల బుష్టికర్త, దూరదృష్టి కలిగిన ఎంట్రప్రెన్యూర్ పల్సస్ సిఇఒగా శ్రీనుబాబు గేదెలగా ఈ కార్యక్రమాన్ని నా భుజస్కందాలపై వేసుకుని నిర్వహిస్తున్నానని చెప్పారు. సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో 9వ తేదీ ఉదయం పది గంటల నుంచి జరిగే 'యువశక్తి సదస్సు' ఆంధ్రప్రదేశ్ ఉత్తరాంధ్ర భవిష్యత్ ముఖచిత్రం మార్చే దిక్సూచి కానుందని ఆశాభావం వ్యక్తంచేసారు. ఇంజనీరింగ్ , వివిధ ఉన్నత విద్య కోర్సులు పూర్తిచేసుకున్న 10,000 మంది విద్యార్థులు యువశక్తి సదస్సులో పాల్గొంటారని పేర్కొన్నారు. సంవత్సరానికి సంవత్సరానికి ఐదు లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఉత్తీర్ణులవుతున్నప్పటికీ, ఉద్యోగాల కోస ం 80 శాతం పగైఆ ఆంధ్ర ప్రదేశ్‌ను ఎందుకు విడిచిపెడుతున్నార; అనేది ఆలోచించాలన్నారు.విన్నూత్న పరిశ్రమలను ఎలా ఆకర్షించగలవు అనే దానిపై దృష్టిపెట్టాలన్నారు. 12 సంవత్సరాలలో 50 లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఉద్యోగాల కోసం ఆంధ్రప్రదేశ్‌ని విచడిపెట్టి వెళ్ళడం దురదృష్టకరమన్నారు.సౌత్ ఇండియా నుంచి 5ట్రిలియన్ ఎకానమీ ముఖ్య నగరంగా ఎన్నుకోవడానికి గల కారణాలేమిటి?దీనిలో పల్సస్ కృషి జి20 సదసు ్సలు యొక ప్రభావం ఎంత స్థానికంగా ఆది కల్పించడమే తక్షణ ఉపాయం, మేధోవలసలు నివారించడానికి స్థానికంగా ఉపాదికల్పించడమే తక్షణ ఉపాయం అని,విశాఖవంద బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ప్రపంచవ్యాప్తంగా అగ్రనగరాల్లో ఒకటిగా విశాఖ పేరుగాంచిందని సిఇఒ గేదెల శ్రీనుబాబు వివరించారు.

## అభివృద్ధి నా ఎజెండా-ప్రజా శ్రేయస్సు నా ఆకాంక్ష ...

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయుటకు విచ్చేసిన 1వ వార్డులో భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి జై జగన్, జై అవంతి నినాదాలుతో అడుగడ9ఉగునా ప్రజలు నాయకులు అభిమానులు సాదర స్వాగతం పలకడం జరిగింది. వైసీపీ ప్రభుత్వ పాలనై ప్రజలను మీ అభిప్రాయం తెలపమని ముత్తంశెట్టి అడుగగా వైసీపీ ప్రభుత్వం పాలనలో మేమంతా సంతోషంగా ఉన్నామని ప్రజలు సంతోషంతో హర్షం వ్యక్ _ం చేయడం జరిగింది. ఈకార్య్రమంలో భాగంగా 1వ వార్డు పరిధిలో బాలాజీనగర్ రాజవీధి శారదా పబ్లిక్ స్కూలక్షలో జివిఎంసీ సాధారణ నిధులు రూ. 170.87లక్షలు రూపాయలు తో సిసి రోడ్లు , డ్రైనేజీ కాలువలు నిర్మాణం కోసం ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేయడం జరిగింది. గత టిడిపి ప్రభుత్వ పాలనలో నాకు పథకాలు అందాలి అంటే నరకమాతన పడ్డాను వైసీపీ ప్రభుత్వం వచ్చాక పైసా లంచడం కేకుండా వివక్ష చూపకుండా నేరుగా మా వద్దకే వాలంటీర్ లు అందివ్వడం చాలా సంతోషంగా ఉంది మళ్ళీ జగనన్న రావాలి భీమిలికి ముత్తంశెట్టి శ్రీనివాసరావు రావాలి అంటూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం అవంతి మహిళలుతో మాట్లాడుతూ ఈ నాలుగున్నర ఏళ్ళలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో నేను ఎమ్మెల్యే గా 1వ వార్డు లో సంక్షేమ ం అభివృద్ధి క్రింద 132కోట్లు వెచ్చించడం తో పాటు ఒక్క మీ వార్డు లోనే 1600మందికి జగనన్న కోలనీలు నిర్మాణం చేపట్టడం జరిగింది. అని గత ప్రభుత్వాలు అధికారం కోసం పాటు పడితే వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రం ప్రజలు సంక్షేమ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని గత ప్రభుత్వంలో పెదోడు ఏడిస్తే జగనన్న ప్రభుత్వంలో ఉన్నోడు ఏడుస్తున్నాడని కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా ప్రజలు పార్టీ కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాలు అధికారుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగకుండా వాలంటీర్లు ద్వారా నేరుగా ప్రజలకే సేవలు అందించడం జరగుతుందన్నారు. ఆయన పాలనలో భీమిలి నియోజకవర్గం లోపే ఈ నాలుగు నర ఏళ్ళలో 1200కోట్లు సంక్షేమం అభివృద్ధి క్రింద ఖర్చు చేయడం జరిగింది. అని, ఆయన ఈ రెండింటిని రెండు కళ్ళుగా చూపి అన్ని వర్గాలకు పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అలాంటి నాయకుడే మరల ముఖ్యమంత్రి అయితే మరింత పాలన అందిస్తారని మీరంతా ఆయనకు మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం గెలుపుకు తోడ్పాడాలని భీమిలి లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని నేను గెలిస్తే నే జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని అప్పుడే మీరు కోరుకున్న మునపటి మా పాలన మరింత బాగుగా అందించడం జరుగుతుంది ఇది మీరు మరవకూడదని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలు తమ సమస్యలును ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి చెప్పుకోగా సమస్యలు విన్న అవంతి త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులు కు ఆదేశాలు జారీ చేయడం జరిగింది సమస్యలు పరిష్కారం కై శ్రీకారం చుట్టిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్థానికులు సంతోషంతో దన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు 1వ వార్డు వైసీపీ శ్రేణులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు సచివాలయం కన్వీనర్ లు గృహ సారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు..

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

బడ్జెట్‌లో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు మొండి చేయి ఇవ్వడం దారుణం అని రాష్ట్ర బడ్జెట్ పై అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. వైకాపీ హాయాంలో తీసుకువచ్చిన ప్రతీ స్కీం ఓ స్కాంగా మారిపోయింది. అర్థిక మంత్రి బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీల ఉంది... పన్నులు పెంచడం తప్పా బడ్జెట్ లో పేదలకు చేసింది ఏమి లేదు... జగన్‌రెడ్డి పాలనలో పన్నుల భారం ధరలు పెంపు, అవినీతి, అక్రమాలు తప్పా పేదల అభివృద్ధి లేదన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు మొండి చేయి ఇవ్వడం దారుణం అని మాజీ శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ ఆరోపించారు. ఈ బడ్జెట్‌లో ఉత్తరాంధ్ర లో ఒక్క సీటు కూడా వైకాపా గెలవదని అన్నారు. వైకాపా హాయాంలో తీసుకువచ్చిన ప్రతీ స్కీం ఓ స్కాంగా మరిపోయిందని ఆరోపించారు ఆర్థిక మంత్రి బుగ్గన బడ్జెట్ అంతా ఆంకెల గారడీల ఉందనీ అన్నారు. జగన్‌రెడ్డి పాలనలో పన్నుల భారం, ధరలు పెంపు అవినీతి తప్పా పేదల అభివృద్ధి లేదు అని అన్నారు. అనకాపల్లి పట్టణం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ 75వేల కోట్ల బీసీల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్ళించి లక్షలాది బీసీలకు తీవ్ర అన్యాయం చేశాడని అన్నారు అఖరికి విద్యార్థులకు ఇచ్చిన ట్యాబులతో కూడా వేయి కోట్లు నాడు నేడు పేరుతో స్కూల్స్‌కి రంగుల పేరుతో 3వేల కోట్లు జగన్‌రెడ్డి అండ్ కో దోచేసారని ఆరోపించారు. మధ్యం నిషేదం పేరుతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు అదే మధ్యంపై వస్తున్న ఆదాయం పై ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆరోపించారు. ఈ బడ్జెట్ లో వైకాపా శ్రేణులకు తప్పా పేదలకు చేసిందేమి లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల ఊబీలో ఏపీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

అప్పుల ఊబిలో ఏపీ అని తెలుగుదేశంపార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి గండి బాబ్జి అన్నారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో బాబ్జి మాట్లాడుతూ ఏపీ బడ్జెట్ కేవలం అంకెల గారడి అని చెప్పారు. ఎఫ్ ఆర్ బి ఎమ్ లిమిట్స్ కూడా దాటిపోయి సుమారు 7లోల మూడు వేల కోట్లు అప్పు చేశారు అని అన్నారు. ప్రజలపై మొత్తం 11లోల కోట్లు అప్పుభారాన్ని మోపారు. సంక్షేమం కోసం 127సార్లు బటన్ నోక్కాను రెండుసార్లు నాకొసం బటన్ నొక్కలేరా అని జగన్ ఆడుగుతున్నారు. అమ్మ ఒడి నాలుగోసారి ఇవ్వలేదు గ్రామీణాభివృద్ధికి ఎక్కడ ఖర్చుపెట్టావో చూపించాలి అని ప్రశ్నించారు. పంచాయితీ నిధులు స్వాహా చేశారు. అని, పోలవరం ప్రాజెక్టు నుంచి విశాఖకు ఇరవై ఐదు టీఎంసీల నీరు కావాలి ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి రెండు వేల కోట్లు ఇచ్చామన్నారు. ఒక్క తట్టపని కూడా చేయలేదు బటర్ నొక్క కుండానే మధ్యం మీద 10వేల కోట్లు సంపాదించాడు దానికి లెక్కా పత్రం లేదుఅని అన్నారు. నాడు నేడు మూడు వేల కోట్లు కేటాయించి వెయ్యి కోట్లు లంచాలే తినేశారు అని ఆరోపించారు. ఆదానీ చేపట్టే హైడ్రోపవర్ కోసం రైవాడ రిజర్వాయర్ కేటాయించారు. యాభై ఎనిమిది వేల కోట్లు లోటు వుంది రెవిన్యూ లోటు 24 వేల కోట్లు వుంది ఏమి చేయాలనుకుంటున్నావో చెప్పాలని డిమాండ చేశారు. వంశధార తోటపల్లి వెంగళరాయసాగర్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద కేంద్రం ఇచ్చిన నిధులు దుర్వినియోగం చేస్తున్నారు అని అన్నారు. ఎలక్షన్ల ముందు ఆరు వేల ఉద్యోగాలిస్తామని మభ్యపెట్టి మోసం చేస్తున్నారు అని అన్నారు.

## గుడ్ మార్నింగ్ నార్త్ కార్యక్రమంలో 48, 49వ వార్డులలో కెకె రాజు పర్యటన

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం లో గుడ్ మార్నింగ్ నార్త్ కార్యక్రమంలో భాగంగా 48, 49వ వార్డుల్లో పరిధి ఊర్వశీ జంక్షన్ బర్మా క్యాంప్, శ్రీనివాసనగర్, ప్రాంతాలలో గురువారం డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు 48వ వార్డు ఇంచార్జి నీలి రవి తో కలసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. ఈసందర్భంగా 2కోట్ల 16లక్షల రూపాయలతో వ్యయంతో నూతనంగా ఊర్వశి జంక్షన్ నుంచి బర్మాక్యాంప్ , శ్రీనివాసనగర్ మధుసూదన్‌నగర్ వరకు నిర్మించిన 40అడుగుల బిటి రోడ్డు పనులను పరిశీలించిరు స్థానికంగా ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకొని వాటిని కూడా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో డిఈ భరణి, ఏఈ లు సాయినాద్ సీనియర్ నాయకులు రాజాన గంగరాజు, రుత్తల రాంబాబు, సబ్బవరపు శ్రీను, శివరాం, అప్పారావు, పి పద్మా, నరేష్, జాన్సన్, భరత్, రాజేష్, కనకమహేష్, జాగరపు అప్పారావు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఉక్కు పోరాటం

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

ఉక్కు పోరాటాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. ఏళ్ల తరబడి విశాఖ జిల్లాలో రాష్ట్రంలో వివిధ దశల్లో ఉద్యమం నిర్వహించిన దశల్లో ఉద య్యమం నిర్వహించిన ఉక్కు పోరాట కమిటీ ఇప్పుడు ఢిల్లీకి పోరాటాన్ని తరలించింది గురువారం జంతర్ మంతర్ వద్ద 400మంది ఉక్కు కార్మికులు ధర్నాకు దిగారు. దేశరాజధాని ఢిల్లీలో మోడీ హఠావో అంటూ నినదించారు. రెండు రోజుల క్రితం ఢిల్లీకి చేరుకున్న అఖిల పక్ష పోరాట కమిటీ నేతలను కలిసి ఉక్కు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి మద్దతివ్వాలని కోరారు. గురువారం జంతర్‌మంతర్ వద్ద ధర్నానున చేపట్టారు. ఎన్నికల వేళ ఉక్కు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని సంకల్పించిన విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటం కమిటీ నేతలు ఢిల్లీలో ఆందోళనను చేపట్టారు ఆర్ఐఎస్ఎల్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని ఉక్కు ఊహాత్మక అమ్మకాలు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని ఉక్కుకు ఇనుప సొంత గనులు కేటాయించాలని నిర్వాసితులక శాస్వత ఉపాధికల్పించాలని ఏళ్ల తరబడి ఉక్కుకార్మికులు నిర్వాసితులు పోరాడుతున్నారు. మరో రెండు నెలల్లో సాధరణ సార్వత్రిక ఎన్నికల సమీపిస్తుండటంతో తమ ఆందోళన ను దేశరాజధానికి మార్చారు. మోడీ ప్రభుత్వ మెడలు వోంచి తమ డిమాండ్ల సాధించుకునేందుకు ఉక్కు పోరాటాన్ని ఉధృతం చేస్తున్నారు ఈ ఆందోళన కార్యక్రమంలో సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మినారాయణ, అఖిల పో పోరాట కమిటీ నాయకులు, డి ఆదినారాయణ, జె అయోధ్యారాం, మంత్రి రాజశేఖర్, కె సత్యనారాయణరావు కరణం సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి సోడదాసి

గోపాలపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః



వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తీవ్ర నిరాశను మిగిల్చిందని, అయిదేళ్ళుగా రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో పయనింపజేస్తున్నామంటూ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ అనడం హాస్యాస్పదంగా వుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సోడదాసి సుధాకర్ ఎద్దేవా చేసారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో కేవలం కొద్ది మందికి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలందరికి అండగా వుంటున్నామని వైకాపా ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. 27 దళిత బలహీనవర్గాల పథకాలను ఆపివేసి వెన్నువిరిచిన వైకాపా పాలకులు దీనికి ఏం సమాధానం చెబుతారన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో భారీ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టినంత మాత్రాన దళితులు గుడ్డిగా నమ్ముతారన్నది భ్రమగానే మిగులుతుందన్నారు. అంకెల గారడీతో చేసిన ఎన్నికల బడ్జెట్‌ను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు. లక్షల కోట్ల రూపాయల అప్పులతో రాష్ట్ర ప్రజల నడ్డి విరిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. చేతి, కులవృత్తుల వారికి కూడా తీవ్ర అన్యాయం చేసారన్నారు. మెగా జాబ్ మేళాలు అంటూ ప్రచారం చేసుకుంటున్న వైకాపా ఆ పార్టీ నాయకులకు వివిధ నామినేటెడ్ పధవులను కట్టబెట్టి ఉద్ధరించుకున్నారు తప్పా నిరుద్యోగ యువకులకు ఎటువంటి న్యాయం చేయలేదని విమర్శించారు.

## జిసిసి టర్నోవర్ రూ.550 కోట్లు : 330 టన్నులు కాఫీ పిక్కలు కొనుగోలు : జిసిసి యం.డి జి.సురేష్‌కుమార్



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

గిరిజన కోఆపరేటివ్ సొసైటీ ఈఏడాది రాష్ట్రస్థాయి టర్నోవర్ రూ.550 కోట్లు కాగా, రూ.440 కోట్లు లక్ష్యం ఇప్పటికి పూర్తి అయ్యిందని జిసిసిమేనేజింగ్ డైరక్టర్ జి.సురేష్‌కుమార్ అన్నారు. గురువారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో శరభవరం, రాజవొమ్మంగిలో వన్‌ధన్‌వికాస కేంద్రాలుపై బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి అధ్యక్షతన గిరిజనులుతో సభలు నిర్వహించడం జరిగింది. శరబవరంలో జరిగిన సభలో యం.డి మాట్లాడుతూ వనధన్ వికాస కేంద్రాల్లో భాగంగా ఎక్కువగా పండే పంటలను అడుగగా జీడిమామిడితోటలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు.జీడిమామిడి పిక్కలు నుండి పప్పులు వేరుచేసే యూనిట్ ఖరీదు రూ.15 లక్షలు కాగా ఐటిడిఏ ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆమిషన్‌నుపెట్టుకోవడానికి భవనం ఉందని గిరిజనులు తెలిపారు. అనంతరం రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ కార్యాలయాన్ని తనిఖీ చేసి అక్కడ నుండి రాజవొమ్మంగి జిసిసి.2 డిపో వద్ద వన్‌దన్ వికాస కేంద్రాలుపై సభను నిర్వహించారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈఏడాది కాఫీ పిక్కలు 1,000 టన్నులు లక్ష్యంలో ఇప్పటికి 330 టన్నులు కొనుగోలు చేసామన్నారు. కాఫీ పిక్కలు కిలో రూ.330 లు వంతున రూ.9 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. మార్చి నెలాఖరు వరకూ కాఫీ పిక్కలు కొనుగోలు చేస్తామన్నారు. గత ఏడాది1,000 టన్నులు కొనుగోలు జరిగిందన్నారు. చెర్రీలు కూడా కిలో 145లు వంతున 1000 టన్నులు కొనుగోలు చేస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో జిసిసికి చెందిన 14 పెట్రోలు బంక్‌లు, 12 గ్యాస్ గోడౌన్లు ఉన్నాయన్నారు. అరకులో మూతపడిన జిసిసి సబ్బులు ప్యాక్టరీపై అడుగగా, ఇప్పటివరకూ జిసిసి సబ్బులను హాస్టల్స్‌కు సరఫరా చేయడం జరిగిందన్నారు.అమ్మఒడి వలన జిసిసికి నగదు రికవరీ లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సబ్బులు తిరిగి కొనుగోలుకు ఆమోదం తెలుపడంతో ప్యాక్టరీని తెరుస్తామన్నారు. రాష్ట్రంలో 200 జిసిసి ఉద్యోగులు భర్తీకి ప్రతిపాదనలు పంపామన్నారు. జెడ్డంగి జిసిసి పెట్రోల్ బంక్ నిర్మాణానికి ఆస్థలం ప్రక్కనే జాతీయ రహదారి నిర్మాణపనులు జరుగుతున్నరీత్యా వారి నుండి పత్రాలు రావాల్సి ఉందన్నారు. గిరిజన ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో వన్‌ధన్ వికాస కేంద్రాలు వినియోగంలోకి తేవడానికి ఐటిడిఏ జిసిసి సంయుక్తంగా కృషి చేస్తున్నట్లు యం.డి.సురేష్‌కుమార్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో యం.డి.సురేష్‌కుమార్, మేనేజర్ జి.విజయలక్ష్మి, సి.సి.సుబ్రమణ్యం, శరభవరం సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి, సూపర్‌బజార్ సేల్స్‌ఉమెన్, దళే మాతయ్యమ్మ, రాజవొమ్మంగి కాంట్రాక్ట్ సేల్స్‌ఉమెన్ లోసుల లక్ష్మి, అక్కౌండెంట్ గౌరమ్మ,, వెలుగు విఓఏ లోతా రామరాజు, శరభవరం జిసిసి సేల్స్‌మెన్ కొమ్మోజు వెంకటరమణ, మర్రిపాలెం డీలరు పొత్తూరి దేవయ్య, గిరిజనులు పాల్గొన్నారు.

## వన్‌దన్ వికాస కేంద్రాలు ద్వారా గిరిజనుల ఆర్థికప్రగతి : జిసిసి యం.డి.సురేష్‌కుమార్


రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త




వన్‌ధన్ వికాస కేంద్రాలు ద్వారా గిరిజనుల పంటలకు గిట్టుబాటుతో ఆర్థిక ప్రగతి చెందవచ్చునని జిసిసి మేనేజింగ్ డైరక్టర్ జి.సురేష్‌కుమార్ అన్నారు.గురువారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామంలో సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి అధ్యక్షతన రాజవొమ్మంగి జిసిసి మేనేజర్‌విజయలక్ష్మి ఆధ్వర్యంలో వన్‌దన్ వికాస కేంద్రాలుపై సభ జరిగింది. ఈసందర్భంగా యండి మాట్లాడుతూ పంటలుపై ప్రస్తావించగా జీడిమామిడి పంట ఎక్కువగా సాగు చేస్తామని గిరిజనులు అన్నారు. జీడిపిక్కలు నుండి జీడిపప్పును వేరుచేసే మిషనరీ రూ.15లక్షలు కాగా, వాటిని ఐటిడిఏ సహాకారంతో ఇవ్వడం జరుగుతుందన్నారు. భవనం కూడా ఉందని గిరిజనులు యండికి తెలిపారు. ఫలసాయాన్ని జిసిసి ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని, అంతే కాకుండా అధిక ధర వస్తే మీరు వేరొకరికి ఇవ్వవచ్చునన్నారు. రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం రాజవొమ్మంగి జిసిసి డిపో.2 వద్ద వన్‌దన్ వికాస కేంద్రాలుపై సభ జరిగింది. జెడ్డంగిలో జిసిసి పెట్రోల్ బంక్ పనులు ప్రారంబానికి జాతీయ రహదారి వారి నుండి పత్రాలు రావాల్సి ఉందన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్ విజయలక్ష్మి, సిసి సుబ్రమణ్యం, సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ లోతా లక్ష్మణరావు, విఓఏ లోతా రామరాజు, అక్కౌండెంట్ గౌరమ్మ, సేల్స్ ఉమెన్లు దళే మాతయ్యమ్మ, లోసుల లక్ష్మి, సేల్స్‌మెన్ కొమ్మోజు వెంకటరమణ, మర్రిపాలెం డీలరు పొత్తూరి దేవయ్య, టైపిస్ట్ వీరభద్రరావు, ముర్ల లక్ష్మి, గిరిజనులు పాల్గొన్నారు.


## వేళాపాళ లేకుండా కలప రవాణా : ప్రయాణికులు ఇబ్బందులు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం కొమరాపురం , వంచంగి మీదుగా సమయపాలన లేకుండా జీడిమామిడి, ఇతర కలప రవాణా జరుగుతుండటంతోవాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆర్‌అండ్‌బి రోడ్డు ఇరుకుగా ఉండటంతో కనీసం వా హనం తప్పించుకొనే అవకాశం లేకుండా పోతుంది, ఈఆర్‌అండ్‌బి రోడ్డుకు ఇరుప్రక్కల తుప్పలు ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించే అవకాశం లేదు. ట్రాక్టరులో పరిమితికి మించి కలప లోడు వెళ్తోంది. అకస్మాత్తుగా ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని గిరిజనులు అంటున్నారు. ఈవిషయంపై సెక్షన్ ఆపీసర్ శిల్పను ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా జీడిమామిడి కలప మాత్రమే అనుమతులుతో వెళ్తుందన్నారు. నిర్ణీత సమయంలో వెళ్ళేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## నేటి నుండి చింతూరు కేంద్రాంగా రేలపండూం మూడురోజుల పాటు కొనసాగనున్న కార్యక్రమాలు



చింతూరు డిశంబర్ 08 ప్రభాతవార్త

చింతూరు కేంద్రంగా శుక్రవారం నుండి రేలాపండూంను మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవటమే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్టు ఎవియస్‌పి జాతీయ ప్రధాన కార్యదర్శి సున్న వెంకటరమణ తెలిపారు. కనుమరుగు అవుతున్న కోయ-గోండి బాషా,సంస్కృతి సాంప్రదాయాలు,ఆటపాటలు,బలసాహిత్యం,పద్యాలు,సామెతలు,కథలు,కోయ చరిత్రలను భావి తరాలకు అందింటమే లక్ష్యంగా రెండు సంవత్సరాలకు ఒక సారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,2013లో ప్రారంభమైన ఈ పండూంను ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి కనివిని ఎరుగని రీతిలో నిర్వహించి సరిహద్దున ఉన్న ఒడిస్సా,ఛత్తీస్‌ఘడ్,తెలంగాణా రాష్ట్రాల నుంచి కూడా భారీ ఎత్తున కళాకారులు,గిరిజన పెద్దలు ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని,ఆదివాసి సమాజం మొత్తం తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏర్పాటు మొత్తం పూర్తి అయినట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమములో ఆయతో పాటు సోడె మురళి తదితరులు పాల్గొన్నారు.

## మంచి మార్కులు సాధించాలి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ..



నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు అప్పారావు గురువారం పిలుపునిచ్చారు. ముందుగా పదవ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సంఘం స్వాగ ఫౌండర్ అయిన కైలాష్ సంఘ అధ్యక్షులైన అప్పారావు ఇతర సిబ్బందితో మన కళాశాలకు వచ్చి విద్యార్థినులకు పరీక్షల పట్ల మంచి మార్కులు ఎలా సంపాదించుకోవాలి ఉన్నత శిఖరాలకు ఎలా అధిగమించాలి అనేది చెప్పడం అనేది పలు సూచనలు చేశారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ప్రిన్సిపాల్ సువర్ణ వారిని అభినందించారు.

## రాత్రి సమయంలో ప్రత్యేక తరగతులు...



నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం పెదబోదుగల్లం హైస్కూలులో హెచ్.ఎం.సి.హెచ్. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎన్‌వీఎస్ ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావులు కలిసి పది విద్యార్థులకు రాత్రిపూట ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దగ్గరుండి చదివిస్తున్నారు.

## షర్మిలమ్మ సభను జయప్రదం చేద్దాం.. కార్యకర్తలకు మేడేటి పిలుపు..



నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

పిసిసి అధ్యక్షురాలు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముద్దుల బిడ్డ వైఎస్ షర్మిలమ్మ రాష్ట్ర పర్యటనలో భాగంగా కాకినాడ జిల్లా తుని, అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డిసిసి ప్రధాన కార్యదర్శి గుమ్మల గోవిందరావు, డిసిసి ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ కార్యకర్తలకు పార్టీ నాయకులకు అభిమానులకు మహిళలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ తల్లి లాంటి పార్టీ అని ఆ తల్లి లాంటి పార్టీని ఆదరించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని మేధావులు, యువకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. కాకినాడ జిల్లా తుని గొల్ల అప్పారావు సెంటర్ వద్ద శుక్రవారం సాయంత్రం సభ జరుగుతుందని ఈ సభలో షర్మిలమ్మ మాట్లాడుతారని చెప్పారు. అక్కడి నుంచి శనివారం నర్సీపట్నం నియోజవర్గం ములగపూడి గ్రామంలో ఉదయం 10గం.కి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటారని కార్యకర్తలు పాల్గొని కోరారు. అక్కడినుండి అరకు పార్లమెంట్లో పార్టీ నియోజవర్గం చింతపల్లి మండల జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. మూడు జిల్లాల్లో జరిగే పర్యటనలో షర్మిలమ్మకు ఘనంగా స్వాగతం పలికేందుకు కార్యకర్తలు సమయత్వం కావాలని శంకర అన్నారు. ఆయనతోపాటు డిసిసి కార్యదర్శి చింతకాయ సింహాద్రి, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు ప్రగడ చక్కెర రావు ఉన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసిన కెఎన్ఆర్



గాజువాక,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

న్యూఢిల్లీలో మాజీ కేంద్రమంత్రి, బీజేపి రాజ్యసభ ఎంపి సుజనా చౌదరిని గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. గాజువాకకు సంబంచిన పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావుతో పాటు యువ మోర్చా జాతీయ కాక్యవర్గ సభ్యులు వంశీయాదవ్ తదితరులు ఉన్నారు.

## మెగా డీఎస్సీ కాదు.. దగా డిఎస్సీ



గాజువాక, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది మెగా డీఎస్సీ కాదని.. దగా డీఎస్సీ అని విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం టిడిపి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. గాజువాక టిడిపి కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నిరుద్యోగులను మోసం చేయడానికి ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఇది మెగా డీఎస్సీ కాదు డీఎస్సీ అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గణేష్ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

9న శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గంటల వరకు మధురవాడ సబ్ స్టేషన్ నందు గల 11కెవి నగరంపాలెం ఫీడర్‌పై మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని గణేష్ నగర్, పోర్ట్ కోలనీ, కళనగర్, బొట్టవానిపాలెం, స్వతంత్రనగర్, డాక్‌యార్డ్ కోలనీ, వాంబే కోలనీ, శ్రీనివాస్ నగర్, అయోధ్య నగర్, ఆర్‌టిసి కోలనీ, మానం ఆంజనేయ కోలనీ, మల్లయ్యపాలెం, నగరంపాలెం మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## జీకేవీధిలో భారీ ర్యాలీ చేపట్టిన గిరిజన సంఘం నాయకులు


### జాతీయ ఉపాధి హామీ వెబ్‌సైట్ పునరుద్ధరణలో అధికారుల నిర్లక్ష్యం తగదు -రెండు సంవత్సరాలుగా 28 గ్రామాల ప్రజలు ఉపాధిని కోల్పోయారు.. అల్లూరి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలి



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

జాతీయ ఉపాధి హామీ వెబ్‌సైట్‌లో 28 గ్రామాల ప్రజల జాబితా గత రెండు సంవత్సరాలుగా మాయమైనప్పటికీ జాబితాను పునరుద్ధరణ చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనని గిరిజన సంఘం నాయకులు అన్నారు. గురువారం జికేవీది కేంద్రంగా పూజారి పాకలు గ్రామం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీగా చేరుకొని ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు మాట్లాడుతూ రెండేళ్లుగా ఉపాధి హామీ వెబ్‌సైట్‌లో 28 గ్రామాల జాబితా కనుమరుగు కావడంతో గిరిజన ప్రజలు ఉపాధిని కోల్పోయారని పలుమార్లు పత్రికల ద్వారా అధికారులకు తెలియజేసి నప్పటికీ పునరుద్ధరణ కార్యచరణపై నిర్లక్ష్యం వహించారని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల పివిటీజీలకు విడుదల చేసిన గృహాల నిర్మాణం ఉపాధి హామీ పనులకు అనుసంధానం చేయడంతో వెబ్‌సైట్‌లో లబ్ధిదారుల జాబితా లేకపోవడంతో మంజూరైన గృహాల నిర్మాణం ఏ విధంగా చేపట్టాలో అర్థం కాక అనేకమంది పివిటీజీలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అర్హులుగా ఉండి కూడా ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారని ఆయనన్నారు. ఉపాధి కోల్పోయిన గిరిజన ప్రజల స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని ఈ అంశంపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ తక్షణమే స్పందించి వెబ్సైట్లో మాయమైన జాబితాను పునరుద్ధరించి దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కొర్ర బాలయ్య, కార్యదర్శి ముర్ల చంటిబాబు, గెమ్మెలి పరమేశ్వరరావు, బాబురావు, వివిధ గ్రామాల జాతీయ ఉపాధి హామీ బాధితులు పాల్గొన్నారు.

## రాజయ్యపేటలో టిడిపి..



నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజయ్యపేట గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు అధ్యర్యంలో గురువారం బోయపాడు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని బూత్ ఇన్‌చార్జ్ సిరిపల్లి అప్పలరాజు అధ్యర్యంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రూపొందించిన మేనిఫెస్టోను ఇంటింటికి తెలిపారు.

## అల్లూరి నింపిన ఉద్యమ స్పూర్తిని ఎస్టీ కమిషన్ ఆచరిస్తుంది..

### పార్కును సందర్శించిన ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.శంకర్రావు



గొలుగొండ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

గొలుగొండ మండలం ఏఎల్ పురం అల్లూరి సీతారామ రాజు స్మారక పార్కును సందర్శించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకర్రావు. మండలంలో ఎస్టీ విద్యార్థి విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఘటనపై మండలానికి విచ్చేసిన చైర్మన్ శంకర్రావు అల్లూరి పార్కును సందర్శించారు. పార్కులో అల్లూరి సీతారామరాజు, గంటం దొర సమాధులపై పుష్పగుచ్ఛాల నుంచి నివాళులు అర్పించారు. అక్కడే ఉన్న అల్లూరి తల్లి విగ్రహానికి పూలమాలవేసి స్మరించారు. ఇంతటి ఉద్యమ స్పూర్తిని నింపిన మహనీయుడు అల్లూరి అని కొనియాడారు. అనంతరం మాట్లాడుతూ గిరిజనులలో అల్లూరి నింపిన ఉద్యమ స్పూర్తితోనే ఎస్టీ కమిషన్ పోరాడుతుందని అన్నారు. పార్కు అభివృద్ధికి ఇక్కడ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు. స్థానిక సర్పంచ్, వైసిపి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాతతో స్థానిక సమస్యలపై మాట్లాడారు. చైర్మన్ వెంట ఆర్డీఓ జయరాం, సర్పంచ్ లోచల సుజాత, డిటి ఆనందరావు తోపాటు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగలారా ఎస్టి వాల్మీకి జాబితాలో తమను చేర్చాలనే మీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి

### భారత ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజుబాబు



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

ఏజెన్సీలో మాదిగలుగా చలామణి అవుతున్న తమను ఎస్టీ వాల్మీకులుగా గుర్తించాలని నిర్ణయాన్ని తక్షణమే మాదిగ సంఘాలు వెనక్కి తీసుకోవాలని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజుబాబు అన్నారు. మన్యంలో మాదిగల ర్యాలీని ఉద్దేశించి ఆయన స్పందిస్తూ భారత దేశంలో దళితులకు 15 శాతం, గిరిజనులకు 6 శాతం రిజర్వేషన్ ఉండగా, దేశంలో కొన్ని కులాలను ప్రభుత్వం దొడ్డిదారిలో గిరిజన జాబితాలోకి చేర్చడం వల్ల నిజమైన ఆదివాసీలు తీవ్రంగా నష్ట పోతున్నారని ప్రస్తుతం బిసీ వర్గంలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ముందున్న బోయవాల్మీకులను, బెంతి ఒరియాలను గిరిజన జాబితాలో చేర్చాలని తెదేపా, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాలు, తెలంగాణాలో తెరాస ప్రభుత్వం 11 కులాలను గిరిజన జాబితాలో కలపాలని అసెంబ్లీలో తీర్మాణాలు చేసి కేంద్రానికి పంపడంతో రెండు తెలుగు రాష్ట్రాలలో ఆదివాసీలు తీవ్ర స్థాయిలో నిరసనలు, ర్యాలీలు చేపట్టారని ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసేతరులకు హక్కులు నిషేధమని రాజ్యాంగంలో స్పష్టంగా ఉందని రాజ్యాంగంలో నిషేధమన్న పదం చాలా పెద్దదని అన్నారు. ఇప్పటికే కొంతమంది ఆదివాసేతరులు ఏజెన్సీలో హక్కులు కావాలని హైకోర్టుకు లేఖ వ్రాయడంతో మొదలైనా పోరాటం వల్ల ఏజెన్సీలో ఉంటున్న పేదలైన ఆదివాసేతరులు భయం గుప్పెట్లో బ్రతుకుతున్నారన్నారు. ఆదివాసేతరులు మైదానం నుండి మన్యానికి వ్యాపారం నిమిత్తమో, బ్రతుకు తెరువు కోసమో వచ్చిన వారిలో కొంతమంది ఇప్పటికి రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి, అలాంటి వారి పరిస్థితి చూసి ఆదివాసీలు జాలిగానే ఉన్నారు కానీ కొంతమంది తమ పబ్బం గడుపుకోవడం కోసం ఏజెన్సీలో ఉన్న చోటా మోటా నాయకుల నుండి బడ నాయకుల వరకు ఎలా వారి గుప్పెట్లో పెట్టుకొందామని ఆలోచిస్తూ, మన్యంలో గల ఆదివాసీల సంస్కృతి,సాంప్రదాయాలలో, వేషభాషలలో, ఆచార వ్యవహారాలలో, రాజకీయాలలో, ఆర్థిక వ్యవహారాలలో ఆఖరికి కుటుంబ వ్యవస్థలలో కూడా తల దూర్చి అడ్డదిడ్డంగా, అక్రమంగా సంపాదిస్తున్న ఆదివాసేతరులు ఉన్నారని నిజానికి ఆదివాసీలు తమ పనితాను చేసుకొంటుంటే కొంతమంది డబ్బు మదంతో రెచ్చగొట్టడంతో పాటు మన్యంలో ప్రశాంతతే కుండా పోయిందని దాంతో రాజకీయ పార్టీలు కూడా ఓట్ల కోసం ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నాయన్నారు. ఆదివాసీలు, ఆదివాసేతరుల మధ్య ఇప్పటికే షెడ్యూల్డ్ ప్రాంతంలో హక్కులు, చట్టాల కోసం గొడవలు జరుగుతున్న సమయంలో, ఆదివాసేతరులకు ఎటువంటి హక్కులు లేని ప్రాంతంలో ర్యాలీ చేయడానికి పోలీసులు అనుమతులు ఇవ్వకూడదని ఆయన కోరారు. మాదిగ కులమే కాదు,ఏ ఇతర కులాల్ని కూడా గిరిజన జాబితాలో కలపడానికి భారత్ ఆదివాసీ పార్టీ వ్యతిరేఖిస్తుందని, మిగతా రాజకీయ పార్టీలు, ఆదివాసీ ఉపజాతి సంఘాలు కూడా వ్యతిరేఖించాలని ఆయన డిమాండ్ చేసారు.

## ప్రేరణ ద్వారా గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

### 250 మంది ఉద్యోగాలకు ఎంపిక -ఆదర్శంగా నిలుస్తున్న మహిళలు



పాడేరు,ఫిబ్రవరి8,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల నిరుద్యోగ గిరిజన మహిళలకు కమ్యూనిటీ పోలిసింగ్‌లో భాగంగా టాటా ఎలక్ట్రానిక్ సంస్థ నందు టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగాల నియామక కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తూహీన్ సిన్హా అధ్వర్యంలో జరిగాయి. ఇందులో భాగంగా పాడేరు విఆర్ ఫంక్షన్ హాలులో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రేరణ అనే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ తూహీన్ సిన్హా మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగ యువత ఉన్నత చదువులు చదువుకున్నప్పటికీ సరైన మార్గనిర్దేశకం, నైపుణ్యం లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారని, వీరందరికీ కూడా స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రేరణ అనే కార్యక్రమం ద్వారా వివిధ రకాల కోర్సులను ఉచితంగా ఏర్పాటు చేసి స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ప్రశాంతి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సహకారంతో ప్రేరణ కార్యక్రమం ద్వారా టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థ నందు టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగాల నియామకం కోసం అల్లూరి సీతారామరాజు జిల్లాలో నాలుగు వేర్వేరు ప్రాంతాలలో వేర్వేరు తేదీలలో నిర్వహిస్తున్నామన్నారు. 10న రంపచోడవరం 12న ఏటపాకలో నందు ఉద్యోగ నియామక ప్రక్రియలు నిర్వహించబోతున్నామన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో గల అన్ని మండలాలలో అర్హులైన గిరిజన మహిళల కోసం విస్తృతంగా ఈ ఉద్యోగ అవకాశాలను వివరిస్తూ పోస్టర్లు, పాంప్లెట్లు, బ్యానర్ల రూపంలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ఎస్పీ ఆదేశాలు మేరకు అదనపు ఎస్పీ కె.ధీరజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం గురువారం పాడేరులో నిర్వహించారు. పాడేరు నందు ఉద్యోగాల గురించి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఉద్యోగ నియామక ప్రక్రియకు పాడేరు, జిమాడుగుల, డుంబ్రిగూడ, అరుకు, అనంతగిరి, పెదబయలు, ముంచింగిపుట్టు మండలాల నుండి సుమారు 320 మంది గిరిజన యువతులు హాజరవగా, అందులో 250 మంది టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థ నందు టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఇదే విధంగా గత సంవత్సరం నిర్వహించిన నియామక ప్రక్రియలో 74 మంది మహిళలు టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికై, ప్రస్తుతం టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థ నందు ఉద్యోగాలు చేసుకుంటున్నారని ఎస్పీ తెలిపారు. ఎంపికైన వీరందరినీ కూడా తమిళనాడు రాష్ట్రం, హెూసూర్ టౌన్ నందు గల టాటా ఐ ఫోన్ తయారీ కంపెనీకు ఉద్యోగాల కోసం పంపించడం జరుగుతుందన్నారు. అన్ని అలివెన్సులూ కలుపుకొని వీరు నెలకు సుమారు. రూ.18 వేల జీతం ఎవ్వనున్నారాన్నారు. అలాగే వీరందరికీ టాటా కంపెనీలలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగస్తుల వలె పి.ఎఫ్, మెడికల్ ఫెసిలిటీ, ఇతర బెనిఫిట్స్ కల్పించడం జరుగుతుందని టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. సీతారామరాజు జిల్లా ఎస్పీ తూహీన్ సిన్హా మాట్లాడుతూ గిరిజన యువత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసే ఐ ఫోన్ తయారీ విధానంలో భాగం అవ్వడం గొప్ప అవకాశం అని అన్నారు. ఈ ప్రాంతంలోని ఆడపిల్లలందరికీ ఈ మహిళలు ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ ప్రాంతంలో విద్య, ముఖ్యంగా బాలికల విద్య జీవితాలను ఎలా మారుస్తుంది అనేదానికి ఈ బాలికలు ఉదాహరణలుగా ఉంటారన్నారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను విద్యలో ప్రోత్సహించడానికి ఒక అవకాశంగా ఉపయోగించగలరు. ఇది ఇక్కడి సమాజంలో బాల్య వివాహాల తగ్గింపు, ఫలితంగా వచ్చే ఆరోగ్య సమస్యలపై కూడా ప్రభావం చూపుతుంది. కమ్యూనిటీ పోలీసింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలను గిరిజన యువత అందరూ సద్వినియోగం చేసుకుని ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలపై పాటల పోటీలు



పాడేరు,ఫిబ్రవరి8,ప్రభాతవార్త

ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించే క్రమంలో గిరిజన కళాకారులను ప్రోత్సహించేందుకు ఆదివాసి మిత్ర స్వచ్ఛంద సంస్థ పాటల పోటీలను నిర్వహిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆదివాసీ సంగీతం మరుగున పడే ప్రమాదం ముంచుకొస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన ఆదివాసీ మిత్ర పాటల పోటీల నిర్వహణకు నడుం బిగించింది. పోటీల్లో పాల్గొనే ఆదివాసీ ఔత్సాహిక గాయని, గాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ కార్యదర్శి మన్మధ రావు కోరారు. ఆదివాసీ సంస్కృతి, జీవన విధానం, ఆదర్శ గ్రామాలు, మహిళా ఔన్నత్యం, ఉపాధి, వలస, రహదారి సమస్యలు, గిట్టుబాటు ధర, దళారుల మోసం, ప్రభుత్వ పథకాలు అందకపోవటం, పోడు భూములకు పట్టాల వంటి సమస్యలను ప్రస్తావిస్తూ రాసే పాటలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. వీటిని పేపరుపై రాసి, లేదా వాట్స్‌ప్ ద్వారా పాడి పిబ్రవరి 25వ తేది లోపు ఆదివాసీమిత్ర, పాడేరు చిరునామాకు పంపగలరు. ఉత్తమమైన పాటలను ఎంపిక చేసి వాటితో ఆల్బమ్ చేయబడుతుంది. ఉత్తమ గాయని, గాయకులకు ఆదివాసి మిత్ర వార్షికోత్సవం రోజున బహుమతి ప్రధానం చేయబడుతుంది. మరిన్ని వివరాలకు 7569966536, 6304983992 నెంబర్లకు సంప్రదించగలరు.

## గర్భశోకం తీర్చలేనిది..

### విద్యార్థి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం : రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకర్రావు



గొలుగొండ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం జోగుంపేట ఎస్సీ హాస్టల్లో ఏడో తరగతి విద్యార్థి దావీద్ రాజు మృతిపై రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకర్రావు కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం మండలానికి విచ్చేసిన ఆయన ముందుగా విద్యార్థి మృతి చెందిన హాస్టల్‌ను సందర్శించారు. అక్కడ పరిస్థితులను పరిశీలించి సంఘటన జరిగిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థి సొంత గ్రామమైన పాత మల్లంపేట పంచాయితీ శివారు బుడ్డడపాడు గ్రామంలో విద్యార్థి ఇంటి వద్దకు చేరుకున్నారు. అక్కడ విద్యార్థి దావీద్ రాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడితే గర్భశోకం తీర్చలేనిదని కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించి మిగిలిన పిల్లలకు విద్యా సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. మరణం తీరని లోటేనని దావీద్ రాజ్ తల్లిదండ్రులను ఓదార్చారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విలేకరులతో మాట్లాడుతూ దావీద్ రాజ్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకొని ప్రభుత్వం ద్వారా ఇచ్చిన హామీలను అమలు జరిగేలా చూస్తానని అన్నారు. ఇప్పటికే ఆర్డీవో జయరాం విద్యార్థి తల్లిదండ్రులకు భూమి ఇస్తామని, ప్రభుత్వ సహాయం అందిస్తామని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీలనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కమిషనర్ అన్నారు. అనంతరం గిరిజనుల స్థానిక సమస్యలను వివిధ సంఘాల ప్రతినిధులు చైర్మన్ శంకర్రావుకు వివరించారు. అలాగే బుడ్డడపాడు గిరిజనులు ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములు కొంతమంది పేరున డి పట్టాలుగా నవోదయ ఉన్నాయని వీటిని రద్దుచేసి స్థానికులకే పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అంతకుముందే పాత మల్లంపేట సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి విద్యార్థి దావీదు రాజు కుటుంబానికి ఇచ్చిన హామీలతో కూడిన పత్రాలను కమిషనర్‌కి అందజేశారు. అక్కడి నుంచి వస్తుండగా చంద్రయ్యపాలెం గిరిజనులు తమ సాగు చేసుకుంటున్న భూములు వేరొక పేరున పట్టాలు పొందారని కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కమిషనర్ వెంట ఆర్డిఓ జయరాం, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైసిపి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షురాలు లోచుల సుజాత, వైస్ ఎంపీపీ జక్కు నాగమణి,డిటి జి ఆనంద్ రావు, ఏఎస్ డబ్ల్యూ శ్యామల, వివిధ సంఘాల నాయకులు, స్థానిక నాయకులు గెడ్డం ఆనంద్, నానాజీతోపాటు గ్రామ పెద్దలు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రూ.5.20 కోట్లతో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన

### గిరిజన గ్రామాల అనుసంధానమే వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర





ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలంలో రూ.5.20 కోట్లతో చేపట్టనున్న రహదారుల నిర్మాణ పనులకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర గురువారం శంకుస్థాపన చేశారు. కుముడ పంచాయతీ కెందుగుడా నుంచి శిరిలిమెట్ట వరకు రూ.3.20 కోట్లతోనూ బూసిపుట్టు పంచాయతీ పరిధిలోని తుడుమురాయి నుంచి సరియపల్లి వరకు రూ.80 లక్షలతోనూ, ఏనుగురాయి పంచాయతీ పరిధిలోని పంచాయతీ సర్పంచ్ నర్సింగరావు ఎంపీటీసీ సుబ్బలక్ష్మీ ఆధ్వర్యంలో గాదెలబురుగు ప్రధాన రహదారి నుంచి అలడముల వరకు రూ.1.20కోట్లతో చేపట్టనున్న రహదారుల నిర్మాణ పనులకు సుభద్ర కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో చాలా గ్రామాలకు రహదారులు లేని పరిస్థితి ఉందని తెలిపారు. ప్రతి గ్రామానికి రహదారి నిర్మాణం చేసి మండలాలతో అనుసంధానం చేసే విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందని తెలిపారు. ఇప్పటికే అనేక గ్రామాలలో నూతన రహదారుల నిర్మాణం జరిగాయని.. కొన్ని జరుగుతున్నాయని.. భవిష్యత్తులో మిగిలిన అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం ఏర్పాటు చేసి తీరుతామని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గిరిజన సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించారని ఇదివరకు అభివృద్ధి చూడని పల్లెలు, సంక్షేమం చూడని కుటుంబాలు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో చూడగలుగుతున్నాయని తెలిపారు. గిరిజన ప్రాంతంలో ఆదివాసి బిడ్డలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకూ పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం పని చేస్తుందని కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆదివాసి ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు నిరంతరం ఆలోచన చేస్తూనే ఉందన్నారు. ఈ రోజు ముంచంగిపుట్టు పంచాయితీలో రూ.5.20 కోట్లతో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. వరుసగా ఈ మండలంలో రహదారుల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని ఇవి త్వరితగతిన పూర్తి చేసేందుకు కూడా అధికారులు రంగం సిద్ధం చేశారన్నారు. మొన్న సోమవారమే ఈ మండలంలో బంగారపుట్టు పంచాయతీ మాలగుమ్మి నుంచి బి.బాదిపుట్టు వరకు రెండు కోట్లతో నిర్మించిన బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ గురువారం కొత్తగా రూ.5.20 కోట్లతో నూతన రహదారుల నిర్మాణానికి పూనుకున్నట్లు తెలిపారు. ఆదివాసి బిడ్డల జీవన స్థితిగతులను మార్చేందుకు జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలను ప్రవేశ పెడుతూనే మరోపక్క అభివృద్ధిని వేగవంతంగా చేస్తున్నారన్నారు. ఒకపక్క పాఠశాలలు, వైద్య రంగానికి సంబంధించి పిహెచ్‌సిలు, రహదారుల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూనే మేనిఫెస్టోలో చెప్పినటువంటి నవరత్నాలను రూపంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నటువంటి నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఇదివరకు ఏ ప్రభుత్వాలు కూడా ఈ తరహా పాలన చేసి ఉంటే ఆదివాసీల జీవన విధానం ఇలా ఉండేది కాదని తెలిపారు. అందుకే జగన్మోహన్ రెడ్డి గిరిజనుల పక్షాన పాలన అందించాలని వారి ఆర్థిక పురోభివృద్ధికి ప్రభుత్వం చేసే కార్యక్రమాలు తోడ్పాటు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రతి పథకం ప్రతి కార్యక్రమం రూపొందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపిపి భాగ్యవతి కుముడ సర్పంచ్ మఠం ముత్తమ్మ, ఎంపీటీసీ రాములమ్మ, బూసిపుట్టు సర్పంచ్ కిల్లో రాజులమ్మ, ఏనుగురై సర్పంచ్ నర్సింగరావు వైఎస్ఆర్సిపి జిల్లా జెసిఎస్ కన్వీనర్ అరబీరు జగబంధు, సుజన కోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, జోలాపుట్ ఎంపీటీసీ కమల, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్, మండల జెసిఎస్ కన్వీనర్ కొండలరావు, వైఎస్ఆర్సిపి నాయకులు అర్జున్, రాంప్రసాద్, సాధురం, పాంగి పద్మారావు, జి.రాంప్రసాద్, భాస్కరరావు, సోషల్ మీడియా కన్వీనర్ పులి రాజు, పిత్ బాస్, సూరిబాబు, నాగేశ్వరరావు, మంగ్లన్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు ఖండించండి...

### ఆశ వర్కర్లను కనీస వేతనం నెలకు రూ.26వేలు జీతాలు పెంచాలి : సీఐటీయూ, గిరిజనసంఘం డిమాండ్



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న పుడు ఎన్నికలు ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.26 వేలు పెంచుతామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత జీతాలు పెంచకుండా తీవ్రంగా మోసం చేశాడని రాష్ట్ర వ్యాపితంగా గురువారం ఆశ వర్కర్లు యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో చలో సీఎం క్యాంప్ కార్యాలయంలో సిహెచ్‌డబ్ల్యుఓ ఆశవర్కర్లను కనీసవేతనాల కోసం విజయవాడలో శాంతి యూతంగా ధర్నా చేసి నిరసన ప్రదర్శనలు నిర్వఇంచాకుండా జగన్ రెడ్డి ప్రభుత్వం సీఐటీయూ గిరిజనసంఘం నాయకులను పోలీసులను ప్రయోగించి ముందస్తు అక్రమ నోటీసులు ఇచ్చే హౌస్ అరెస్టులు చెయ్యటం చాలా దుర్మార్గమనీ ఆదివాసీ గిరిజనసంఘం నాయకులు ఎం.ఎం.శ్రీను సీఐటీయూ నాయకులు కొర్ర శంకర్‌రావు లక్మిపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైసీపీ జగన్ ప్రభుత్వం అన్నికలు ముందు ఇచ్చిన హామీ నెరవేర్చమని అడిగితే అక్రమంగా కేసులు పెట్టి తీవ్రంగా ఇబ్బందులు గురి చేస్తున్నారని మండి పడ్డారు. తక్షణమే.జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 26000.వేలు సిహెచ్‌డబ్ల్యుఓలకు ఆశా వర్కర్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేనియెడల జరగబోయే ఎన్నికల్లో చిత్తుచితుగా ఓడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌డబ్ల్యుఓలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పార్టీసీనియర్ నేతలను పక్కనపెట్టటం ఎంతవరకు సమంజసం...

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



అరకు ఎమ్మెల్యే పాల్గుణ జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్‌లు పార్టీ సీనియర్ నేతలను పక్కనపెట్టటం ఎంతవరకు సమంజసం అని వైసీపీ పార్టీ సీనియర్ నేతలు కూడా మత్య లింగం మాజీ ఎంపిటిసి కీముడు గాసి రావు జోలపుటు మాజీ ఎంపీటీసీ జర్లోయ్ రామచందర్‌లు అన్నారు. గురువారం వైసిపి పార్టీ సీనియర్ నేత కూడా మత్స్యలింగం ఆదివారంలో మండల కేంద్రంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ మండల సీనియర్ నాయకులు మాట్లాడుతూ వైసిపి పార్టీ పుట్టినప్పటి నుండి జెండాలు మోసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసినటువంటి పార్టీ సీనియర్ నాయకులకు అరకు ఎమ్మెల్యే పాల్గుణ జిల్లాచైర్మన్ సుభద్ర వైసీపీ పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరావు పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. పార్టీ కోసం పనిచేయునటువంటి వైసీపీ పార్టీలో కొత్తగా చేరిన వారికి ఏ విధంగా ప్రాథమిక ఇస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో పార్టీ మనుగడ ప్రశ్నార్థక మారినప్పుడు ఎవరు ముందుకు రాలే దని పార్టీ బలోపేతానికి మండలంలోని 23 పంచాయతీలు తిరిగి తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేర లక్ష్యంతో ఎంతో కృషి చేసినటువంటి పార్టీ సీనియర్ నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలకు ఎమ్మెల్యే చైర్మన్ పార్టీ అధ్యక్షులు పట్టించుకోకపోవడం రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి కష్టమేనని వారు అన్నారు. వైఎస్సార్సీపి పార్టీ కేడర్‌ను కలుపుకొని వెళ్ళటం లేదనిఇది మీకు తగదని వారు ఆ ముగ్గురు నేతలకు సూటిగా ప్రశ్నించారు. క్రింది స్థాయి పార్టీ నాయకులు అభిమానులు ఉంటేనే మీలాంటి వారికి పదవులు వస్తుందనిగుర్తుపెట్టుకోవాల్సిన అవసరం మీకు ఎంతైనా ఉందని వారు సృష్టిగా ప్రశ్నించారు. 2024లో జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి చేయాలంటే మండలంలో గల పార్టీ సీనియర్ నేతలను మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లకు ముఖ్య నేతలకు కలుపుకొని పోవలసిన అవసరం ఎంతైనా ఉందని అది ఎమ్మెల్యే జిల్లా చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు ఆలోచన చేసి గుర్తుపెట్టుకోవాలని వారుహితవు పలికారు. సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వి.రమేష్ పెద్దగూడ ఎంపీటీసీ టీ.గణపతి సర్పంచ్ మండి బాబురావు వైసీపీ పార్టీ నేతలు దేవా పాప రాయుడు బాబురావు జగన్నాధం వైకుంటారావు రామారావు కోటి బాబు వైఎస్సార్సీపి సర్పంచులు, ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి సీనియర్ నేతలు కార్యకర్తలు వైసిపి అభిమానులు పాల్గొన్నారు.

## బుసుపుట్టు, కుముడ పంచాయితీల్లో టీడీపీ రెబల్ అభ్యర్థి సివేరి అబ్రహాంకు ఘనస్వాగతం

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం మారుమూల ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థి సివేరి అబ్రహాంకు ఘనస్వాగతం లభిస్తుంది. రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అబ్రహం గ్రామాల్లో విస్తృతంగా పర్యాటిస్తు తనకు మద్దతు తెలపాలని ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా గురువారం ముంచంగిపుట్టు మండలం బుసిపుటు పంచాయితీ సంతవిధి, సూల్తన్ పుట్టు, బుసుపుట్టు, కుమడ పంచాయతీ కిముడు పుట్టు, సిర్లిమెట్ట, డెంగగు, దొరగుడ, పిట్టగుడ, తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి దివంగత నేత సివేరి సోమ, సివేరి అబ్రహం గిరిజనులకు చేసిన సేవలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గిరిజనులతో సమావేశం ఏర్పాటు చేసి అబ్రహం మాట్లాడారు టీడీపీ రెబల్ అభ్యర్థిగా వచ్చే సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసి, మీ అందరి ఆశీర్వాదం, మద్దతుతో విజయం సాదిస్తానని చెప్పారు. టీడీపీ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశామని చివరికి తమకు కాదని వేరే పార్టీ నుండి వచ్చిన వ్యక్తి కి ఏకపక్షంగా టిక్కెట్ ప్రకటించడంతో తమ కుటుంబ శ్రేయభిలేషులు, అనుచరగణం, కార్యకర్తలు, ప్రజల నిర్ణయం మేరకు తాను రానున్న ఎన్నికల్లో అరకు అసెంబ్లీ నుండి టీడీపీ రెబల్ అభ్యర్థి గా పోటీ చేయడానికి నిర్ణయించుకున్నట్లు అబ్రహం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రెబల్ నాయకులు అరకు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు,మాజీ మండల అధ్యక్షుడు నిలకంఠపాత్రో, మాజీ సర్పంచ్ తైసభ త్రినాథ్, అరకు పార్లమెంట్ రైతు సంఘం ఉపాధ్యక్షుడు కూడా బుషణ్, హుకుంపేట మండల తెలుగు యువత అధ్యక్షుడు కామేశ్వరరావు, టిడిపి రెబల్ కార్యకర్తలు కిముడు రాందాసు, రఘునాథ్, సుబ్రహ్మణ్యం, గోపాల్ రావు, మధు, పంచాయతీ నేతలు జాంబ్రి, వేంకట్‌రావు, కామేశ్వరరావు, రాందాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు భూసార పరిరక్షణపై అవగాహన

పాచిపెంట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



విద్యార్థులు నేల నీరు పోషకాలు పంటలు వాటిపై విద్యార్థి దశ నుంచి పెంచుకోవాలని భూసార పరిరక్షణను ఒక ఉద్యమంగా స్వీకరించాలని పార్వతీపురం మన్యం జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆర్.శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో సరాయవలస ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలో భూసార పరీక్షలు భూసార పరిరక్షణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచక్షణ రహితంగా ఎరువులు వాడటం సరైన సాగు విధానాలను పాటించకపోవడం ఏళ్ళ తరబడి ఒకే పంట పండించడం సేంద్రీయ ఎరువులు పచ్చి రొట్ట విత్తనాలు వేయకపోవడం వంటి అనేక కారణాల వల్ల భూసారం పూర్తిగా క్షీణించినదని దానివల్ల పంటలలో అనేక పోషకాలు లోపించడం వల్ల ఆహారాన్ని తీసుకోవడం వల్ల మనుషులలో పోషక లోపాలు విస్తరిస్తున్నాయని ఇప్పటికైనా మేల్కొని భూసార పరీక్షలు జరిపి వాటికి అనుగుణంగా ఎరువులు నాటడం పంటల పండించడం వంటి వాటి మీద రైతులలో అవగాహన కల్పించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. విద్యార్థి దశ నుంచే వీటిపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మరికొన్ని చోట్ల ఎందుకు సరిగా పెరగట్లేదు అన్న విషయాన్ని కూలంకశంగా పరిశీలించాలని గ్రీన్ ఆర్మీ విద్యార్థులు దీనిపై మరింత దృష్టి పెడితే భూసార పరిరక్షణ భూసార పరీక్షల అవశ్యకత సులువుగా అర్థమవుతుందని తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముఖరాజు మాట్లాడుతూ భూసార పరిరక్షణలో ప్రదానమైనది సేంద్రీయ పదార్థమని ప్రకృతి సేద్య పద్దతుల ద్వారా సేంద్రీయ పదార్థాన్ని పెంపొందించడం ద్వారా నవధాన్యాలు సాగు చేపట్టడం ద్వారా పంట మార్పిడి అంతర్ పంటలు సాగు ద్వారా భూసారాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. తదుపరి వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు మట్టి నమూనాలు తీసి విధానం భూ ఆరోగ్య కార్డులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వేసి విధానం అవశ్యకతను వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ ప్రొగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎలు సాయి గణేష్, దినేష్, ప్రకృతి సేద్య సిబ్బంది కళాశాల అద్యాపకులు పాల్గొన్నారు.

# బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీనే : మాజీ ఎమ్మెల్యే కోళ్ళ

శృంగవరపుకోట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా అంకెల గారడీనే అన్నట్లు ఉందని మాజీ ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి తెలిపారు. గురువారం ఎస్.కోటలోని అన్నా క్యాంటీన్ వద్ద కోళ్ళ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుగ్గన బడ్జెట్ అంచనాలు కొండంత ఖర్చులు పేసరంతలా ఉన్నాయన్నారు. 13 వేల కోట్ల రెవెన్యూ లోటును 44 వేల కోట్లకు, 35 వేల కోట్ల ద్రవ్య లోటును 60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదేనని తెలిపారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్‌లో కొత్త అంశాలు ఏమీ లేవని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అప్పులు 11.58 లక్షల కోట్లకు చేరిందన్నారు. అప్పులు ఆంధ్రప్రదేశ్‌గా ఏపీని మార్చేశారన్నారు. ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీలను గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అద్యక్షుడు జీ.ఎస్.నాయుడు, ఎస్.కోట పట్టణ పార్టీ అద్యక్షుడు కోనేదం మల్లేశ్వరరావు, మాజీ వైస్ ఎంపిపి నానిగిరి రమణాజీ, జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ, రాష్ట్ర ఐటిడిపి కార్యదర్శి చక్కా కిరణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు జాతీయ నులిపురుగుల దినోత్సవం

రామభద్రపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సచివాలయ పరిధిలో ఉన్న రామభద్రపురం వన్ అంగన్వాడీ కేంద్రం, రెండవ అంగన్వాడీ కేంద్రం, తాతాపురం, జన్నివలస, కొట్టక్కి, రొంపల్లి, గొల్లలపేట అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 9వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవంను ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది విజయవంతం చేయాలని వైద్యాధికారి దిలీప్ కుమార్ కోరారు. ఆయన బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ 1-5 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో 5-19 సంవత్సరాల పిల్లలకు పాఠశాలలో డీవార్మింగ్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. 4,237 మంఇ పిల్లలకు ఈ డీవార్మింగ్ మాత్రలు పంపిణీ చేసేందుకు లక్ష్యంగా తీసుకున్నామన్నారు. ఈ మాత్రలు మధ్యాహ్నం భోజన సమయంలో చప్పరించి మింగించాలని, రక్తహీనత నివారణకు, చదువుపై ఏకాగ్రత, పోషక విలువలను పెంచుటకు ఈ మాత్రలు దోహదపడతాయన్నారు. డీ వార్మింగ్ మాత్రలు దోహదపడతాయన్నారు. డీ వార్మింగ్ మాత్రలు తీసుకోవడానికి అంగన్వాడీ కేంద్రాలకు అలాగే పాఠశాలలకు పిల్లలను తీసుకెళ్ళాలని తల్లిదండ్రులను కోరుతున్నామన్నారు. మిగిలిపోయిన పిల్లలు ఉన్నట్లయితే ఈ నెల 16వ తేదీన ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తామన్నారు.

# టిడిపితోనే బిసిల సంక్షేమం సాధ్యం : పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

నెల్లిమర్ల,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



తెలుగుదేశం ప్రభుత్వంతోనే బిసిల సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు.ఆ పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం జయహో బిసి సదస్సు జరిగింది. ఈ సందర్బంగా మండల కమిటి అద య్క్షుడు కడగల ఆనంద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సభకు బంగార్రాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో బంగార్రాజు మాట్లాడుతూ రాజకీయల్లో బిసిలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది ఎన్‌టిఆర్ చంద్రబాబునాయుడేనని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసిలకు తెలుగుదేశం పార్టీ అధిక ప్రాధాన్యం ఇచ్చి ఎన్నో పదవులను ఇచ్చిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ పటిష్టతకు బిసిలు వెన్నుదన్నుగా నిలవాలని బంగార్రాజు సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు, ఇచ్చాపురం నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు మండల కమిటి అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, జిలా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు,నగర పంచాయతీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్, టిడిపి ప్రొఫెషనల్ వింగ్ జిల్లా అధ్యక్షుడు కాళ్ల రాజశేఖర్, రైతు విభాగం నాయకులు బొంతు వెంకటరమణ, తాడ్డి సత్యనారాయణ,మండల కమిటి ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, బిసి సాధికార సమితి రాష్ట్ర నాయకులు అశోక్, రాము, రెడ్డిక సాధికార కమిటి జిల్లా అధ్యక్షుడు నీలావు అప్పలరామిరెడ్డి (ఎస్‌పిఎల్ రెడ్డి) తదితరులు పాల్గొన్నారు

# ఒంటిపై కండువా ఇంటిపై పార్టీ జెండా ఉండాలి

శృంగవరపుకోట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా రాష్ట్ర పార్టీ అధ్యఒఉడు దగ్గుబాటి పురందేశ్వరి గావ్ చలో అభియాన్ కార్యక్రమం ద్వారా పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆదేశిస్తూ ప్రతి పార్టీ నాయకుడు కార్యకర్త తన ఒంటిపై కండువా ఉండాలని తన ఇంటిపై పార్టీ జెండా ఎగురవేయాలని గోడపై స్టిక్కర్లు అందించాలని తెలిపారని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి దొడ్డి సూర్యారావు తెలిపారు. వారి ఆదేశాల మేరకు గురువారం ఎస్.కోట పట్టణంలో టీచర్స్ కాలనీలో దొడ్డి సూర్యారావు పార్టీ నాయకులతో కలిసి తన ఇంటిపై పార్టీ జెండా ఎగురవేయడంతో పాటు పార్టీ కమలం గుర్తు స్టిక్కర్లు తన ఇంటి ప్రహరీ గోడపై అంటించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దాసెట్టి దశరది, నాయకులు డి. హేమలత పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాల వైపే ప్రజలు మొగ్గు

బలిజిపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సూపర్‌సిక్స్ పథకాల వైపే ప్రజలు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని పార్వతీపురం టీడీపీ నియోజకవర్గ బనెల విజయ్‌చంద్ర అన్నారు. మండలంలోని నూకలవాడ వెంగాపురం గ్రామాలలో మండల టీడీపీ అద్యక్షుడు పెంకి వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం సూపర్‌సిక్స్ పథ కాలపై విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఈ పార్టీ మహిళ శక్తి పేరుతో ప్రవేశపెట్టనున్న సూపర్ సిక్స్ పథకాలపై మహిళలకు ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తప్పక టీడీపీ పార్టీ వైపే ఎక్కువగా మొగ్గుచూపుతున్నారన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు కొట్టాపు వెంకన్న నాయుడు, పెంకి రామ్మోహనరావు, క్లస్టర్ ఇన్‌చార్జి బాబ్జి, టీడీపీ నాయకులు శ్రీనివాసరావు, శేషగిరిరావు, రమణ, వై.కె.నాయుడు పాల్గొన్నారు

# రహదారి భద్రత అవగాహన సదస్సు

కురుపాం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఎంవిఐ జి.సత్యనారాయణ ఆధ్వర్యంలో డ్రైవర్లుకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కురుపాం రావాడ జంక్షన్ వద్ద నిర్వహించిన ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ భద్రతతో వాహనాలు నడిపితే అదే మీ కుటుంబానికి రక్షణగా నిలుస్తుందని ఆయన అన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుట కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్‌లు పెట్టుకోవడం మోటారు బైకు నడిపేటప్పుడు హెల్మెట్లు ధరించట సెల్‌ఫోన్‌లో మాట్లాడటం ఇటువంటివి చేయరాదని వీటిపై అవగాహన కల్పిస్తూ డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి ఆసిరయ్య మిగతా సిబ్బంది పలు వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.

# టీడీపీ రెడ్డిక అధ్యక్షుడు ఎస్.పి.ఎల్ రెడ్డికి ఘన సత్కారం

నెల్లిమర్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ విజయనగరం పార్లమెంటు నియోకజవర్గ స్థాయి రెడ్డిక సాధికార సమితి కన్వీనర్‌గా ఇటీవల నియమితులైన భోగాపురం మండలానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి అయిన నీలావు అప్పలరామిరెడ్డి (ఎస్‌పిఎల్‌రెడ్డి)కి నెల్లిమర్లలో గురువారం ఘనంగా సత్కారం జరిగింది. నెల్లిమర్లలో జరిగిన టీడీపీ జయహో బీసీ సదస్సులో ఎస్‌పిఎల్ రెడ్డిని నెల్లిమర్ల మండల నాయకుల తరపున పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు, పార్టీ సీనియర్ నాయకుడు ఇచ్చాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి సువ్వాడ రవిశేఖర్, మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ తదితరులు దుశ్శాలువ వేసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లంక అప్పలనాయుడు, నగర పంచాయతీ కమిటీ అధ్యక్షురాలు బైరెడ్డి లీలావతి, ప్రదాన కార్యదర్శి సత్యనారాయణ, నెల్లిమర్ల నగర పంచాయతీ క్లస్టర్ ఇన్‌చార్జి అట్టాడ శ్రీదర్, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి గురాన చక్రదర్, టీడీపీ ప్రొఫెషనరల్స్ వింగ్ జిల్లా అధ్యక్షుడు కాళ్ళ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ వయోవృద్ధులతో దైవ దర్శనయాత్రలో సిరిసహస్ర

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



స్థానిక వృద్ధశ్రమాల్లో నివాసం ఉంటున్న వృద్దులతో దైవ దర్శనానికి గురువారం చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర పాల్గొన్నారు. ఆమెతో పాటు చిన్నశ్రీను సతీమణి పుష్పాంజలి కూడా ఓ ప్రత్యేక వాహనంలో విశాఖపట్నం రుషికొండ వద్ద గల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయం, సింహచలం లక్ష్మి నరసింహస్వామి పుణ్యక్షేత్రాల్లో గర్భగుడి ప్రతేర్యక దర్శనం చేయించారు. ఆలయం ఆవరణలో గల హోటల్ నుందు అందరికీ భోజనాలు స్వయంగా తమ చేతితో వడ్డించి తినిపించారు. వృద్దులతో పాటు వారు కూడా బసుసలోనే ప్రయాణిస్తూ వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికి ఎటువంటి సహయసహకారాలు కావాలన్నా తమ కుటుంబం ఎల్లప్పుడూ అందుబాటులో ప్రేమ అనురాగాలతో సరదాగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ప్రీజం -10ను విజయవంతం చేయాలి

గరుగుబిల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



కలెక్టర ఆదేశాల మేరకు డిపార్ట్‌మెంట్ల కలయి తో ప్రిజం 10ను విజయవంతం చేయాలని ఎంపి డిఒ పైల సూర్యనారాయణ అన్నారు. గర్భవ తులు, బాలింతలలో రక్తహీనతో మరణాలను నివారించాలన్నారు. వాళ్లకి అందే పోషక ఆహారం సరైన సమయానికి సరైన విధంగా అందాలన్నారు. దత్తత అధికారులు సచివాలయ సిబ్బందిని ప్రతి బాలింత, గర్భిణీలకు నియమించి నెలకు మూడుసార్లు వారి ఆరోగ్య సమీక్ష చేయాలన్నారు. గర్భిణీకలు అందే ఆర్థిక సహయానికి అడ్డకుంలైనా ఆదార్ బ్యాంకులో ఉన్న ఇబ్బందలను గ్రామస్థాయిలో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పైలా సూర్యనారాయణ, యు.పి ఆర్డీ లంక గోపాలరావు, వైద్యాదికారులు కె.కె.సాగవర్మ, సత్యనారాయణ, ఏఒ ఎన్.అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో చేరండి అద్యాపకులు అవగాహన

కురుపాం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మా కళాశాలలో చేరండి మంచి విద్యనందించడంతో పాటు లేబరేటరీలు, వసి సౌకర్యంతో పాటు అన్ని సదుపాయాలు ఉన్నాయని కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాల అద్యాపకులు కురుపాంలో గల అన్ని ఉన్నత పాఠశాలకు గురువారం వెళ్ళి అవగాహన కల్పించారు. వచ్చే ఏడాది కళాశాలలో ప్రవేశాలు కోసం హైస్కూల్స్‌కి వెళ్ళి అవగాహనను జడ్పీ హెచ్ హైస్కూల్ సివ్వన్న పేట స్కూల్ జ్యోతిరావు పూలే పాఠశాలలకు వెళ్ళి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు కళాశాల అధ్యపకులు లలిత, రామ్మోహనరావు, మురళీకృష్ణ, రామకృష్ణ, ఎల్లంనాయుడు, నిర్మలాజ్యోతి, స్వప్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంతా అంకెల గారడీనే

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



వైకాపా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ అంతా అంకెల గారడీనే అని విజయనగరం నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు విమర్శించారు. బడ్జెట్‌లో అంచనాలు కొండంత... ఖర్చులు పిసరంత ఉన్నాయని రూ.13 వేల కోట్ల రాష్ట్ర రెవెన్యూటోను రూ.44 వేల కోట్లకు, రూ.35 వేల కోట్ల ద్రవ్యలోటను, రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత ఈ అసమర్థ ప్రభుత్వానిదేనన్నారు. బడ్జెట్‌లో పన్నుల బాదుడు తప్ప కొత్త అంశాలు ఏమీ లేవన్నారు. ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58 లక్షల కోట్ల ఉన్నాయని, 2019 నాటికి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న దానికంటే నాలుగు రెట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని జగన్ ప్రభుత్వాన్ని విమర్శించారు. బడ్జెట్‌లో నిధులు అంతంత మాత్రమే ఇలా చెప్పుకుంటూ పోతే ప్రభుత్వం చేసిన మంచి పక్క పని కూడా లేదని అదితి గజపతిరాజు విమర్శించారు.

# మిమ్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మిమ్స్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ డిమాండ్ చేశారు. మిమ్స్ సమీపంలో ఉద్యోగులు గత కొద్ది రోజులుగా తమ సమస్యలు పరిష్కారం డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న నిరసన దీక్ష శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు ఉద్యోగుల నుంచి సమస్యల వివరాలను అడిగి తెఉలసుకున్నారు. ఈ సందర్భంగా బంగార్రాజు, రవిశేఖర్ మాట్లాడుతూ మిమ్స్ ఉద్యోగులకు తెలుదేశంపార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు టీడీపీ నాయకులు అక్కడికక్కడే ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బంగార్రాజు, రవిశేఖరలతో పాటు పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లంక అప్పలనాయుడు, నగర పంచాయతీ కమిటీ అధ్యక్షురాలు బైరెడ్డి లీలావతి, ప్రదాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జి అట్టాడ శ్రీదర్, పార్టీ నాయకులు రెడ్డి వేణు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు మిమ్స్ ఉద్యోగులు ఫ్లైఓవర్ వంతెన నుంచి స్థానిక మొయిద జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

# చింత చెట్టు నుంచి కారుతున్న పాలు

గజపతినగరం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మండలంలోని వింత ఘటన చోటు చేసుకుంది. ఎం.కొత్తవలస గ్రామ శివారు కళ్లాల్లో గల ఓ చింతచెట్టు నుంచి పాలు కారడం విశేష అంశంగా మారింది. ఆ గ్రామానికి చెందిన నాయకులు గద్దపు రామకృష్ణ గ్రామస్తులు అందించిన వివరాలు ప్రకారం కొద్ది రోజులుగా ఈ చింత చెట్టు నుంచి పాలు చుక్కల చుక్కలుగా కారడాన్ని గ్రామస్తులు గమనించారు. రెండు రోజుల క్రితం చెట్టు కొమ్మను నరికి వేయగా, ఆ భాగం నుంచి కూడా పాలు కారడం మరింత పెరిగింది. దీంతో ఆ పాలను బకెట్లతో పట్టేశారు. అలాగే మరికొన్ని బాగాల నుంచి కారుతున్న పాలను పట్టేందుకు బకెట్లు కొమ్మలకు కట్టారు. ఈ వింత సంఘటన గ్రామంలో దావనంలా వ్యాపించడంతో గ్రామస్తులు చెట్టు ప్రాంతానికి చేరుకుని వింతగా చూస్తున్నారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తన కాలజ్ఞానంలో చెప్పినట్లుగానే జరుగుతుందని గ్రామస్తులు వాపోతున్నారు.

# అరిస్టులను ఖండిస్తూ మహార్యాలీ ఆశావర్కర్లు

సాలూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లు కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని విజయవాడలో జరిగే మహాదర్నాకు వెళ్ళకుండా ప్రభుత్వం పోలీసును పెట్టి అరెస్టులు చేయించడానికి ఖండిస్తూ ఆశా వర్కర్లు కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి దర్నా నిర్వహించారు. గురువారం ఉదయం మున్సిపల్ కార్యాలయం నుంచి ఈ ర్యాలీ మెయిన్ రోడ్డు గుండా వెళ్ళి తహశీల్దార్ కార్యాలయం దగ్గర దర్నా చేసి నిరసన తెలిపారు. అనంతరం ఆశావర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్వరి రమణమ్మ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు మాట్లాడుతూ ఆశీసిహెచ్‌డబ్ల్యులకు ఉద్యోగ భద్రత ఇవ్వాలని కనీస వేతనం 26 వేలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల పది లక్షల ప్రమాద బీమా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణమ్మ మేఏరి పెద్ద ఎత్తున ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# అప్పులాంధ్రప్రదేశ్ బుగ్గన బడ్జెట్ -బేబినాయన

బొబ్బిలి, పిబ్రవరి 8ప్రభాతవార్త



అప్పులాంధ్రప్రదేశ్‌గా బుగ్గన బడ్జెట్ విడుదల ఉందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ అర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన) అన్నారు. నిన్న విడుదల చేసిన బడ్జెట్‌చూస్తే అంచనాలు కొండంత ఖర్చులు గోరంత అన్నారు.13వేల కోట్ల రెవిన్యూలోటును 44వేలకోట్లకు 35వేల కోట్లకు ద్రవ్యలోటును 60వేల కోట్లుకు పెంచిన ఘనత బుగ్గనదే అన్నారు. ఏపి అప్పులు రూ11.58 లక్షలకోట్లు , మద్యం బాండ్లు రూ16000 కోట్లు, కార్పోరేషన్ హామీలు 11,06,003 కోట్లు డిస్కంలు బకాయులు 27,284కోట్లు ,కాంట్రాక్టుర్లు పెండింగు బిల్లు95400 కోట్లు అన్నివైసిపి స్కీంలు స్కాములుగా మార్చిన ఘనత జగన్‌మోనరెడ్డిదే అన్నారు.విద్యార్దులకు ఇచ్చిన ట్యాబుల్లోవెయ్యకోట్లు అవినీతి ఉందని అన్నారు. పేరుకే బీసి సంక్షేమం సబ్‌ప్లాన్ నిధులు దారిమల్లించారని అన్నారు.

# పారాది పాఠశాల నుంచి నేషనల్ పోటీలకు

బొబ్బిలి, పిబ్రవరి8ప్రభాతవార్త



మండలంలో పారాది జెడ్పీ పాఠశాల విద్యార్దులు జాతీయ సాఫ్ట్‌బాల్ గేమ్సులో ఆడనున్నారని ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్‌బాల్ జూనియర్స్ జాతీయ పోటీలకు మన రాష్ట్ర ం తరుపున ప్రాతినిధ్యం వహించన్ను సుప్రియ,తేస్విని, చైతన్య ముగ్గురువిద్యార్దులు ఎంపికకాబడ్డారని ఈనెల 22న గుజరాత్ లోనిర్వహించనున్నపోటీలలో పాల్గొంటారని అన్నారు. ఈవిద్యార్దులరు ఉన్నత స్థాయికి తీర్చిదిన ఫిజికల్‌డైయిరెక్టర్ నల్లవెంకటనాయుడును విద్యార్దులను పాఠశాల ఉపాద్యాయులు అభినందించారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న మండల తహశీల్దార్

గరుగుబిల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మండల పరిధిలో రానున్న ఎన్నికల దృష్ట్యా అన్ని పోలింగ్‌స్టేషన్‌లను మండల తహశీల్దార్ కొర్ర జయ పరిశీలించారు. మండలంలో మొత్తం 49 పోలింగ్‌స్టేషన్లో గాను ఈ రోజుకు 23 పోలింగ్ స్టేషన్లో పరిశీలించి, ఆయా పోలింగ్ స్టేషన్లో మౌళిక సదుపాయాలు విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి వసతులు కల్పించేలా దృష్టి సారించాలని అదికారులకు సూచించారు. ఎన్నికల ప్రకటన వెలువడే వరకు ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ పరిశీలనలో ఆమె వెంట రెవెన్యూ పరిశీలకులు పండంగి కృష్ణ, విఆర్‌వో రెడ్డి వినాయక, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎల .సంతోషి, బిఎల్ఓ ఉరిటి హేమ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతానికి కృషి

పార్వతీపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



నియోజకవర్గ బిజెపి కన్వీనర్ సొండి సంజీవి మాస్టర్ పార్టీ బలోపేతానికి పార్వతీపురం మండలంలో విస్తృత పర్యటన చేశారు. గురువారం రాష్ట్ర అధ్యక్షురాలు పురందశ్వరి, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు సూచన మేరకు నియోజవర్గ బిజెపి కన్వీనర్ సొండి సంజీవ్ మాస్టారు విస్తృత పర్యటన చేస్తూ బిజెపి పార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు తాళ్ల బురిడి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు చేస్తున్న వారి వద్దకు వెళ్ళి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 8 సంవత్సరాలు పరిపాలన కాలంలో మన రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకు చేస్తున్న అమూల్యమైనటువంటి సేవలను వివరించారు. కరోనా సమయంలో ఉచితంగా అందించిన వ్యాక్సిన్, ఆయుష్మాన్ భారత్, గృహ నిర్మాణాలు, ప్రదాన మంత్రి గ్రామ సడక్, స్వచ్ఛభారత్, తదితర సంక్షేమ పథకాలను క్లుప్తంగా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మువ్వల శంకరరావు, ప్రదాన కార్యదర్శి నాగభూషణ్‌రావు, విస్తారక్ భూపతిరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రమ ఆయుధమైతే విజయం సొంతం

పార్వతీపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



విద్యార్థులు నిర్దేశించుకన్న లక్ష్యాల సాధనకు శ్రమను ఆయుధంగా మలుచుకుంటే విజయం మీ సొంతం అవుతుందని రాష్ట్ర ఆహార కమిషనర్ సభ్యులు బి.కాంతారావు విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. జిల్లా పర్యటనలో భాగంగా పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలోని బెలగాం వద్ద చౌక ధరల దుకాణాన్ని, అంగన్వాడీ కేంద్రం, మున్సిపల్ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించారు. మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజన వంటకాల నాణ్యతను పరిశీలించి రుచి చూశారు. విద్యార్థులకు స్వయంగా పదార్థాలను వడ్డించారు. స్టోర్ రూంలో సరుకులు నిల్వలను, రికార్డులను తనిఖీ చేశారు. లోపం తలెత్తకుండా బలవర్ధకమైన ఆహారాన్ని సక్రమంగా అందించాలని సూచించారు. పథకాల అమలు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు జరిగేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బెలగాంలోని చౌక ధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి ఆర్.శివప్రసాద్, జిల్లా మలేరియా అధికారి డాక్టర జగన్మోహనరావు, జిల్లా మద్యాహ్న భోజన పథకం సహయ సంచాలకులు పి.దామోదరరావు, జిల్లా ఆహార భద్రత తనిఖీ అధికారి వై.రామయ్య జిల్లా లీగల్ మెట్రాలజి ఇన్‌స్పెక్టర్ కె.రత్నరాజు, ప్రదానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన దళిత నాయకులు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం తహశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సత్యన్నారాయణను సంతబొమ్మాళి మండల దళిత నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ దుశ్శాలువతో సత్కరించారు. అలాగే సంతబొమ్మాళి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కూరాకుల అప్పారావు, గేదెల చంద్రరావు, కూరాకుల సుబ్బారావు, కళింగపట్నం నాగరాజు, దువ్వారపు ప్రసాద్, జగ్గారావు, రాజ్‌కుమార్ అక్కురోడ అప్పన్న పాల్గొన్నారు.

## ఇ-లూనాను ప్రారంభించిన కైనెటిక్ గ్రీన్

గార, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో అగ్రగామిగా ఉన్న కైనెటిక్ గ్రీన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎదురు చూస్తున్న ఈ-లూనా అధునాతన సాంకేతికత ఫీచర్లతో కూడిన స్టైలిష్, మల్టీ యుటిలిటీ ఎలక్ట్రిక్ టూవీలర్‌ను ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో ప్రవేశపెట్టింది. న్యూఢిల్లీ, ఐకానిక్ లూనా యొక్క ఈ సరికొత్త ఎలక్ట్రిక్ వెర్షన్‌ను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితన్ గడ్కరీ, భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ హనీఫ్ ఖురేషీతో కలిసి ఆవిష్కరించారు. కైనెటిక్ గ్రీన్ చైర్మన్ డాక్టర్ అరుణ్ ఫిరోడియా కైనెటిక్ గ్రీన్ వ్యవస్థాపకులుసులజ్జా ఫిరోడియా మోత్వాని పాల్గొన్నారు. ఇ-లూనా ఎలక్ట్రిక్ వెహికల్ మార్కెట్‌లో అసమానమైన బహుముఖ ప్రజ్ఞతో ప్రత్యేకమైన ఆఫర్‌గా నిలుస్తుంది. ఇది వ్యక్తిగత రాకపోకలు మరియు చిన్న వ్యాపారాల కోసం వివిధ అప్లికేషన్‌లను అందించడానికి రూపొందించబడినందున ఇది ఆవిష్కరణను సూచిస్తుంది. దాని అధునాతన ఎలక్ట్రిక్ టెక్నాలజీ మరియు వినూత్న ఫిచర్లు పర్యావరణ అనుకూలమైన మరియు అత్యంత సమకాలిన రైడింగ్ అనుభవానికి దోహదం చేస్తాయి.

## టైటిల్‌యాక్ట్ రద్దు చేయాలి

ఆముదాలవలస, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త




ఏపీ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఏపీ టైటిల్‌యాక్ట్ 23లో పొందుపర్చిన క్లాజ్ 37, 38 వెంటనే రద్దు చేయాలనిఈ క్లాజస్ వల్ల న్యాయవాదులతో పాటు సామాన్య ప్రజలకు కూడా గొడ్డలిపెట్టు విధంగా ఉందని బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి అన్నారు. గురువారం ఈ నెల 16వ తేదీ వరకు విధులు బహిష్కరించినట్లు తెలిపారు. కోర్టు గేటు ముందు ఆమె మాట్లాడుతూ చట్టంలోని ప్రోవిజన్స్‌లో పేర్కొన్న అంశాలు లిటిగంట్, పబ్లిక్ న్యాయవాదులకు చెంపపెట్టులాంటిదని అన్నారు. సివిల్ కోర్టు పరిధి నుంచి పూర్తిగా లిటిగేషన్‌తప్పించి ప్రభుత్వమే ప్రత్యేక అధికారిని నియమించి లిగెంట్ పబ్లిక్ యొక్క ఆస్తిపై హక్కులను పరిష్కరించి అవకాశం కల్పించారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన చట్టంలో స్థానికంగా ఉన్న సివిల్ కోర్సులకు పరిధి లేకుండా చేసి హైకోర్టుకు మాత్రమే అవకాశం కల్పించినట్లు చట్టం పేర్కొనడం దురదృష్టకరమన్నారు. ఈ నిబంధన వల్ల రాష్ట్రంలో దిగువ కోర్టులో ఉండే 90వేల మంది న్యాయవాదుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సాధు ధనుంజయరావు, పైడి వరహనర్సింహులు, కింతలి త్రినాధరావు, బి.సీతారాం, తమ్మినేని అన్నంనాయుడు, జి.ప్రభాకరరావు, బొడ్డేపల్లి మోహనరావు పాల్గొన్నారు.

## కలివరంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

ఆమదాలవలస, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలం కలివరం గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో కళాజాతి కళాకారుల ద్వారా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జరిగింది. సైబర్ మోసాల కోసం టోల్‌ఫ్రీ నెంబరు 1930, రిజర్వ్ బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ టోల్‌ఫ్రీ 14448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలివరం క్లస్టర్ సీసీ ఎం.చంద్రరావు, విఓఎ టి.శ్యామల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాజాతి బృందం కె.శంకరరావు, కె.రామారావు, ఎం.లక్ష్మి సిబ్బంది నిర్వహించారు. సిఎఫ్‌ఎల్ సిబ్బంది చిన్నా, రామారావు పాల్గొన్నారు.

## వైఎస్సార్ చేయూత ద్వారా ఆర్థికాభివృద్ధి : ఏపీఎం పైడి కూర్మారావు

ఆముదాలవలస, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ప్రభుత్వం నవరత్నాలను అర్హులకు అందజేయడంలో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు చెందిన 45 సంవత్సరాల పైబడి60 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలకు 75వేల రూపాయలను 4 విడతల్లో 18750 రూపాయలు చొప్పున మంజూరు చేస్తున్న వైఎస్సార్ చేయూత పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి సాధ్యపడుతుందని వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. గురువారం స్థానిక బొబ్బిలిపేట గ్రామ సంఘంలో మహిళలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అర్హులకు ఇప్పటికే మూడు విడతలు చెల్లించారని, నాల్గవ విడత నిధులను ఈ నెలలో విడుదల చేస్తున్నట్లు వివరించారు. చేయూత లబ్ధిదారులు తప్పనిసరిగా మీమీ జీవనోపాదులను మెరుగుపర్చుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగ పర్చుకుని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి అవసరమైన యూనిట్లను స్థాపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ సుభద్ర, విఓఎ శృతి, గ్రామ సంఘం ప్రతినిధులు, పాల్గొన్నారు.

## రాళ్ల చెరువు గండి పూడ్చి రైతులను ఆదుకోవాలి

### -గ్రీవెన్స్‌లో కలెక్టర్‌ను కోరిన రైతులు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



తిత్లీ తుపాన్ సమయంలో గండి పడిన తమ పంచాయతీ పరిధిలోని రాళ్ల చెరువుకు నెటికీ మరమ్మతు పనులు లేక రైతులకు సాగునీటి ఇబ్బందులు తప్పడం లేదని బి.కొత్తూరు పంచాయతీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఈ ప్రాంతం రైతుల సాగునీటి ఇబ్బందులను ఇటీవల జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. సంతబొమ్మాళి మండలం, ఎస్‌బి కొత్తూరు గ్రామ సర్పంచ్ ప్రతినిధి ఉప్పాడ లోకనాథం ఆధ్వర్యంలో పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు స్పందనలో పిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం గ్రామపంచాయతీ పరిసర గ్రామ రైతులతో కలిసి ఫిర్యాదు కాపీలను విలేకర్లకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసామని, కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మా పంచాయతీ పరిధిలో ఉన్న రాళ్ల చెరువు, గత తిత్లీ తుపానుకు గండి పడిందని, అప్పటి నుంచి సదరు చెరువులో ఉన్న నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుందని, తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకుని చెరువు గండిని పూడ్చి, గ్రామ రైతులను ఆదుకోవాలన్నారు. చెరువు ఆయకట్టు సుమారు 40 ఎకరాలు ఉంటుందని, రైతులకు ఎటువంటి వ్యవసాయం పండక, బీడు భూములుగా మిగిలిపోయాయని, కనుక ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాల్సిందిగా ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జెఎస్‌రాజు, సాహుకారి ధర్మారావు, సాహుకారి జనార్ధనరావు, షావుకారి భాస్కరరావుతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.



**కంచిలి మండలం ఎంఎస్‌పల్లి గ్రామంలో గురువారం బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, రామారావు, శ్రీకాంత్, కిషోర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. -ప్రభాతవార్త, కంచిలి**

## రాజీవ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నరసన్నపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ సీతారామాలయం ప్రాంగణంలో ఈ నెల 12 సోమవారం ఉదయం 9 గంటల నుంచి రాగోలు జేమ్స్ ఆసుపత్రి వైద్యులచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ శిబిరంలో వివిధ వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాజీవ్ సేవా సంఘం నిర్వహణలో నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్లి శంకరరావు ఆధ్వర్యంలో జరుగుతుంది. కాబట్టి ప్రజలు తమ పేర్లను నమోదు చేసుకుని ఈ చక్కని అవకాశాన్ని వినియోగించుకోవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు అధ్యక్షులు పతివాడ గిరీశ్వరరావు,రాజీవ్ సేవా సంఘం కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## మిర్తివలస గ్రామ సచివాలయం ఆకస్మిక తనిఖీ

సంతకవిటి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మండలంలో మిర్తివలస గ్రామ సచివాలయంను ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పేదలందరికీ ఇళ్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించి సాంకేతిక సమస్యలపై సిబ్బందికి సూచనలు జారీ చేయడమైనది. అలాగే ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ పరిశీలించారు. వాలంటీర్లు అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులు ఇవ్వడం జరిగింది. ప్రజలందరికీ ప్రతి కుటుంబానికి కార్డు అందేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.రఘునాదాచారి, పరిపాలన అధికారి, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రుద్ర ట్రావెల్స్ అధినేత ఈశ్వరరావు మృతి

వీరఘట్టం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



రుద్ర ట్రావెల్స్ అధినేత, మండలంలోని విక్రమపురం గ్రామానికి చెందిన మాచర్ల ఈశ్వరరావు (60) బుధవారం రాత్రి మృతి చెందారు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ తుది శ్వాస విడిచారు. వీరఘట్టం పట్టణం నుంచి మొట్టమొదటిసారిగా విజయవాడకు ప్రతిరోజు బస్సు సర్వీసులు నడుపుతూ ప్రయాణీకులకు ఎంతగానో సేవలందిస్తున్న ఈశ్వరరావు మృతి తీరని లోటు అని పలువురు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంతేకాకుండా విక్రమపురం గ్రామంలో కూడా మంచికి మారుపేరుగా ప్రజా మన్ననలు కూడా అందుకున్నారు. ఈయనకు ఇద్దరు కుమారులు మాచర్ల హేమంత్‌కుమార్, మాచర్ల కాళీవరప్రసాద్‌లు ఉన్నారు. ఈయన మృతి పట్ల గ్రామ సర్పంచ్ మాచర్ల మహేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబు, మాజీ సర్పంచ్‌లు మాచర్ల వెంకటరమణ, మాచర్ల నందీశ్వరరావు, రిటైర్డ్ టీచర్ మాచర్ల హరినారాయణ, మహేష్ దుర్గారావు, మోహనరావు తదితరులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## బిజెపి వాణిజ్య విభాగాల జిల్లా అధ్యక్షునిగా కోటేశ్వరరావు

వీరఘట్టం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ పార్వతీపురం మన్యం జిల్లా వాణిజ్య విభాగాల అధ్యక్షునిగా వీరఘట్టం పట్టణానికి చెందిన పొట్నూరు కోటేశ్వరరావును నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేసినట్లు కోటేశ్వరరావు గురువారం విలేకర్లకు తెలిపారు. తనకు ఈ పదవిని కట్టబెట్టడంతో మరింత బాధ్యతను పెంచినట్లు అయ్యిందని ఆయన చెబుతూ బిజెపి పార్టీ అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. అలాగే వాణిజ్యపరంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందేందుకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని కోటేశ్వరరావు అన్నారు. ఈయనకు ఈ పదవి లభించడం పట్ల మండలంలోని బిజెపి నాయకులు ఆయన అభిమానులు ప్రత్యేకంగా అభినందించారు.

## సైనికుల్లా పని చేయాలి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలు సమీస్తున్న వేళ టీడీపీ కార్యకర్తలంతా సైనికుల్లా పని చేసి పార్టీ విజయానికి అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడుల గెలుపుకు శ్రమించాలని మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, సీనియర్ నాయకుడు వెలమల కామేశ్వరరావులు అన్నారు. గురువారం మండలం సరియాబొడ్డపాడు, కొత్తపేట గ్రామాల్లోని కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలోని పథకాలు గురించి ప్రజలకు వివరించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, సంతబొమ్మాళి మాజీ జెడ్పీటీసీ బాడాన రమణమ్మ, హరిశ్చంద్రపురంపంచాయతీ మాజీ సర్పంచ్ మరియు టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, సీనియర్‌నాయకులు భాస్కరరావు, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, దేవాది సింహాద్రి, కోటబొమ్మాళి పట్టణ అధ్యక్షులు కోరాడ గోవింద, చిన్న గోవింద, సీనియర్ కార్యకర్త పాగోటి ముత్తురాజు, కర్రి అప్పారావు, గొండు లక్ష్మణరావు సాసుమంతు ఆనందరావు, మాజీ ఎంపీటీసీ మక్క లక్ష్మణరావు, ఆర్.బాబూరావు, ధర్మాన నాగరాజు, శ్రీను, ఎంపీటీసీ ప్రతినిధి పట్ట సింహాచలం, యువ నాయకులు కోట సుధీర్, మెట్ట మోహన్, అచ్చయ్యరెడ్డి, కొత్తపేట కింజరాపు యువసేన సభ్యులు తదితరులు ఉన్నారు.

## దళితవాడకు తాగునీరు అందివ్వాలి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మండలంలోని అక్కయ్యవలస గ్రామంలో దళితవాడకు తాగునీరు అందివ్వాలని ఆ గ్రామ దళితులు ముక్తకంఠంతో కోరుతున్నారు. గ్రామంలోని అన్ని వీధులకు కొళాయిల ద్వారా అందిస్తున్న ప్రజాప్రతినిధి దళితవాడ వివక్ష చూపడం తగదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీలకు సబ్‌ప్లాన్ నిధుల ద్వారా అందించే అతి ముఖ్యమైన మౌళిక సదుపాయం తాగునీరు. ప్రభుత్వాలు తాగునీరు అందించాలని ఉద్దేశ్యం ఉన్నప్పటికి దళితవాడలో తాగునీరు అందివ్వకపోవడం విచారకరమన్నారు. సర్పంచ్ ప్రతినిధికి పలుమార్లు తాగునీటి విషయమై విన్నవించినప్పటికి సమస్యను పరిష్కరించలేదన్నారు. నియోజకవర్గం మండలస్థాయి ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు దళిత వాడలో తాగునీటి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు. లేని యెడల టెక్కలి సబ్‌కలెక్టర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని విశ్రాంత రక్షణ శాఖ ఉద్యోగి తిమడాన లచ్చుమయ్య తెలిపారు.

## అందుబాటులో నర్మదా బాణ లింగాలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలోని పంచదామక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా శివలింగాలు ప్రతిష్ట చేయదలచిన భక్తుల కోసం నర్మదాబాణ శివలింగాలు అందుబాటులోఉ న్నాయని క్షేత్ర ప్రధాన నిర్వాహకుడు ఉప్పాడ కనకరాజుపేర్కొన్నారు. శివలింగ ప్రతిష్ట చేయదలచిన భక్తులు శ్రీపంచదామ క్షేత్ర 6302807802కు సంప్రదించి ఈ అరుదైన అవకాశం భక్తులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## నులిపురుగుల నివారణపై అవగాహన సదస్సు

జలుమూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు తాడాల శ్రీకాంత్, వంశీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నులిపురుగుల నివారణకు తగు సూచనలు ఇస్తూ ఈ నెల 9న అన్ని పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఒకటి నుంచి రెండు సంవత్సరాల పిల్లలకు అరముక్క టాబ్లెట్, రెండు నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ (అల్బెండ్‌జోల్ 400 ఎంజి) ఇస్తున్నట్లు తెలిపారు. వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ మాట్లాడుతూ నులిపురుగుల వ్యాపించి విధానం, నిర్మూలన వలన ప్రయోజనాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎస్ చినబాబు, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త

25 Glorious years

## నూతన ఎమ్మార్వో నాగమ్మకు శుభాకాంక్షలు

జలుమూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

నూతనంగా జలుమూరు మండలం ఎమ్మార్వోగా సిహెచ్.నాగమ్మ నియమితులు కాబడ్డారు. ఆమెను మర్యాదపూర్వకంగా స్థానిక ఎంఈఓ బమ్మిడి మాధవరావు సిబ్బంది పుష్పగుచ్ఛంతో ఆమెను స్వాగత శుభాకాంక్షలతో ఆహ్వానం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితో పాటు సిఆర్‌పి వైకుంఠరావు పాల్గొన్నారు.

## 20 మద్యం బాటిళ్లు స్వాధీనం

రేగిడి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మండలం పెద్దపుర్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ఈ.శ్రీనివాస్ తెలిపారు. వివరాల్లోకి వెళితే పెద్దపుర్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా పట్టుపడ్డాడని అతను వద్ద గల 28 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం రాజాం కోర్టుకు తరలించనున్నట్లు తెలిపారు. ఎస్సై శ్రీనివాస్‌తో పాటు ఎఎస్ఐ రాజారావు, కానిస్టేబుల్ శివ, హోంగార్డు బుల్లి ఉన్నారు.

## నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరంటూ తీవ్రస్థాయిలో ధ్వజం

కొత్తూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వ తీరు పట్ల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆశావర్కర్లు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని కోరుతూ గురువారం విజయవాడలో శాంతియుతంగా ధర్నా చేయాలని ఆశా వర్కర్లు యూనియన్ (సిఐటియు) పిలుపు మేరకు విజయవాడ చేరుకుంటున్న ఆశాలపై రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించడంతో పాటు మహిళలపై పోలీసులను ఉపయోగించి నిర్బంధం చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను సామరస్యంగా యూనియన్‌తో చర్చించి పరిష్కారానికి కృషి చేయకుండా అక్రమ అరెస్టులు నిర్బంధాలతో భయపెట్టి ఉద్యమాన్ని ఆపలేరని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర నేత కె.ధనలక్ష్మిని చచ్చలకు ప్రభుత్వం ఆహ్వానించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టకుండా ఆమెను పోలీసులు నిర్బంధించారని అలాగే శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా ఆశావర్కర్లపై నిర్బంధం చేశారని, అరెస్ట్ చేసిన ఆశావర్కర్లు అందరినీ తక్షణమే విడుదల చేసి వారి న్యాయమైన డిమాండ్లును పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి : పీఓ

కొత్తూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సీతంపేట సమీకృత గిరిజానాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారిణి కల్పనకుమారి అన్నారు. గురువారం కొత్తూరులో నిర్వహిస్తున్న భామిని ఏకలవ్య మోడల్ పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేసినట్లు తెలిసింది. ఈ మేరకు పీఓ కల్పనాకుమారి విద్యార్థులతో మాట్లాడుతూ లెక్కలు, సైన్స్ సబ్జెక్టులపై ఎక్కువగా దృష్టి సారించాలని ఆమె విద్యార్థులకు పలు సూచనలు అందించినట్లు తెలిసింది. అలాగే ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను విద్యార్థులు అనునిత్యం సిలబస్‌ను పునఃశ్చరణ చేసుకోవాలని తెలిపారు. సిలబస్‌లో ఏమైనా సందేహాలు ఉంటే తక్షణమే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఏకలవ్య పాఠశాలలో ఉపాధ్యాయుల తీరుపట్ల అందిస్తున్న బోధన పట్ల ఆమె సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

## బీడు భూముల్లో వ్యవసాయం సాగు విధానంపై శిక్షణ

పాతపట్నం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



పాతపట్నం మండలం గంగువాడ పంచాయతీ గోపాలపురం గ్రామంలో బీడుభూముల్లో పంటలను ఏ విధంగా సాగు చేసి పండించాలో మాస్టర్ ట్రైనర్ దుర్గాప్రసాద్ రైతులకు శిక్షణ ఇస్తున్నారు. గంగాధరరావు అనేరైతు పొలంలో డ్రాట్ ప్రూఫ్ మోడల్ చేసి ఈ మోడల్‌ను బీడుగా ఉండే పొలంలో ప్రతి రెండు అడుగులకు ఒక అడుగు స్థలంలో కంది, ఆముదం వేసుకోవాలి. ఆ అడుగు స్థలంలో నాలుగు వైపులా నాలుగు రకాలైన విత్తనాలను వేసుకోవాలని, ఆ విత్తనాలు గోరుచిక్కుడు, అలసందలు, అనుములు, సజ్జలు నాలుగు వైపులా వేసుకోవాలని రైతులకు వివరించారు. కేంద్ర బిందువు స్థానంలో కంది గాని ఆముదం గాని వేసుకోవాలి. ఈ విధంగా వేయడం వలన కంది ద్వారా, ఆముదం ద్వారా చిక్కుడు ద్వారా రైతులకు ఆదాయం సమకూరుతుంది. పక్షులకు ఆహారం కూడా అందుతాయని, భూమి సారవంతంగా మారి బీడుగా ఉండే భూమిని అనేక రకాలైన పంటలతో పచ్చగా సాగు భూమిగా మారుతుందని వివరించారు. ఈ విధంగా ప్రతి ఒక్క రైతు సోదరుడు ఈ విధానాన్ని అవలంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నరసింహ, భీమారావు, ప్రభావతి, మధుసూదనరావు హాజరయ్యారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దిమిత్రి మెండలీవ్ జన్మదిన వేడుకలు

పాతపట్నం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సమస్త విశ్వంలోకి పదార్థమేదైనా మూలకాలతో నిర్మించబడి ఉంటుందని శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్.వైకుంఠరావు అన్నారు. పాఠశాలలో నల్ల తారకరామారావు ఆధ్వర్యంలో ఆవర్తన పట్టిక రూపకర్త దిమిత్రి మెండలీవ్ జన్మదిన వేడుకలు జరిగాయి. సైన్సు ఉపాధ్యాయులు మెండలీవ్ సేవలను కొనియాడారు. ఆవర్తన పట్టికపై పట్టు సాధిస్తే రసాయనశాస్త్రం అధ్యయనం సులువవుతుందని రామారావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దిని చిన్నమ్మి మృతికి సంతాపం తెలిపిన సిరిపురం

పాతపట్నం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



పాతపట్నం మండలం జనసేన నాయకులు నక్క క్రాంతి అమ్మమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు నేడు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమారుడు పెదిని రమణ (మేస్త్రి) జనసేన నాయకులు నక్క క్రాంతి, సరాలిసర్పంచ్ పడాల షన్ముఖరావు, పడాల తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

9-2pg10.qxd:9-2pg10.qxd 1/1/02 5:45 AM Page 1





# ఈతరం బ్యాటర్లలో వాళ్లిద్దరే భేష్!

## ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్ ప్రశంసలు కురిపించాడు. ఈ తరం ఆటగాళ్లలో ఈ ఇద్దరూ ఉత్తమ బ్యాటర్లని కొనియాడారు. వారు సాధించిన ఘనతలే ఈ విషయాన్ని తెలియజేస్తాయన్నాడు. భారత్‌వర్సెస్ ఇంగ్లండ్‌మధ్య జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లకు కోహ్లీ దూరం అయ్యాడు. తొలిటెస్ట్‌లో ఇంగ్లండ్ విజయం సాధించగా రెండో టెస్ట్‌లోభారత్ గెలిచింది. మూడోట ఎస్ట్‌ఫిబ్రవరి 15నుంచి రాజ్‌కోట్ వేదికగా జరగనుంది. ఈ క్రమంలో జోరూట్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. టెస్ట్‌సిరీస్‌లోభారత్ కూడా దూకుడుగా ఉంది. కోహ్లీ జట్టులో లేకపోయినా టీమిండియా బలంగానే ఉంది. ఈతరం క్రికెటర్‌లలోకోహ్లీ, రోహిత్ ఉత్తమ ప్లేయర్లు. అందులో ఎలాంటి సందేహంలేదు. వారు సాధించిన ఘనతలే వీటిని సూచిస్తాయన్నాడు. సీనియర్ ఆటగాళ్లయిన ఈ ఇద్దరూ మిగిలినవారికి స్ఫూర్తినిస్తారన్నాడు. భారీ స్కోర్లుచేయకుండా ఆపేందుకు మావ్యూహాలుంటాయని, త్వరగా ఔట్‌చేస్తేనే దాదాపు మాకు మ్యాచ్‌పై పట్టు ఉంటుందని, ఒక్కోసారి వాళ్లిద్దరూ క్రీజులో ఉంటే ఆపడం చాలాకష్టమేనని జోరూట్‌చెప్పాడు. ఇక మూడో టెస్ట్‌తోపాటు నాలుగోటెస్ట్‌కు కూడా కోహ్లీ దూరంగా ఉంటాడన్నది తెలిసిందే. రెండో బిడ్డకు తండ్రి అవుతున్నందున కోహ్లీ తన కుటుంబంతో గడపాలనే నిర్ణయించుకున్నాడు.

# ఇంగ్లండ్ సిరీస్‌లో అయ్యర్‌కు గడ్డుకాలం!



**ముంబయి:** భారత జట్టు స్టార్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ కెరీర్‌లో గడ్డుకాలం ఎదుర్కొంటున్నాడు. పునరాగమనం తర్వాత ఆసియాకప్‌లో చెలరేగిన అయ్యర్ టెస్టుల్లో మాత్రం అదేజోరుచూపలేకపోతున్నాడు. స్పిన్ స్పెషలిస్టుగా ముద్రపడిన ఈ యంగ్‌స్టర్ వరుసగా నాలుగు టెస్టుల్లో కనీసం ఒక్క అర్ధసెంచరీకూడా కొట్టలేకపోయాడు. దాంతో ఇంగ్లండ్‌తో చివరిమూడు టెస్టుల్లో ఆతడిపై వేటు పడనుంది. వన్డేల్లో దంచి కొడుతున్న అయ్యర్ టెస్టుల్లో మాత్రం తేలిపోతున్నాడు. దక్షిణాఫ్రికా పర్యటన వైఫల్యాన్ని ఇంగ్లండ్ సిరీస్‌లోనూ కొనసాగిస్తూ నిరాశపరుస్తున్నాడు. ఆ్యర్ ఇప్పటివరకూ ఎనిమిది ఇన్నింగ్స్‌లో వరుసగా 31,6,0,4 నాటౌట్‌గా నిలిచాడు. 35,12,27,29రన్స్ సాధించాడు. దాంతో ఆతడిపై వేటు వేయాలనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంగ్లండ్‌తో రెండు టెస్టులు ముగియడంతో ఇతర మూడు టెస్టులకు బిసిసిఐ ప్రకటించిన స్కాడ్‌లో అయనయర్‌స్థానంలో ఎవరిని ఎంపికచేస్తారో చూడాలి. కోహ్లీ సిరీస్‌మొత్తం దూరం అవుతాడన్న వార్తల్లో రజత్‌పటీదార్‌కు మరొక మ్యాచ్ ఆడేఛాన్స్ ఉంది. గాయం కారణంగా దూరం అయిన కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజాలు ఫిట్‌నెస్‌సాధిస్తే భారత్‌కు బ్యాటింగ్ కష్టాలు తప్పినట్లే. ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్‌లు చెరొక మ్యాచ్‌గెలిచాయి. కీలకమైన మూడో టెస్టు రాజ్‌కోట్‌లో ఈనెల 15వ తేదీ జరుగుతుంది.



# బుమ్రా,ఆండర్సన్‌లు అద్భుత పేసర్లు!

**న్యూఢిల్లీ:** ఇండియన్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ఒక అసాధారణ క్రికెటర్ అని రెండో టెస్టులో భారత్; ఇంగ్లండ్‌ప్రధానపేసర్లు ఇద్దరూ చెలరేగిపోఎయారని ఆసీస్ మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ పేర్కొన్నాడు. బ్యాటింగ్ పిచ్‌పై పేసర్లకు పెద్దగా సహకారం లేనిపరిస్థితుల్లోను 14 వికెట్లు తీయడం ఆశ్చర్యమేనన్నాడు. బుమ్రాగురించి ప్రత్యేకించి చెప్పడానికి మాటలు రావడంలేదని, అతడొక అసాధారణ బౌలర్ అన్నాడు. కేవలం పేస్ బౌలింగ్‌లోనే తన నైపుణ్యం కనిపించడం కాకుంబా బంతిని స్వింగ్‌చేయడంలో దిట్ట అన్నాడు. స్పిన్‌పిచ్‌పైనా రివర్స్ స్వింగ్ రాబట్టి వికెట్లు తీసాడని క్లార్క్ చెప్పాడు. పేస్‌బౌలర్లలో ఒకవయసు వచ్చాక పేస్ తగ్గుతుందని, అలాగే బౌలింగ్ వేసే సామర్థ్యం కూడా కుంటుపడుతుందని, కానీ 41 ఏళ్ల ఆండర్సన్‌మాత్రం ఇప్పటికీ ఉత్సాహంగా బంతులను సంధించడం అభినందనీయం అన్నాడు.

రెండో టెస్టులో దాదాపు 35 ఓవర్లు బౌలింగ్ వేసాడని, ఆతడి కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలను చవిచూసాడన్నాడు. గాయాలబారిన పడినా ఆండర్సన్ బౌలింగ్ దూకుడు ఏమాత్రతం తగ్గలేదని,అ ందుకే ఆతడు ఎంతకాలం ఆడాలనిభావిస్తాడో అప్పటివరకూ కొనసాగాలని ఇంగ్లండ్ తరపునచాలా రికార్డులు సాధించాడని మైకెల్ క్లార్క్ అన్నాడు. బెన్‌స్టోక్స్, బ్రెండన్ మెక్‌కల్లమ్‌కూడా సీనియర్ బౌలర్లకు స్వేఛ్ఛనీయాలని సూచించాడు.

# ఐపిఎల్‌కు స్నేహితుడి బ్యాట్‌తో ధోనీ ప్రాక్టీస్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2024కోసం ఎంఎస్‌ధోనీ సిద్ధం అవుతున్నాడు. ప్రస్తుతం ఆతడు నెట్‌ప్రా క్టీస్‌లో ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కో లు పలికిన తర్వాత కేవలం ఐపిఎల్‌కే పరిమి తమైన సంగతి తెలిసిందే. కెప్టెన్‌కూల్‌మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని ఇటీవలే కోలుకున్నా డు. ఇపుడు సాధన ప్రారంభించాడు. ప్రైమ్ స్పోర్ట్స్ అనే స్టిక్కర్ ఉన్న బ్యాట్‌తో ధోనీ నెట్స్ లోప్రాక్టీస్‌చేస్తున్నాడు. దీనితో అభిమానులు ఆకంపెనీ గురించి వెతికే పనిలో పడానడరు. తన చిన్ననాటి స్నేహితుడు పరమ్‌జిత్‌సింగ్‌కు చెందిన స్పోర్ట్స్ షాప్‌ను ధోనీ ప్రమోట్‌చేస్తున్నట్లు తేలింది. కెరీర్‌ప్రారంభంలో ఆతడికి తన స్నేహితులు ఎంతగానో సహకరించారు. తరచూ వారిగురించి ధోనీ చెపుతూ ధోనీ చెపుతుండేవాడు. ఇటీవల చాలాసమయం స్నేహితులతోనే గడిపిన ఫోటోలను షేర్‌చేసుకున్నాడు. 2016లోఓ ధోనీపై వచ్చిన సినిమాలోనూ వారి స్నేహబంధానిన చక్కగాచూపించారు. గత ఏడాది సీఎస్కేను విజయపథంలో నడిపించిన ధోనీ మళ్లీఛాంపియన్‌గా నిలపాలనే లక్ష్యంతో బరిలోకి వస్తున్నాడు.




# ఇండియన్ వెల్స్‌కోసం టెన్నిస్‌స్టార్లు పోటీ!



**కాలిఫోర్నియా:** స్టార్ టెన్నిస్ ఆటగాళ్లు నొవాక్ జకోవిచ్, రఫేల్ నాదల్‌లు ఒక మెగా టోర్నీకి సిద్ధం అవుతున్నారు. ఆస్ట్రేలియా ఓపెన్‌లో టైటిల్‌పోరుకు ముందే ఇంటిదారిపట్టిన ఈ ఇద్దరూ ఇండియన్ వెల్స్ మాస్టర్ టోర్నమెంట్‌లో బరిలోకిదిగుతున్నారు. ఆస్ట్రేలియా ఓపెన్ విజేత జన్నిక్ సిన్నర్;యువకెరటం కార్లోస్ అలనకరాజ్‌లు వీరికి గట్టిపోటీ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. మహిళల విభాగంలో ఆసీస్ ఓపెన్ ఛాంపియన్ అరినా సబలెంక, ఇగా స్వియాటెక్‌లు ఫేవరేట్లుగాపోటీ పడుతున్నారు. ఇండియన్ వెల్స్ టోర్నీ మార్చి 3నుంచి 17వ తేదీవరకూ కాలిఫోర్నియాలో జరుగుతుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో చెలరేగుతాడనుకున్న నాదల్‌గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే వైదొలిగాడు. ప్రస్తుతం స్వదేశంలో కోలుకుంటున్న ఆతడు మళ్లీ రాకెట్ పట్టనున్నాడు. దోహాలో ఫిబ్రవరి 19న జరిగే ఏటిపి 250 టోర్నీలో నాదల్ ఆడనున్నాడు. మరోవైపు ఇటలీ యువకెరటం జన్నిక్ సిన్నర్‌చేతిలో సెమిఫైనల్‌లో కంగుతిన్న జకో విజయంతో టోర్నీని అరంభించాలన్న కసితో ఉన్నాడు. ఇండియన్ వెల్స్‌లో జకొవిచ్‌కు మంచి రికార్డు ఉంది. ఆతడు ఆరుసార్లు ఛాంపియన్‌గా నిలిచాడు. అయితే సిన్నర్, అలనకరాజ్‌లు బరిలోకి దిగుతుండటంతో ఈసారి టైటిల్ ఎవరు సాధిస్తారన్న ప్రశ్న నడుస్తోంది.

# టి20ప్రపంచకప్‌కు ఆరోన్‌ఫించ్ టీమ్ ఎలెవెన్ ఇదే!



**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌కోసం వెస్టిండీస్, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. జూన్‌ఒకటవ తేదీనుంచి ఈ మెగాటోర్నీ ఆరంభం అవుతోంది. అయితే ఈక్రికెట్ మహాసంగ్రామానికి ఇంకా నాలుగునెలల వ్యవధి ఉన్నప్పటికీ మాజీక్రికెటర్లు అంచనాలు, అభిప్రాయలు ఇప్పటినుంచే మొదలెట్టేసారు. తాజాగా ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ టి20 ప్రపంచకప్‌కు తమ జట్టు ప్లేయింగ్ ఎలెవెన్‌ను ఎంపికచేసారు. పొట్టి వరల్డ్‌కప్‌లో భాగం అయ్యే ఆసీస్ ప్లేయింగ్ ఎలవెన్‌లో ఓపెనర్లుగా డేవిడ్‌వార్నర్, ట్రావిస్ హెడ్‌ను ఎంపికచేసిన ఫించ్ స్టార్ ఆటగాడు స్టీవ్‌స్మిత్‌కు తుదిజట్టులో చోటివ్వలేదు. ఫస్ట్ సెకెండ్ డైన్‌లో మిచెల్‌మార్ష్,గ్లెన్ మాక్స్‌వెల్‌కు చోటిచారు. పిచ్‌పరిస్థితులను బట్టి మార్కస్ స్టొయినిస్, మాత్యూ షార్ట్‌లో ఒకరికి ఛాన్స్ ఇవ్వాలని ఫించ్ అన్నాడు. వికెట్‌కీపర్‌గా జోష్ ఇంగ్లీష్ ఫినిషర్‌గా యువ ఆటగాడు టిమ్‌డేవిడ్‌కు చెఓటిచ్చాడు. ఇక పేసర్ల కోఎటాలో పాట్ కమిన్స్, మిచెల్‌స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్‌లకు చోటు దక్కింది. స్పెషలిస్టు స్పిన్నర్ల కోటాలో ఆడమ్ జంపా ఒక్కడికే చోటు దక్కింది.

# వాణిజ్యం

# వడ్డీరేట్లు యధాతథం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) రెపోరేట్లను 6.5శాతం వద్ద యధాతథంగా ఉంచింది. ఈ సారి కూడా వడ్డీ రేట్లు యధాతథంగా ఉంటాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వివరించారు. రెపో రేటును యధాతథంగా ఉంచడం ఇది వరుసగా ఐదోసారి. అందురూ ఊహించినట్లు ఆర్‌బిఐ నిర్ణయం తీసుకుంది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ ఫిబ్రవరి 6 నుంచి సమావేశాలు నిర్వహించింది. ఈ సమావేశాలు ఫిబ్రవరి 8న ముగిసాయి. సమావేశ వివరాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాకు వివరించారు. చివరిగా రెపో రేటును ఫిబ్రవరి 2023లో పెంచారు. 6.25 నుంచి 6.5శాతానికి పెంచారు. 'సకాలంలో, స్థిరమైన పద్ధతి



లో ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తగ్గించాలనే మా నిబద్ధతను మేము పునరుద్ఘాటిస్తున్నాము' అని ఆర్‌బిఐ గవర్నర్ చెప్పారు. రెపోరేటు అనేది బ్యాంకులకు ఆర్‌బిఐ స్వల్పకాలిక నిధులను ఇచ్చే రేటు. దీనిపై ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటుంది. రిటైల్ ద్రవ్యోల్బణం ఇప్పటికీ మధ్యకాలిక లక్ష్యం 4 శాతం కంటే ఎక్కువగా ఉన్నందున ఎంపిసి రేటు నిర్ణయంలో ఆశ్చర్యం లేదని శక్తికాంత దాస్ అన్నారు. భారతదేశ ప్రధాన రిటైల్ ద్రవ్యోల్బణం డిసెంబరులో నాలుగు నెలల గరిష్టస్థాయి 5.69 శాతానికి చేరుకుందని చెప్పారు. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్, ఒక ప్రైవేట్ టెలివిజన్ ఛానెల్‌తో ఇంటరాక్షన్ సందర్భంగా, రేటు తగ్గింపు తక్షణ పరిశీలనలో లేదని తెలిపారు. 'ఈ సమయంలో, రేటు తగ్గింపు అంశం మా టేబుల్‌పై లేదు, అది చర్చలో కూడా లేదు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తీసుకురావడానికి, ద్రవ్యోల్బణాన్ని చురుకుగా కొనసాగించడమే మా దృష్టి అని గవర్నర్ పేర్కొన్నారు.

# 100 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి అదానీ

**ముంబై, ఫిబ్రవరి 8:** అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ మళ్లీ 100 బిలియన్ డాలర్ల సంపద కలిగిన ధనవంతుల జాబితాలో చేరారు. గతేడాది హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత ఆయన సంపద భారీగా కుంగిన విషయం విదితమే. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ జాబితాలో 101 బిలియన్ డాలర్లతో ప్రస్తుతం 12వ స్థానంలో కొనసాగుతున్నారు. గతవారం అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పుంజుకున్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ఏకంగా 130 శాతం వరకు లాభపడింది. ఈ వారంలోనూ ఆ ర్యాలీ కొనసాగుతోంది. 2022లో 150 బిలియన్ డాలర్ల వద్ద గౌతమ్ అదానీ సంపద గరిష్టస్థాయికి చేరుకుంది. అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి. ఆయన సంపద దాదాపు 37.7 బిలియన్ డాలర్లకు పడిపోయింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ల జాబితాలో తొలి 25 మందిలో స్థానం కోల్పోయారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన అదానీ గ్రూప్ ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడం కోసం పలు చర్యలు చేపట్టింది. రుణ వాయిదాలను ముందస్తుగానే చెల్లించింది. కొత్తగా నిధులను సమీకరించుకుంది. మరోవైపు తమ దర్యాప్తులో హిండెన్‌బర్గ్ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లభించలేదని సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ తేల్చింది. మరోవైపు ఇదే విషయంపై దృష్టిపెట్టిన సెబి 22 అంశాల్లో దర్యాప్తు పూర్తిచేసింది., మరో రెండు అంశాలపై విచారణకు ఆదేశించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు నిరాకరించింది. సెబి దర్యాప్తుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ అదనపు చర్యలు అవసరం లేదని తేల్చి చెప్పింది. ఈ పరిణామాలతో షేర్లు భారీగా పుంజుకున్నాయి.



# మ్యాన్‌కైండ్ ఫార్మా షేర్ల ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 8:** మ్యాన్‌కైండ్ ఫార్మాకు సంబంధించి ఫిబ్రవరి 8న 24 బ్లాక్ డీల్స్‌లో దాదాపు 6.49 మిలియన్ షేర్లు అంటే 1.62శాతం వాటా మారిందని ఒక నివేదిక వెల్లడించింది. డీల్‌కు సంబంధించిన కొనుగోలుదారులు ఎవరు అనేది తెలియరాలేదు. మ్యాన్‌కైండ్ ఫార్మా ప్రమోటర్లు శీతల్ అరోరా, అర్జున్ జునేజా, పూజ జునేజా కనీస పబ్లిక్ షేర్‌హోల్డింగ్ అవసరాలకు అనుగుణంగా కంపెనీలో 1.62శాతం వాటాను విక్రయించాలని నిర్ణయించుకున్నట్లు మనీకంట్రోల్ తెలిపింది. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి




నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని లిస్టెడ్ సంస్థలు కనీసం 25శాతం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ ఉండేలా చూసుకోవాలి. ఈ బ్లాక్ డీల్‌లో ఒక్కో షేరుకు రూ.2,050ఫ్లోర్‌ధరతో దాదాపు రూ.1,330 కోట్లకు విక్రయించినట్లు తెలుస్తోంది. కోటాక్ మహీంద్రా కేపిటల్, ఐఐఎఫ్ఎల్ కేపిటల్ ఈ ఒప్పందంలో సలహాదారులుగా వ్యవహరించాయి. గత ఆరు నెలల్లో మ్యాన్‌కైండ్ ఫార్మా స్టాక్ దాదాపు 20శాతం పెరిగింది. ఫిబ్రవరి 7 నాటికి మొత్తం ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్ షేర్ హోల్డింగ్ కంపెనీ మొత్తం పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ కేపిటల్‌లో 76.5శాతంగా ఉంది. విక్రయం పూర్తయిన తర్వాత, రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం కంపెనీలో మొత్తం ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్ షేర్ హోల్డింగ్ ఇప్పుడు 74.88 శాతానికి తగ్గింది. ప్రస్తుతానికి శీతల్ అరోరా కంపెనీలో 5.27శాతం వాటాను కలిగి ఉండగా, అర్జున్‌కు 2.64శాతం, పూజ జునేజాకు 3.45 శాతం వాటాలున్నాయి.

# డిజిటల్ చెల్లింపుల ధ్రువీకరణకు కొత్త వ్యవస్థ: ఆర్‌బిఐ

**ముంబై, ఫిబ్రవరి 8:** ఏదైనా ఆన్‌లైన్ లావాదేవీ చేసినప్పుడు ఆ పేమెంట్‌ను ధ్రువీకరించడానికి ఒటిపిని వినియోగిస్తుంటాం. దాదాపు అన్నిబ్యాంకులూ ఈవిధానాన్నే అనుసరిస్తున్నాయి. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా త్వరలో డిజిటల్ చెల్లింపుల ధ్రువీకరణకు మరో కొత్త మెకానిజాన్ని అందుబాటులోకి తేనుంది. డిజిటల్ చెల్లింపుల విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా, ఈ తరహా చెల్లింపులకు మరింత భద్రత కల్పించే ఉద్దేశంతో ఈవిధానాన్ని తీసుకు రానున్నారు. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంగా ఆర్‌బిఐ గవర్నర్ ఈ విషయాన్ని తెలియచేశారు. డిజిటల్ చెల్లింపులకు కొన్నేళ్లుగా ఆర్‌బిఐ ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యంగా ఈ తరహా లావాదేవీల భద్రత కోసం అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్‌అథంటికేషన్‌ను బ్యాంకులకు సూచించింది. దీంతో చాలా వరకు బ్యాంకులు ఒటిపి ఆధారిత విధానాన్ని అనుసరిస్తున్నాయి. అయితే సాంకేతికతవృద్ధి చెందుతున్న వేళ పలు ప్రత్యామ్నాయ విధానాలు అందుబాటులోకి వచ్చాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపులకు మరింత భద్రత తీసుకొచ్చేందుకు గానూ విధిగా అనుసరించేలా కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకొస్తామని చెప్పారు. దీనికి సంబంధించి విడిగా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. డిజిటల్ లావాదేవీలు జరపడానికి ఒటిపికి ప్రత్యామ్నాయ విధానాలను సూచించొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.


# సెన్సెక్స్, నిఫ్టీలకు ఆర్‌బిఐ ఎఫెక్ట్..

## వడ్డీరేట్లపై ఆర్‌బిఐ వ్యాఖ్యలే మూలం

**ముంబై, ఫిబ్రవరి 8:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పరపతి విధాన నిర్ణయాల ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఊహించినట్లుగానే మరోసారి వడ్డీరేట్లను ఉంచినప్పటికీ, ద్రవ్యోల్బణం విషయంలో గవర్నర్ శక్తికాంత దాస్ చేసిన వ్యాఖ్యలు ఇన్వెస్టర్లను మెప్పించలేదు. ఆర్‌బిఐ నిర్దేశించుకున్న లక్ష్యమైన 4శాతంపైన ద్రవ్యోల్బణం ఉందని చెబుతూనే, వడ్డీరేట్ల తగ్గింపు ఇప్పట్లో ఉండబోదన్న సంకేతాలిచ్చారు. దీంతో బ్యాంకు, ఆటో షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. చివరికి సెన్సెక్స్ 723.57పాయింట్ల నష్టంతో 71,428.43 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 212.55 పాయింట్లు క్షీణించి 21,717.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగి సాయి. ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.95 రూపాయలుగా ఉంది.

# ఎడ్‌టెక్ కంపెనీకి లా ట్రిబ్యునల్ నోటీసులు..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఫ్రాన్స్ కంపెనీ పిటీషన్ దాఖలు చేయడంతో బైజూస్ సంస్థ తాజాగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ (ఎన్‌సిఎల్‌టి) నోటీసులు అందుకుంది. ఫ్రాన్స్‌కు చెందిన టెలీపెర్ఫార్మెన్స్ బిజినెస్ సర్వీసెస్ పిటీషన్ వేయడంతో బైజూస్‌కు నేషనల్ కంపెనీ లాట్రిబ్యునల్ నోటీసులు ఇష్యూ చేసింది. బైజూస్ ఎడ్‌టెక్ కంపెనీ రూ.4 కోట్లు అప్పు పడిందని, దాన్ని తిరిగి చెల్లించడం లేదని ఈ పిటీషన్‌లో టెలీపెర్ఫార్మెన్స్ బిజినెస్ పేర్కొంది. నిబంధనల ప్రకారం నోటీసులపై బైజూస్ రెండు వారాల్లో స్పందించాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా, టెలీపెర్ఫార్మెన్స్‌తో పాటు ఇతర కొన్ని ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలతో 2022 మధ్య వరకు బైజూస్ వ్యాపారం చేసింది. ఈ కంపెనీలు బైజూస్‌కు కాలింగ్ ఏజెంట్‌ల సేవలందించేవి. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా టెలీపెర్ఫార్మెన్స్, కోజెంట్ బైజూస్‌కు నిధులు నిలిపివేసినట్లు తెలిసింది. వడ్డీరేట్లు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు బైజూస్ అమెరికా విభాగం ఆల్ఫా 2021లో టెర్మ్‌లోన్ బీ తీసుకుంది. అయితే కంపెనీ500మిలియన్ డాలర్ల మొత్తాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఇతరఅనుబంధ సంస్థలకు బదలాయించిందని, రుణ చెల్లింపులను వేగవంతం చేయాలని రుణదాతలు అమెరికాలోని డెలావేర్ కోర్టును గతంలో ఆశ్రయించిన విషయం విదితమే. దీన్ని న్యాయస్థానంలో సవాలు చేసిన బైజూస్, రుణ దాతలతో వివాదాన్ని పరిష్కరించుకునే ప్రయత్నాల్లో ఉంది.




# నిరంతర ఉల్లంఘనల వల్లే పేటీఎంపై ఆంక్షలు: ఆర్‌బిఐ

**ముంబై, ఫిబ్రవరి 8:** పేటిఎం వ్యవహారంపై ఆర్‌బిఐ తొలిసారి స్పందించింది. ఈ విషయంలో వ్యవస్థాగతంగా ఎలాంటి లోపాలు లేవని, కేవలం తరచూ నిబంధనలను ఉల్లంఘించటం వల్లే చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. అయితే ఏ విషయంలో నిబంధనలను పాటించలేదనేది చెప్పడానికి మాత్రం నిరాకరించారు. ఆర్‌బిఐ బాధ్యతాయుత నియంత్రణ సంస్థ అని దాస్ అన్నారు. వివిధ కంపెనీలతో పరస్పర అవగాహనతో పనిచేస్తుందని తెలిపారు. నిబంధనలు అమలు చేయడానికి తగినంత సమయం ఇస్తామని చెప్పారు. సమస్య తీవ్రతను బట్టే చర్యలు ఉంటాయని తెలిపారు. వ్యవస్థాగత స్థిరత్వం, కస్టమర్ల ప్రయోజనాల పరిరక్షణ కోసమే పేటిఎంపై ఆంక్షలు విధించామని చెప్పారు. ఆర్థిక రంగంలో వచ్చే వినూత్న ఆవిష్కరణలకు




మద్దతునివ్వడానికి ఆర్‌బిఐ ఎప్పుడూ కట్టుబడి ఉందని, దాంట్లో ఎలాంటి అనుమానం లేదని దాస్ స్పష్టం చేశారు. పేటిఎం విషయంలో వివిధ వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని, త్వరలోనే వాటికి సమాధానాలు చెబుతామని వెల్లడించారు. ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో పేటిఎంకు చెందిన వివిధ వ్యాపార సంస్థలపై నియంత్రణ సంస్థలు దృష్టిసారించాయి. వివిధ అంశాల్లో నిబంధనలను పాటిస్తున్నాయా, లేదా అని తనిఖీ చేస్తున్నాయి. తాజాగా ఈ సంస్థకు చెందిన వెల్త్ మేనేజ్‌మెంట్ విభాగం 'పేటిఎం మనీ'పై 'సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్' సమీక్ష ప్రారంభించింది. కెవైసి నిబంధనలేమైనా ఉల్లంఘించిదేమో పరిశీలిస్తోంది. రెండో రోజు విరామం తర్వాత పేటిఎం షేర్లు మళ్లీ గురువారం నష్టాల్లోకి జారుకున్నాయి. బిఎస్ఇలో 9.99 శాతం క్షీణించి రూ.447.10 వద్ద లోయర్ సర్క్యూట్‌కి చేరాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.28,300 కోట్లకు పడిపోయింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.